
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 28 అక్టోబర్ 2025 16 పేజీలు









# మేమింతే... ఐ డోంట్ కేర్..

2లో

## అనుమతుతి లేని ల్యాబులు.. ప్రజల రక్తం పీల్చుతున్న జలగలు..



CARE DIAGNOSTICS

Patient Name : Mr. KIRSHNAMURTHI
Gender/Age : M /70 Years
Referred By : DR SELF
Patient Id. : 250922-010
Reg. Date : 22-Sep-2025

Department of Bio-Chemistry

| Investigation | | Result | | Normal Ranges |
|---|---|---|---|---|
| Serum Sodium | : | 149 | mEq/L | 135 - 155 mEq/L |
| Serum Potassium | : | 6.1 | mEq/L | 3.5 - 5.5 mEq/L |
| Serum Chloride | : | 89 | mEq/L | 98 - 106 mEq/L |
| Blood Urea | : | 147 | mg/dl | 14 - 40 mg/dl |
| Serum Creatinine | : | 5.8 | mg/dl | Adults : 0.6 - 1.2 mg/dl<br>Child(0 - 2 yrs): 0.2 - 0.6 mg/dl<br>(3 - 8 yrs): 0.3 - 0.8 mg/dl |

- ఖాళీ అవుతున్న జేబులు.. ప్రభుత్వ నిబంధనలు మాకెందు..?
- అనుమతు లేని రోగ నిర్ధారణ కేంద్రాల నిర్వహణపై కలెక్టర్ కన్నెర్ర.
- చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు.
- రక్త పరీక్షలు చేసే అర్హత ఎవరికి ఉంది...?
- సమాచారం హక్కు చట్టానికి తూట్లు పొడిచిన జిల్లా వైద్యాధికారి.
- సమాచారం ఇవ్వకపోవడంలో వైద్యాధికారి అంతర్యం ఏమిటి..
- వైద్యాధికార బృందం నిద్రపోతూ ఉందా అని ప్రశ్నిస్తున్న ప్రజలు..

*గోవిందరావుపేట/ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.* ములుగు జిల్లాలో అడ్డు అదుపు లేకుండా అక్రమంగా నిర్వహించబడుతూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ, అక్రమ ధనార్జనే ధ్యేయంగా పుట్ట గొడుగుల్లా రోగ నర్ధారణ కేంద్రాలు వెలుస్తున్నాయి. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే క్రమంలో రోగుల అనారోగ్య సమస్యలు వీరికి కాసుల పంట కురిపిస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, పరీక్షలు పూర్తిస్థాయిలో అందకపోవడంతో బాధితులు ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్లకు పరుగులు తీస్తున్నారనే ఘటనాలకు నిదర్శనం మీదే. ఇదే అదనుగా అనుమతి లేని కేంద్రాల్లో రోగ నిర్ధారణ చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా వైద్యసేవలందిస్తూ ప్రజల ప్రాణాలతో అక్రమార్కులపై కలెక్టర్ కన్నెర్ర చేసినట్లు తెలుస్తోంది.



2లో

## మన అగ్రిటెక్ సంస్థ సేవలు అద్భుతం...

### ఆధునిక వ్యవసాయ పరికరాలు అందిస్తున్న రమేష్‌కు అభినందనలు.. ఆధునిక వ్యవసాయాన్ని రైతన్నలు అందిపుచ్చుకోవాలి : మంత్రి కొండా సురేఖ

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త : ఆసియాలోనే రెండవ అతి పెద్ద మార్కెట్ అయిన ఎనమాముల వ్యవసాయ మార్కెట్ ను దేవాదాయశాఖ మరియు అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అపరాల యార్డ్‌లో పాషికంటి రమేష్ నేతృత్వంలో రైతులు మూస పద్ధతులను కాకుండా ఆధునిక వ్యవసాయం వైపు మళ్లాలని దృఢ సంకల్పంతో 2016లో నెలకొల్పబడి గత 10సంవత్సరాలుగా విశిష్ట సేవలను అందిస్తున్న మన అగ్రిటెక్ సంస్థను నేడు మంత్రి కొండా సురేఖ సందర్శించారు.

# అవినీతి నిరోధక శాఖలో అవినీతి




2లో

### అవినీతి నిరోధక శాఖ అధికారిపై వేటుకు సిద్ధం
### అంతర్గత విచారణకు ఆదేసించిన ఉన్నత అధికారులు
### సహకరించిన అనన్యులపై చర్యలకు ఆదేశాలు
### వరంగల్ నగరంలో ఆ అధికారి భాధితులు ఎక్కువే

వరంగల్ క్రైం ప్రభాతవార్త : అవినీతి నిరోధక శాఖ కార్యాలయంలో అవినీతి అధికారుల బాగోతం బయట పడుతుంది. నిఘా వర్గాల విచారణలో బయట పడుతున్న భాధితులు డిజి అంతర్గత విచారణతో సహకరించిన అనన్యులపై వేటుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. అవినీతి నిరోధక శాఖలో పనిచేస్తూనే అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ డీఎస్పీ వ్యవహారంపై రాష్ట్రంలో పెను తూఫాన్ సృష్టిస్తుంది. రాష్ట్ర స్థాయి ఉన్నతాది కారులు అవినీతి బాగోతంపై కఠినంగా స్పందించారు.

# చైర్మన్ 'గిరి' నాదే..!?

## నేనే చైర్మన్..నేను చెప్పిందే వేదం..!



2లో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో ఒకతని వింత చేష్టలతో అనేకమంది ఇబ్బందుతు పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయానికి పాలకవర్గం ఏర్పాటు కోసం ప్రభుత్వం ఒక సర్క్యులర్‌తో ఎన్నికకు ముందుకు సాగుతుంది. కానీ ఒకతని వ్యవహారం పట్ల ఆలయానికి కాబోయేది నేనే చైర్మన్‌ని అంటూ ఆలయ సిబ్బందిపై, ఆలయంలో భింకరం ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. ఇలా అత్యుత్సాహంగా కాబోయేది నేనే చైర్మన్ ని అని గర్వంగా చెప్పుకోవడం పట్ల స్థానిక నాయకులు, ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. వివరాలోల్లోకి వెలితే..

*మహదేవపూర్, ప్రభాతవార్త*

- ఇదేంటని ఎవరైనా ప్రశ్నిస్తే ఎదురుదాడి..
- ఆలయ సిబ్బందిని సొంత పనులకు వాడకం..
- మాట వినని సిబ్బందిపై బెదిరింపు ధోరణీ..
- కాళేశ్వరం ఆలయంలో హుకుం జారీ చేస్తున్న వైనం
- కాబోయే చైర్మన్ నేనేనంటు భింక ప్రదర్శన..
- మంత్రి పేరు 'అబాసు పాలు' చేస్తున్న పట్టింపేది..?
- అతగాడి చేష్టల వెనుక హస్తం ఎవరిదో..!
- ముక్కున వేలేసుకుంటున్న స్థానిక నాయకులు, ప్రజలు..

# మేమింతే... ఐ డోంట్" కేర్"..

**అనుమతులే లేని ల్యాబులు.. ప్రజల రక్తం పీల్చుతున్న జలగలు.**
**ఖాళీ అవుతున్న జేబులు.. ప్రభుత్వ నిబంధనలు మాకెందు..?**
**అనుమతు లేని రోగ నిర్ధారణ కేంద్రాల నిర్వహణపై కలెక్టర్ కన్నెర్ర.**
**చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు.**
**రక్త పరీక్షలు చేసే అర్హత ఎవరికి ఉంది...?**
**సమాచారం హక్కు చట్టానికి తూట్లు పొడిచిన జిల్లా వైద్యాధికారి.**
**కోరిన సమాచారం పూర్తిగా ఇవ్వకపోవడంలోజిల్లా వైద్యాధికారి అంతర్యం ఏమిటి.. వైద్యాధికార బృందం నిద్రపోతూ ఉందా అని ప్రశ్నిస్తున్న ప్రజలు..**

**గోవిందరావుపేట/ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**


ములుగు జిల్లాలో అడ్డు అదుపు లేకుండా అక్రమంగా నిర్వహించబడుతూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ,అక్రమ ధనార్జనే ధ్యేయంగా పుట్ట గొడుగుల్లా రోగ నిర్ధారణ కేంద్రాలు వెలుస్తున్నాయి. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే క్రమంలో రోగుల అనారోగ్య సమస్యలు వీరికి కాసుల పంట కురిపిస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, పరీక్షలు పూర్తిస్థాయిలో అందకపోవడంతో బాధితులు ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్లకు పరుగులు తీస్తున్నారనే ఘటనాలకు నిదర్శనం మీదే. ఇదే అదనుగా అనుమతి లేని కేంద్రాల్లో రోగ నిర్ధారణ చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా వైద్యసేవలందిస్తూ ప్రజల ప్రాణాలతో అక్రమార్కులపై కలెక్టర్ కన్నెర్ర చేసినట్లు తెలుస్తోంది.

**సమాచారం హక్కు చట్టానికి తూట్లు పొడిచిన జిల్లా వైద్యాధికారి.**

పసర రోగనిర్ధారణ కేంద్రంలో రక్త మూత్ర పరీక్షలు నిర్వహిస్తున్న, నిర్వాహకులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోగ నిర్ధారణ కేంద్రం కి సంబంధించిన సమాచారం, సమాచార హక్కు చట్టం ద్వారా కోరనైనది. అయితే రోగ నిర్ధారణ కేంద్రం అప్రెంటిషిప్ సంబంధించిన పత్రాలు, గత సెప్టెంబర్ నెల 9వ తేదీన సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం ఇవ్వాలని జిల్లా వైద్యాధికారిని సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం ఇవ్వాలని దరఖాస్తు చేయడం జరిగింది. అయితే అక్టోబర్ 16వ తేదీన జిల్లా వైద్యాధికారి సమాచారం పంపించారు. సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో జిల్లా వైద్యాధికారి సమాచారం ఇవ్వలేదు.కోరిన సమాచారం పూర్తిగా ఇవ్వకపోవడంలోఅంతర్యం ఏమిటో జిల్లా వైద్యాధికారి నోరు విప్పాలి.

**రోగ నిర్ధారణ కేంద్రాల ఇష్టారాజ్యానికి మచ్చుతునక..**

ఆరోగ్యవంతమైన ఓ వ్యక్తికి కిడ్నీ పరీక్ష నిర్వహిస్తే, (0.8) నుండి(1.3) రక్త పరీక్షలో వస్తే ఆ వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నాడని అర్థం. కానీ(1.3 )నుండి పైగా రక్త పరీక్షలో ఎక్కువగా వస్తే ఆ వ్యక్తికి కిడ్నీ సమస్యలు ఉన్నాయని నిజనిర్ధారణ చేస్తారు. సెప్టెంబర్ నెల 22వ తేదీన పసర ఐదో వార్డు పరిధిలో ఒక వ్యక్తి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు.( ఆర్.ఎఫ్ టి.)కిడ్నీ ఫంక్షన్ పరీక్షలు చేయించుకుందామని పసర లో ఉన్న ల్యాబ్ కు వెళ్లగా, రక్త మూత్ర పరీక్షలు చేశారు. కిడ్నీకి సంబంధించిన ఐదు పరీక్షలు చేయాలని ల్యాబ్ నిర్వాహకుడు తెలిపాడు. అయితే మా దగ్గర రెండు పరీక్షలకు మాత్రమే చేస్తున్నామని, మొదటి పరీక్ష క్రియేటిన్(4.5) రిపోర్టులో వచ్చింది. అలాగే రెండవ పరీక్ష బ్లడ్ యూరియా పరీక్ష రిపోర్ట్ (45)రెండు పరీక్షలు రిపోర్టు ఒక ల్యాబ్లో ఈ విధంగా పరీక్షలు చేశారు. ఆ ల్యాబ్ నిర్వాహకుడు, మిగతావి మూడు పరీక్షలు ప్రక్కన ఉన్న ల్యాబ్ లో చేయించుకోవాలని అన్నారంట...? కిడ్నీ సమస్యతో ఉన్న వ్యక్తి,వారికి పరీక్షలు రిపోర్ట్ ఫర్ఫెక్ట్ గా రాలేదని,పసర మేడారం వెళ్లే దారిలో ఉన్న, అదే రోజు ప్రక్కన ఉన్న ల్యాబ్ లోకి వెళ్లి రక్తం మూత్ర పరీక్షలు చేశారు. మొదటిసారి లాబ్లో పరీక్షలు చేసిన పత్రాన్ని, రెండవసారి ల్యాబ్ లో చేసిన మొదటి పరీక్ష క్రియాటిన్





(5.8) రెండవ పరీక్ష అయిన బ్లడ్ యూరియా (147) పరీక్ష రిపోర్ట్ వచ్చాయి. రక్త పరీక్షల పత్రాన్ని చూసి ఒకేసారి వాపోయారు. ఇందులో ఏ రిపోర్ట్ కరెక్టో తెలియక సతమతమ అవుతూ ఎంబిబిఎస్ డాక్టర్ కి చూపించగా, పలానా ల్యాబ్ పర్ఫెక్ట్ అని, ధ్రువీకరించారని సమాచారం.

**మేడారం జాతర...రోగ నిర్ధారణ కేంద్రాలు నిబంధనల పాతర..**

జిల్లా వైద్యాధికారులు నిరంతరం మేడారం జాతర దృష్టిలో ఉంచుకొని, పసర లో అ ల్యాబ్ చూసుకుంటూ వెళ్తున్నారా తప్ప, ఆ ల్యాబ్ ఎవరిదని,ఆ ల్యాబ్ కు సంబంధించిన అర్హతలు ఉన్నాయా లేదా అని, జిల్లా యంత్రాంగం నిరక్ష్యంగా చూసుకుంటూ వెళ్తున్నారా తప్ప.. ఆ ల్యాబ్ మీద ఇంతవరకు చర్యలు చేపట్టలేదు.పసరలో రోగ నిర్ధారణ కేంద్రం అనధికారికంగా నిర్వహి స్తూ ఉన్నారు. అక్టోబర్ 27 సోమవారం రోజు కూడా ఆ ల్యాబ్ నిర్వాహకులు డోంట్ కేర్ అంటూ రక్త పరీక్షలు నిర్వహిస్తూనే ఉన్నారు.

**ఆర్ఎంపీలే... ఇక్కడ ఎంబిబిఎస్లు..**

పసరలో ఉన్న ఆర్ఎంపీలు వాళ్లకు అర్హత లేకున్నా, ఇష్టానుసారంగా ల్యాబ్ నిర్వాహకులు ఇచ్చే కమిషన్ దృష్టిలో ఉంచుకొని మితిమీరి వైద్యం చేస్తూ నానా రకాల రక్త మూత్ర పరీక్షలు రాస్తూ, పైసలు దండుకుంటున్నారు. ఆర్ఎంపీలకు, ల్యాబ్ నిర్వాహకులకు, జిల్లా వైద్య అధికారులు కను సైగలోనే నడుస్తుందని, పసర గ్రామంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి అర్హత లేని ల్యాబులను సీజ్ చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

**అర్హతకి మించి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.**

అనుమతులు లేని ల్యాబ్ లను సీజ్ చేయడం జరుగుతుందని, కిడ్నీ పరీక్ష చేసిన ల్యాబులలో పూర్తిస్థాయి తనిఖీ చేసి విచారణ చేయడం జరుగుతుం దని, ల్యాబ్ నిర్వాకుల సర్టిఫికెట్స్ పై పూర్తిస్థాయిలో విచారణ చేస్తామని, ఆర్ఎంపీలకు రక్త మూత్ర పరీక్షలు చేసే అర్హత లేదని, ఆర్ఎంపీలు ల్యాబ్ నిర్వాహిలకి రక్త మూత్ర పరీక్షలు రాస్తే, పరీక్షలు చేసినవో, ఆర్ఎంపీల మీద, ల్యాబ్ నిర్వాకుల మీద చట్టపర్యమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్ఎంపీలకు కేవలం ప్రాథమిక చికిత్స చేయడానికి మాత్రమే అర్హత ఉందని, ఇంజక్షన్లు, సెలైన్ బాటిల్స్ పెట్టటడం, ఆంటీబయాటిక్ ఇంజక్షన్ ఇవ్వడానికి అర్హత లేదని అన్నారు. ఆర్ఎంపీలు అర్హతకు మించి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

**జిల్లా వైద్యాధికారి గోపాలరావు.**

**అనుమతి లేని రోగ నిర్ధారణ కేంద్రాలను సీజ్ చేయండి.**

అనుమతులు లేని రోగ నిర్ధారణ కేంద్రాలను వెంటనే సీజ్ చేయాలని సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీఎంహెచ్ఓ. గోపాలరావుకి ఆదేశాలు జారీ చేశారు. **కలెక్టర్ దివాకర టి.ఎస్.**

# చైర్మన్ 'గిరి' నాదే..!?

**మొదటిపేజీ తరువాయి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో మంథని నియోజకవర్గానికి చెందిన ఓ వ్యక్తి కాళేశ్వర ఆలయంలో సోమవారం హల్చల్ చేశాడు. కాళేశ్వరం ఆలయ ట్రస్ట్ బోర్డ్ కమిటీ నియామకం జరగకుండానే ఆలయంలో నేనే చైర్మన్ అంటూ నాకు ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజారామయ్యర్ అండదండలు పుష్కలంగా ఉన్నాయని ప్రగల్బాలు పలుకుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా సోమవారం గర్భాలయంలో ప్రముఖ ఛానల్కు చెందిన ఓ విలేకరిపై దుర్భాషాలాడారని వినికిడి. సదరు వ్యక్తి ఆలయానికి విచ్చేసిన సమయంలో ఆలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని తన సొంత పనులకు వినియోగిస్తున్నాడని పలువురు చెప్పకనే చెప్పున్నారు. అతగాడి మాట వినని సిబ్బందిపై బెదిరింపులకు పాల్పడుతూ నిన్ను ఉద్యోగంలో నుండి తీసిపారేస్తానని బెదిరిస్తూ కాలం వెళ్లదీస్తున్నాడని సమాచారం. ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సొంత నియోజకవర్గం కావడంతో మంత్రికి రాష్ట్రంలో మంచి పేరు ప్రతిష్ఠలు ఉండడంతో కాళేశ్వరం దేవస్థానాన్ని సరస్వతి పుష్కరాల నుండి దేవస్థానం దినదినంగా అభివృద్ధి చెందుతూ తెలంగాణలోనే ప్రముఖ ఆలయాల్లో ఒకటిగా నిలుస్తుంది అనడంలో ఎలాంటి సందేశం లేదు అనే చెప్పవచ్చు. కాళేశ్వర ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా ఐటి మంత్రి అడుగులు వేస్తుంటే ఒకవక్క మంత్రి సొంత నియోజకవర్గానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి ఆలయంలో మంత్రి పేరు వాడుకుని వారిని డామేజ్ చేయడం ఏంటని గుసగుసలాడుకుంటున్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయ ప్రతిష్ఠలకు భంగం కలిగిస్తున్న అతనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు, భక్తులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ట్రస్ట్ బోర్డు నియామకం జరుగుతున్న క్రమంలో చైర్మన్ నేనే అంటూ స్థానిక నాయకులకు సంబంధం లేకుండా చైర్మన్ అని ప్రచారం చేసుకోవడం వింత పోకడ అని నాయకులు చర్చించుకున్నట్లు వినికిడి. అతని ప్రవర్తన ఇలాగే కొనసాగితే ఐటీ మంత్రి దృష్టికి తీసుకెళ్లడం తప్పదని స్థానిక నాయకులు మాట్లాడుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# మన అగ్రిటెక్ సంస్థ సేవలు అద్భుతం...

**ఆధునిక వ్యవసాయ పరికరాలు అందిస్తున్న రమేష్కు అభినందనలు.. ఆధునిక వ్యవసాయాన్ని రైతన్నలు అందిపుచ్చుకోవాలి : మంత్రి కొండా సురేఖ**

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :** ఆసియాలోనే రెండవ అతి పెద్ద మార్కెట్ అయిన ఎనమాముల వ్యవసాయ మార్కెట్ ను దేవాదాయశాఖ మరియు అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అపరా ల యార్డ్ లో పాషికంటి రమేష్ నేతృత్వంలో రైతులు మూస పద్ధతులను కాకుండా ఆధునిక వ్యవసాయం వైపు మళ్లాలని దృఢ సంకల్పంతో 2016లో నెలకొల్ప బడి గత 10సంవత్సరాలుగా విశిష్ట సేవలను అందిస్తున్న మన అగ్రిటెక్ సంస్థను నేడు మంత్రి కొండా సురేఖ సందర్శిం చారు. ఈ సందర్భంగా మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ వారి సిబ్బంది మంత్రిని పుష్పగుచ్చం అందించి ఆహ్వానించారు. ఈ సందర్భం గా పాషికంటి రమేష్ మంత్రి కొండా సురేఖ మన అగ్రిటెక్ లో వివిధ రకాల ఆధునిక వ్యవసాయ పనిముట్లతో ఏర్పాటు చేసిన స్టాల్స్ను మంత్రి సందర్శించారు. ఒక్కో స్టాల్స్ లో ఏర్పాటు చేసిన పనిముట్ల గురించి అధినేత రమేష్ మంత్రి కొండా సురేఖకు వివరించారు. **ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ...** మన అగ్రిటెక్ ద్వారా విశిష్ట సేవలను అందిస్తూ రైతులకు ఎంతగానో తోడ్పాటును అందిస్తున్న మన అగ్రిటెక్ సంస్థ యాజమాన్యాన్నీ మంత్రి అభినందిం చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఆధునిక వ్యవసా యాన్ని అందిపుచ్చుకోని వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాట పట్టాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరి నాట్లు వేయాలన్న ఇతర వ్యవసాయ పనులకు కూలీల కొరత చాలా ఎక్కువ ఉండి రైతులు ఆర్థిక భారాన్ని మోయలేకపోతున్నారు. ఆధునిక పరికరాలు వాడడం వలన ఆర్థికబారం తగ్గడమే కాకుండా రైతులకు అధిక దిగుబడి ఆశించే అవకాశం ఎక్కువ ఉంటుంది... తినే ఆహారం వల్లనో మరే ఇతర కారణాల వల్ల వ్యవసాయ పనులు చేయలేకపోవడం జరుగుతుంది అలాం టి వాళ్లకు ఆధునిక వ్యవసాయ పరికరాలు చాలా ఉపయోగక రమైనవి. మన అగ్రిటెక్ లో డ్రోన్ స్ప్రేయర్ మరియు ఇతర వ్యవసాయ పరికరాలు చిన్న సన్నకారు రైతుల నుండి పెద్ద వాళ్ళ వరకు అందరికి ఉపయోగ పడే ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి.ఇంత పెద్ద మొత్తంలో ఆధునిక పరికరాలు ఏర్పాటు చేసిన మన అగ్రిటెక్ వారికి నా అభినంద నలు. రైతులకు ఇలానే సహాయసహకారాలను అందిస్తూ వారికి ఆధునిక వ్యవసాయంలో మన అగ్రిటెక్ తోడ్పాటును అందించాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున ఎల్లప్పుడు తాము సహాయ సహకారా లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ కేడల జనార్దన్ మార్కెటింగ్ శాఖ అధికారులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులు,రైతులు, వ్యవసాయ ప్రేమికులు పాల్గొన్నారు.

# అవినీతి నిరోధక శాఖలో అవినీతి

**అవినీతి నిరోధక శాఖ అధికారిపై వేటుకు సిద్ధం**
**అంతర్గత విచారణకు ఆదేశించిన ఉన్నత అధికారులు**
**సహకరించిన అనన్యులపై చర్యలకు ఆదేశాలు**
**వరంగల్ నగరంలో ఆ అధికారి బాధితులు ఎక్కువే**

**వరంగల్ క్రైం ప్రభాతవార్త :** అవినీతి నిరోధక శాఖ కార్యాలయంలో అవినీతి అధికారుల బాగోతం బయట పడుతుంది. నిఘా వర్గాల విచారణలో బయట పడుతున్న బాధితులు డిజి అంతర్గత విచారణతో సహకరించిన అనన్యులపై వేటుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. అవినీతి నిరోధక శాఖలో పనిచేస్తూనే అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ డీఎస్పీ వ్యవహారంపై రాష్ట్రంలో పెను తుఫాన్ సృష్టిస్తుంది. రాష్ట్ర స్థాయి ఉన్నతాధి కారులు అవినీతి బాగోతంపై కఠినంగా స్పందించారు. సదరు అధికారికి వరంగల్లో డబ్బులు సమర్పించుకున్న బాధితులు ఆధారాలు కూడా ఇవ్వ డంతో ఆ అధికారిపై వేటుపడే అవకాశం ఉందని చర్చనీయంశంగా మారింది.

**అక్రమాలు ఎలా జరిగాయి**

ఇటీవల వరంగల్ జిల్లాకు చెందిన ఓ ఎమ్మార్వోపై ఆగస్టులో ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్టు ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఆ అధికారికి సహకరించిన తనిఖీల్లో కీలక పాత్ర వహించిన డీఎస్పీ స్థాయి అధికారి ఆ తర్వాత వసూళ్లకు తెరలేపారు. అరెస్టయిన ఎమ్మార్వో మొబైల్ ఫోన్లోని కాల్, వాట్సాప్ డేటాను తీసుకుని, ఆ సమాచారం ఆధారంగా ఒక్కొక్కరికి ఫోన్లు చేసి పిలిపించుకున్నారు. అరెస్టు చేసిన ఎమ్మార్వోకు బినామీగా ఉన్నట్లు మా విచారణలో తేలిందని నీపై కూడా కేసులు పెట్టి అరెస్ట్ చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డాడు. అందినకాడికి డబ్బు గుంజడం మొదలుపెట్టారు. ఈ దందాలో భాగంగా, ఎమ్మార్వోతో స్నే హం ఉన్న వరంగల్ నగరానికి చెందిన రాజకీయ నాయకులను, రియల్ ఎస్టే ట్ వ్యాపారులను బెదిరించి నగదు డిమాండ్ చేశారు. భయపడిన వ్యాపార వేత్తలు అధికారి పంపిన వ్యక్తులకు లక్షలు సమర్పించుకున్నట్లు సమాచారం.

**బాధితులు ఎక్కువే**

ఏసీబీ డీఎస్పీ వేధింపులతో విసిగిపోయిన బాధితులు వరంగల్ నగరంలో ఎక్కవగానే ఉన్నట్లు తెలుస్తుంది. బాధితుల్లో కొందరు వాట్సప్ ద్వారా ఏసీబీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు చర్చ జరుగుతుంది. ఫిర్యాదు చేసిన బాధితుల నుంచి పూర్తి సమాచారంతో పాటు ఆధారాలను తీసుకున్నట్లు వినికిడి. డీఎస్పీ వసూళ్లకు సహకరించిన ఆ అధికారి బ్యాచ్ మేట్లపై అనన్యు లపై కూడా చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం. అవినీతి నిరోధక శాఖలో అవినీతి అధికారి బయట పడడం రాష్ట్ర రాజకీయాల్లో ఉద్యోగ విభాగాల్లో సంచలనం సృష్టిస్తోంది. నివేదిక అందిన వెంటనే ఉన్నతాధికారు లు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.



## మల్లారం యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

మల్హర్‌రావు, అక్టోబర్ 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు



చీమల సందీప్ సూచనతో సోమవారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో మండలంలోని మల్లారం గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మల్లారం యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా రవి సాగర్, ఉపాధ్యక్షులు కటకం సందీప్, ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి సురేష్, కార్యదర్శి మంత్రి దేవేందర్, కోశాధికారిగా తోట పవన్, అధికార ప్రతినిధిగా రేవెల్లి రత్నాకర్, ప్రచార కమిటీ కన్వీనర్ మంత్రి రాజేష్, కార్యవర్గ సభ్యులుగా పలనాటి శరత్, దేవునివేణి శ్రీధర్, కన్నవేణి కుమార్, మంతెన లక్ష్మణ్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రాజు నాయక్, ఎంపీటీసీ ప్రకాష్ రావు, నాయకులు రూపేష్ రావు, రేవల్లి లింగయ్య, వడ్ల మురళి, రాజేశ్వరరావు, ఐలయ్య, ముంజం శంకర్, లింగన్నపేట శ్రీధర్, సిరి రాజేశం, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## గణపురం కోటగుళ్ళకు కార్తీక శోభ..

**-కార్తీక మాసం మొదటి సోమవారం పోటెత్తిన భక్తులు**

**-గణపతి నందీశ్వరుడు గణపేశ్వరునికి రుద్రాభిషేకం**

**-స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**

**-తులసి, ఉసిరికోటల వద్ద దీపాలు వెలిగించిన మహిళలు**

**-శివనామ స్మరణతో మార్మోగిన కోటగుళ్ళు..**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

కార్తీక మాసం తొలి సోమవారం కోటగుళ్ళకు కొత్త శోభ సంతరించుకుంది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి



నాగరాజు కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నందీశ్వరుని కి గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పూల మాలల్లో పట్టు వస్త్రాలతో స్వామివారిని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. కార్తీక మాసం తొలి సోమవారం పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజాలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు తులసి ఉసిరి కోటల వద్ద కార్తీకదీపాలను వెలిగించి అనంతరం దీప దానాలు చేశారు. ఈ సందర్భంగా కోటగుళ్ల దేవాలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు మహిళలకు అమ్మవారి గాజులను అందజేశారు.

## కమ్యూనిటి హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

బయ్యారం, అక్టోబర్27, ప్రభాతవార్త:

మండలంలోని కొత్తపేట-గంధంపల్లి గ్రామంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్ ఎంపి నిధుల నుండి రూ.5లక్షల నిధులతో ముత్యాలమ్మ గుడి కమ్యూనిటి హాల్‌ను మంజూరు చేశారు. ఈ ఆలయ కమ్యూనిటి హాల్‌కు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్



పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో కమ్యూనిటి హాల్ మంజూరు చేసిన ఎంపి బలరాంనాయక్‌కు గ్రామస్థుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, కమ్యూనిటి హాల్‌కు చెందిన నిధులు దగ్గరుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కారుపోతుల రామ్మూర్తి, తీగల వెంకటయ్య, బుర్ర శంకర్, చింతలూరు భాస్కర్, శీలం రంగపతి, బీరవెల్లి అశోక్ రెడ్డి, గుగులోతు శ్రీనివాసరావు, దనసరి భద్రయ్య, పసుపులేటి సతీష్, తనకంటి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## జి.పి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీలో ఇద్దరికి చోటు

గార్ల, అక్టోబర్27, ప్రభాతవార్త:

మండలకేంద్రంలో ఇటీవల రెండు రోజుల పాటు జరిగిన తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ 5వ రాష్ట్ర మహసభలో ఎన్నుకున్న రాష్ట్ర కమిటీలో గార్ల నుండి ఇద్దరికి చోటు దక్కింది. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బండ్ల అప్పిరెడ్డి రెండవ సారి ఎన్నిక కాగా,



నూతన రాష్ట్ర కమిటీ సభ్యునిగా పిడమర్తి దాస్‌లు ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల హక్కుల సాధన కోసం రాష్ట్ర, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు జి.పి కార్మికులను ఏకం చేసి ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్, అధ్యక్షులు పైల్ల గణపతిరెడ్డి లక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి తోట జనార్ధన్ పరామర్శ

కాటారం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రగుంటపల్లికి చెందిన మేకల సమ్మయ్య కుమారుడు మేకల అశోక్ అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా వారి దశదిన కర్మ సందర్భంగా సోమవారం కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్ పరామర్శించారు. వారితో పాటు మానెం రాజబాబు, ఉప్పు సంతోష్, చంద్రమౌళి, జోడు కరుణాకర్, తదితరులు ఉన్నారు.



## నేరాలు-దారుణాలు

## ఇసుక అక్రమ దందాపై తహశీల్దార్ కన్నెర్ర

**అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 6 ట్రాక్టర్లు పట్టివేత.**

**ఇసుక రవాణకి సహకరిస్తున్న జెసిబి పట్టివేత.**

**అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించిన తహశీల్దార్ మేడ.వేణుగోపాల్.**

వెంకటాపురం ప్రభాత వార్త.

గోదావరి పరివాహక ప్రాంతంలో రోజురోజుకి పెట్రేగిపోతున్న ఇసుక అక్రమ దందాకు వెంకటాపురం తహశీల్దార్ అడ్డుకట్ట వేశారు. ప్రభుత్వ







ఖజానాకు కన్నం వేస్తున్న ఇసుక మాఫియాకు సోమవారం తహశీల్దార్ మేడ.వేణుగోపాల్ చెమటలు పట్టించారు. విషయం పూర్వాపరాలలోకి వెళితే వెంకటాపురం మండలం చొక్కాల గ్రామములోని గోదావరి ఇసుక పాయ నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ క్రమంలో అక్కడ జెసిబి యంత్రం సహాయంతో 6 ట్రాక్టర్లలో అనుమతులు లేకుండా ఇసుకను నింపు తున్నారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న ఒక జెసిబి యంత్రాన్ని, 6 ట్రాక్టర్లను తహశీల్దార్ కార్యాలయంనకు తరలించారు. సంబంధిత జెసిబి యంత్రం యజమానికి, ట్రాక్టర్ల యజమానులకు చట్టప్రకారం జరిమానా విధించబడుతుందని తెలిపారు.

## నాలుగేండ్ల చిన్నారిపై అత్యాచారం

ఖానాపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ముక్కుపచ్చలారని నాలుగేండ్ల చిన్నారిపై గ్రామానికి చెందిన ఓ యువకుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన ఖానాపురం మండలంలో శనివారం రోజున చోటుచేసుకుంది. బాలిక తల్లి తెలిపిన వివరాల ప్రకారం మా కూతురిని మా గ్రామంలోని నిర్వహించే అంగన్‌వాడి బడికి పంపిస్తున్నామని పని నిమిత్తం మేము హైదరాబాద్‌కు వెళ్లగా మా కూతురిని మా అమ్మ సమక్షంలోనే ఉంచి వచ్చామని తెలిపారు. కాగా ఈ నెల 25న అంగన్‌వాడి బడి నుండి మా కూతురు తిరిగి వచ్చాక కడుపు నొస్తుందని ఎద్చడంతో గమణించిన అమ్మమ్మ విషయం మాకు ఫోన్ ద్వారా తెలిపిందని అన్నారు. జరిగిన విషయం తెలుసుకుంటే గ్రామానికి చెందిన ఓ పదహారు ఏండ్ల యువకుడు మా అమ్మాయిని మాయమాటలు చెప్పి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని తెలిసింది. మా కూతురుపై అఘాయిత్యానికి న్యాయం చేసి బాధితున్ని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ విషయంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాలిక తల్లి తెలిపారు. ముక్కుపచ్చలారని పసిపాపపై ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడిన వాడిని కఠినంగా శిక్షించి గ్రామంలో ఇలాంటి సంఘటన జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్, జేసిబి ఓనర్‌పై కేసు నమోదు

కాటారం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

కాటారం మండలంలోని చింతకాని గ్రామ శివారులో అక్రమంగా సిఉక రవాణా చేస్తున్న గంగారం గ్రామాని చెందిన ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ అదేవిధంగా కాటారం గ్రామానికి చెందిన కొండగోర్ల సురేందర్ అనే వ్యక్తిపై, జేసిబి ఓనర్‌పై కేసు నమోదు చేసినట్లు కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ..అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవనేఉ హెచ్చరించారు. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని, అనేక బృందాలుగా ఏర్పడి మండలంలో అక్రమంగా ఇసుక తరలించడకుండా అడ్డుకట్ట వేయడం జరుగుతుంది తెలిపారు.

# కాటారం వార్త

# విద్యుత్ తీగల అడ్డంకిని తొలగించండి..

**-ఇందిరమ్మ ఇంటి పిల్లర్ల నిర్మాణం నిలిపివేత**

**-ప్రజావాణిలో విన్నవించుకున్న భాధిత మహిళా పెద్ద సూర్య**

**-కలెక్టర్, విద్యుత్ అధికారులు న్యాయం చేయాలని వేడుకోలు**

మహదేవపూర్(పలిమెల), అక్టోబర్ 27, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామానికి చెందిన పెద్ద సూర్యకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో ఇల్లు మంజూరు అయింది. ప్రస్తుతం బేస్ మెంట్ కూడా పూర్తయింది. కానీ ఫిల్లర్ నిర్మాణానికి పైనా కరెంటు తీగలు అడ్డు వస్తున్నాయి. దీనితో ఇల్లు ఫిల్లర్ దశలోనే ఆగిపోయింది. ఎన్నో ఏండ్లుగా సొంత ఇంటి కోసం ఎదురు చూస్తున్న తనకు ఇందిరమ్మ ఇల్లు రావడం ఆనందకరమని, కానీ ప్రస్తుతం ఫిల్లర్ నిర్మాణ దశలో ఆపివేయడం తనను తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందని అన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి తనదని, ప్రతి రోజు కూలి పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నా తనకు ఇల్లు నిర్మించే అంత స్థోమత లేకనే కాంట్రాక్టర్‌కు అప్పగించానని, ప్రస్తుతం విద్యుత్ తీగలు అడ్డు వచ్చినందున నిర్మాణం ఆపివేశామని అన్నారు. ఇట్టి విషయాన్ని పలిమేలా మండలం విద్యుత్ అధికారికి తెలియజేయగా ఎస్టిమేట్ వేస్తానని, డీడి కట్టవలసి ఉంటుందని తెలియజేసారు. అసలే తన దగ్గర డబ్బులు లేని కారణంగా డీడి కట్టే అంత స్థోమత లేదని జిల్లా కలెక్టర్, విద్యుత్ అధికారులు తన బాధను అర్థం చేసుకొని, తీగలను పక్కకు మారుస్తారన్నా ఆశతో సోమవారం ప్రజావాణీలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి మకి తన బాధను చెప్పుకున్నారు. ఈ సందర్బంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. సంబంధిత విద్యుత్ అధికారికి తెలియజేస్తూ పరిష్కారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ అధికారి ఏఈతో మాట్లాడి మీ సమస్య పరిష్కారం చేస్తామని తెపినట్లు పేర్కొన్నారు.

## పలిమెల ఎంపీడీవోగా సాయి పవన్

మహదేవపూర్(పలిమెల), అక్టోబర్ 27, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం నూతన ఎంపీడీవోగా సాయి పవన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. వారికి మండల పంచాయతీ అధికారి ప్రకాష్ రెడ్డి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. మండల పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

**-ఎర్రగుంటపల్లిలో నూతన బోర్ మోటర్ ఏర్పాటు**

కాటారం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు రానున్న రోజుల్లో త్రాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రగుంటపల్లిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా బోరు వేపించి బిగించారు. తాగునటీ సమస్యను దృష్టిలో పెట్టుకొని బోరు మంజూరు చేయించి తాగునీటి అవసరాల కోసం శాశ్వత పరిష్కారం చూపిన మంత్రి శ్రీధర్‌బాబుకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబుకు ఎర్రగుంటపల్లి ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, పసుల మొగిలి, గోనె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం

**-లబ్దిదారుల ఇండ్లకు ముగ్గులు పోసిన కాంగ్రెస్ నాయకులు**

కాటారం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



కాటారం మండలం బయ్యారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టారు. సోమవారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు పసుల జ్యోతి, ననుబోతుల రవళి, పులిపాక కీర్తన ఇండ్లకు ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు ముగ్గులు పోశారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చినాల బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు జాగరి రాజబాబు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇనుగాల పూలమ్మ, బొల్లి సమ్మక్క, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాగిరి శ్రీనివాస్, చినాల జక్కిరెడ్డి, మాజీ సర్పంచ్ ఇనుగాల లక్ష్మి-లింగయ్య, లబ్దిదారులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహముత్తారం ఎంపీడీఓగా నిశాంత్

మహముత్తారం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.నిశాంత్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు ఎంపీడీఓగా విధులు నిర్వర్తించిన శ్రీనివాస రావు గణపురం మండలకు బదిలీ అయ్యారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ నిశాంత్‌కు అధికారులు, సిబ్బంది శాలువాతో సన్మానింపజేశారు.

## టోల్గేట్ కమర్షియల్ బిల్డింగ్ పై చర్యలు ఎప్పుడు..!

**-కలెక్టర్, మంత్రికి వినతులు ఇచ్చిన చర్యలు ఏవీ..?**

**-సిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరీ శ్రీకాంత్**

కాటారం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



కాటారం మండలం మేడిపల్లి పరిధిలో ఉన్న టోల్గేట్ యాజమాన్యం అన్యాయంగా ఎటువంటి అనుమతులు లేకుండా ధనార్జనే ధ్యేయంగా కమర్షియల్ బిల్డింగ్ కట్టి అద్వాన్నంగా దోచుకుంటున్న అధికారులలో ఏమాత్రం చలనం లేదని, ఎన్నిసార్లు విన్నవించినా అధికారులకు కూడా స్పందించినటువంటి యాజమాన్యంపై ఇప్పటివరకు చర్యలు లేవని, కలెక్టర్‌కి, మంత్రికి వినతి పత్రం అందజేసిన కూడా ఆ బిల్డింగ్ పైన ఇప్పటివరకు ఏ చిన్న చర్య తీసుకోకపోవడం దేనికి సంకేతము అర్థం కావటం లేదని సిపిఎ మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ అన్నారు. అధికారులు కుమ్మక్కై కనీసం పట్టించుకోని పరిస్థితుల్లో ఉన్నారా అన్న సందిగ్ధాలు వ్యక్తం అవుతున్నాయని, మంత్రికి కూడా ప్రత్యేకంగా మరీ మరీ టోల్గేట్ కమర్షియల్ బిల్డింగ్ కట్టి అడ్డగోలుగా వసూలు చేస్తున్నారంటూ, కనీసం జిల్లా పరిధిలోని వాళ్లకు కూడా ఉచిత పాసులు ఇవ్వడం లేదని, దీనిపైన చర్యలు తీసుకోవాలని విన్నవించిన ఫలితం లేకపోయింది అని అన్నారు. ఇప్పటివరకు అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడానికి చాలా బాధాకరమని నిత్యం కలెక్టర్ అదే హైవే మీద వస్తువు వెళ్తుంటారని, ఆయన దానిమీద దృష్టి సారించడం లేదా కావాలనే పట్టించుకోవడం లేదా అనే అనుమానాలు ఉన్నాయని అన్నారు. తక్షణమే ఆ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని కమర్షియల్ బిల్డింగ్‌ని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో టోల్గేట్ యాజమాన్యంపై అధికారులపై పెద్ద ఎత్తున ఆందోళన పూనుకుంటామని శ్రీకాంత్ హెచ్చరించారు.

## దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీని విజయవంతం చేయండి

**-ఎమ్మార్పిఎస్ జిల్లా ఇంచార్జ్ మడిపల్లి శ్యాంబాబు మాదిగ**

కాటారం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

సీజెపై దాడి అంటే భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావిస్తున్నాం అని, ప్రజలందరూ ప్రజాస్వామిక వాదులందరు ముక్త కంఠంతో గావాయి ఫోటో మాస్క్ ధరించి నిరసన ప్లకార్డ్‌తో తరలాలి ఎమ్మార్పిఎస్ జిల్లా ఇంచార్జ్ మడిపల్లి శ్యాంబాబు మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం కాటారం మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ ఎంఎస్‌పి అనుబంధ సంఘాల అత్యవసర మండల కమిటీ సమావేశం ఎమ్మార్పిఎస్ కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంకు ముఖ్య అతిథులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ మడిపల్లి శ్యాంబాబు మాదిగ హాజరై మాట్లాడుతూ..సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి గవాయ్‌పై జరిగిన దాడి భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని, సనాతన ధర్మం పేరిట ఒక ఉగ్రవాది అవమానకరమైన రీతిలో సీజెపై పాదరక్ష విసరడం సభ్య సమాజం తలదించుకునే అంశం అని, సనాతన ధర్మాన్ని మోస్తున్నాం అని చెప్పే దుర్మార్గ మతోన్మాదుల చర్యలను తిప్పికొట్టెందుకు భారత సమాజం సిద్ధం కావాలని అన్నారు. అందులో భాగంగా నవంబర్ 1వ తేదీన ఎమ్మార్పిఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ఛలో హైదరాబాద్ నిరసన కార్యక్రమంకు పిలుపునిచ్చారన్నారు. కావున కాటారం మండలం లోని అన్ని గ్రామాల నుండి ప్రజాస్వామిక వాదులు పెద్దఎత్తున తరలి రావాలని అన్నారు. కాటారం మండలం నుండి వేలాది గావాయి ఫోటో మాస్క్‌లు వేలాది నిరసన ప్లకార్డ్‌లు ధరంచి ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ ఎంఎస్‌పి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ, జిల్లా నాయకులు మంద కిరణ్ మాదిగ, ఎంవైఎస్ జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ, మహాముత్తారం మండల ప్రధాన కార్యదర్శి పంగ చందు మాదిగ, మండల సీనియర్ నాయకులు సడవలి, సాంబయ్య, తిప్పనపల్లి సాంబయ్య, కొమ్మాల సారంగపాణి, మొలుగూరి సంపత్, నాంసాని భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బిసి కళాశాల వసతి గృహాలలో సీట్ల సంఖ్య పెంచాలి

నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త



బిసి కళాశాల వసతి గృహాలలో సీట్ల సంఖ్య పెంచాలని డీబీసీడ్వ్యూవో పుష్పలతకి ఏబీవీఎస్ఎఫ్, స్వేరోస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, స్వేరోస్ మాజీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధిలోని వివిధ గ్రామాలకు, వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు బీఫార్మసీ, ఫామ్ డీ, విద్యార్థులకు ఈ నెలలో కౌన్సిలింగ్ ప్రారంభించక చాలామంది ఇతర జిల్లా విద్యార్థులు వరంగల్ జిల్లాలోని ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ పొందగా అట్టి అడ్మిషన్ పొందిన విద్యార్థులకు జిల్లా పరిధిలోని ఉన్న కళాశాల హాస్టల్ లో అడ్మిషన్ కోసం సంబంధి సంక్షేమ అధికారులను కలవగా అడ్మిషన్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి విషయంపై జిల్లా అధికారులు స్పందించి ఇంజనీరింగ్ విద్యార్థులకు బీసీ కళాశాల హాస్టల్లో అడ్మిషన్ కల్పించాలని జిల్లా అధికారి కోరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ వినయ్ తదితరులు పాల్గొన్నారు

## నల్లబెల్లి ఎంపిడివోగా శుభనివాస్

నల్లబెల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



నల్లబెల్లి ఎంపిడివోగా తొర్రూరు పట్టణానికి చెందిన జె.శుభనివాస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంపిడివోగా విధులు నిర్వహించిన నర్సింహామూర్తి పదవీవిరమణ పొందడంతో మండల పంచాయతీ అధికారి పీ.రవికి పూర్తి ఎంపిడివోగా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రూప్స్‌లలో ఎంపికైనా జె.శుభనివాస్ ఎంపిడివోగా నల్లబెల్లి మండలంలో మొదటి పోస్టింగ్‌లో విధుల్లో చేరారు. ప్రస్తుతం హన్మకొండలో నివాసం ఉన్నట్లు ఆయన తెలియజేశారు. ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టిన శుభనివాస్‌కు సిబ్బంది స్వాగతం పలకడంతో పాటు మండలానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు.

## ఎట్టకేలకు ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపు

**-వార్తకథనానికి స్పందన**

చెన్నారావుపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఉన్నటువంటి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎట్టకేలకు అధికారులు తొలగించే ప్రక్రియ చేపట్టారు. ప్రధాన రహదారి చెంతనే ఉన్నటువంటి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎంతో ప్రమాదకరంగా ఉండగా స్థానికులు, ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా ఇదే సమస్యపై విద్యుత్ ప్రమాదం పొంచి ఉంది అధికారులు మేల్కోండి అంటూ వార్త దినపత్రికలో కథనం వెలువడిన విషయం తెలిసిందే. కాస్త ఆలస్యం అయినప్పటికి సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించారు. విద్యుత్ ఏఈ జోగానంద్ ఆధ్వర్యంలో ఇట్టి ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించారు. అక్కడి నుండి ట్రాన్స్‌ఫార్మర్‌ను హైస్కూల్ సమీపంలో ఏర్పాటు చేశారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో సైతం గత కొద్ది రోజుల నుండి విద్యుత్ స్తంభాల ఏర్పాటు వంటి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. కాగా ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తొలగించడంతో స్థానికులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు.



# యూనివర్సిటీ క్రీడా పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త

కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించిన క్రీడా పోటీల్లో నర్సంపేట పట్టణ అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.మల్లం నవీన్ తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ క్రీడలలో భాగంగా ఈనెల 24 నుండి 26 తేదీల్లో జరిగిన హ్యాండ్ బాల్ క్రీడలో మొదటి బహుమతిని సాధించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, ఫిజికల్ డైరెక్టర్ బి. రమేష్ లు హ్యాండ్ బాల్ టీం కెప్టెన్ బి. సాయికుమార్, టీం సభ్యులైన ఎం. శ్రీరామ్, ఎస్. జాన్, కే. కృష్ణదీప్, ఎం. సాయిచరణ్,




ఎస్. అంజి, బి. వంశీ, ఆర్. చందర్, వి. నవీన్, టీ. జితేందర్, జె. సుమంత్, ఎస్. సిద్ధు లను ప్రత్యేకంగా అభినందించారు. ఇందులో ఐదుగురు క్రీడాకారులు కాకతీయ యూనివర్సిటీ తరపున వీఐటీ వెల్లూర్ తమిళనాడు లో జరిగే ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో రాణించి కళాశాల పేరు ప్రఖ్యాతలు రాష్ట్రస్థాయిలో నిలబెట్టి జాతీయస్థాయిలో ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రీడా స్ఫూర్తితో మిగిలిన విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని భవిష్యత్తులో మరింత ముందుకు సాగి మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటూ, కళాశాలలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మరిన్ని ఆణిముత్యాలను బయటకు తీస్తామని, విద్యార్థుల విజయంలో తోడ్పడిన ఫిజికల్ డైరెక్టర్ బి రమేష్ ను ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపకులు డా. సత్యనారాయణ, డా. రాంబాబు, శ్రీ రహీముద్దీన్, డా. సోమయ్య, అభినందించారు.

## నూతన ఎంపిడివోగా బాధ్యతల స్వీకరణ

చెన్నారావుపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల నూతన ఎంపిడివోగా వెంకటసాయిశివానంద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవలే ఇక్కడ ఎంపిడివోగా పనిచేసిన శ్రీవాణి పదోన్నతిపై జిల్లా కేంద్రానికి వెళ్లారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంపిడివోల నియామకంలో భాగంగా చెన్నారావుపేటకు నూతన ఎంపిడివో వెంకటసాయిశివానంద్‌ను నియమించింది. కలెక్టర్ ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టారు. నూతన ఎంపిడివోను కార్యాలయం సిబ్బంది, ఉపాధిహామి ప్రస్తుత ఏపీడీ శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శులు ఎంపిడివోకు బోకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ పర్వీన్, జూనియర్ అసిస్టెంట్ అనిల్, టైపిస్టు రజిత, హౌజింగ్ ఏఈ భవ్య, పంచాయతీ కార్యదర్శులు గోడిశాల వికాస్‌గౌడ్, శ్యామ్, శ్రీనాథ్, నిట్టు, చేరాలు, మహేష్, ప్రమీళ, అనిత, మమత తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త



మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో మృతుడి కుటుంబానికి దాతలు ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన జోగ్య ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు స్థానికులు, యువకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమవంతు సహాయంగా 11300రూ. అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు కిషన్, బాదావత్ వీరన్న, భూక్య రమేష్, బానోతు వీరు, గుగులోతు తిరుపతి, గుగులోతు లచ్చిరామ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ లక్కీడ్రా లో దంపతులకు వరించిన అదృష్టం

నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త



2025-27 నూతన మద్యం పాలసీలో భాగంగా సోమవారం నిర్వహించిన లక్కీడ్రాలో నర్సంపేటకు చెందిన దంపతులు గంప రాజేశ్వర్ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. గంప రాజేశ్వర్‌గౌడ్ ఆయన సతీమణి గంప సాంబలక్ష్మిలకు షాపు నెంబర్-5, 38 షాపులు లక్కీడ్రాలో వరించగా మరో షాపు తమ అనుచరుడి పేరుతో లక్కీ డ్రాలో పొందాడు. మూడు షాపులు రావడంతో దంపతులతో పాటు తమ కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు, బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోవద్దన్నారు. గ్రామాల్లో సిబ్బంది గర్భిణీస్త్రీల నమోదు చేయాలని, చిన్నపిల్లలకు టీకాలు పదేవిధంగా చూడాలన్నారు. టీబీ, షుగర్ వ్యాధిగ్రస్తుల నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయితే ఉచిత వైద్యం, రవాణా ఖర్చులు, మందులు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు జ్యోతి, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు, కత్తి సరస్వతి, ప్రభావతి, సునిత, బుజ్జమ్మ, సరిత, హెల్త్ అసిస్టెంట్ రహమాన్, ఆశా కార్యకర్తలు, సరళ, సునిత తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

**-డీసీపీ అంకిత్‌కుమార్**

నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త



ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనివని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ అన్నారు. పోలీస్ అమరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం డీసీపీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతో మంది పోలీసులు అమరులయ్యారని అన్నారు. ప్రజల ప్రాణాల రక్షణే ధ్యేయంగా శాంతి భద్రతల రక్షణ కోసం పనిచేస్తున్న క్రమంలో ఎంతో మంది పోలీసులు అమరులయ్యారన్నారు. తోటి ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి అక్టోబర్ మాసంలో పోలీసు అమరులను స్మరించుకుంటూ వారోత్సవాలను నిర్వహిస్తామని, ఇందులో భాగంగా నర్సంపేటలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో యువకులు ఎంతో ఉత్సాహంతో పాల్గొనడం హర్షనీయమన్నారు. 200 లీటర్ల రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్ సంస్థకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ ఆధ్వర్యంలో సుమారు 80మంది యువకులు రక్తదానం చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రామానంద్ సేవలను డీసీపీ కొనియాడారు. స్థానిక ఏసీపీ రవీందర్‌రెడ్డి, సీఐ రఘుపతిరెడ్డి, దుగ్గొండి సీఐ సాయిరమణ, స్థానిక ఎస్ఐ అరుణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లంబాడాల ఎస్టీ హోదాను రద్దు చేయాలి

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసిన జాక్ చైర్మన్ పూనెం శ్రీనివాస్**

**ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడికి వేలాది మంది ఆదివాసీలు తరలి రావాలి**

**పిలుపునిచ్చిన ఆదివాసీ సంఘాల జాక్**



వెంకటాపురం,ప్రభాతవార్త

లంబాడాలకు ఎస్టీ హోదా కల్పించడం వల్ల ఆదిమ తెగలకు చారిత్రాత్మక మైన అన్యాయం జరిగిందని తెలంగాణ ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ ఆరోపించారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని కోరుతూ నవంబర్ 3 న ఏటూరునాగారం ఐటీడీ ఏ ముట్టడి కార్యక్రమం ఉందని చైర్మన్ పూనెం శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా వెంకటాపురం మండల కేంద్రం లోని కాఫెడ్ గ్రౌండ్ లో అన్ని సంఘాల ముఖ్య నాయకులతో జాక్ కో కన్వీనర్ కొర్స నర్సింహా మూర్తి అధ్యక్షతన సమావేశం సోమవారం ఏర్పాటు చేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వలస కులాలాలను ఆదిమ తెగల్లో అక్రమంగా కలపడం దుర్మార్గమైన చర్య అన్నారు. యాభై ఏళ్లుగా ఆదివాసీలు విద్యా ఉద్యోగాలు కోల్పోయి ఎంతో వెనకబాటు తనానికి గురైనట్టు ప్రజలకు తెలిపారు. ఏ మాత్రం ఆదిమ లక్షణాలు లేని వలస కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం పైన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించే అంతవరకు పోరాటం ఆపొద్దని అన్నారు. ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి ప్రతి గూడెం తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జాక్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వట్టం ఉపేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకె రవి, జాక్ లీగల్ అడ్వైజర్ కంతి కుమార స్వామి, జాక్ రాష్ట్ర కో కన్వీనర్ లు పూనెం రాంచందర్, ఏ ఎన్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, జాక్ సలహాదారు కొర్స వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత సమ్మయ్య, పర్శిక సతీష్, సోమరాజు, కబ్బాక శ్రవణ్, కుంజ మహేష్, నారాయణమ్మ, రామలక్ష్మి శ్రీ, ముర్రం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ముట్టడికి ఆదివాసీలు భారీగా తరలిరండి

**ఆదివాసి సంఘాల జేఏసీ పిలుపు**

ప్రభాతవార్త వాజేడు



ఏటూర్ నాగారం ఐటీడీఏ ముట్టడికి ఆదివాసీలు భారీగా తరలి రావాలని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం వాజేడు మండల కేంద్రంలో ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఏటూర్ నాగారంలో నవంబర్ 3న లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఐటీడీ ముట్టడి కార్యక్రమం చేస్తున్నామని కార్యక్రమానికి గ్రామాలలోని ఆదివాసి పెద్దలు, ఆదివాసి యువకులు, మహిళలు ప్రతి ఒక్కరు పాల్గొని వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం దెబ్బ నాయకులు వట్టం ఉపేందర్, దనసరి రాజేష్, ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొరస నరసింహమూర్తి, భూమిపుత్ర రాష్ట్ర అధ్యక్షులు పూన్నె రామచందర్, ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, ఆదివాసి సంక్షేమ పరిషత్తు నాయకులు పర్షిక సతీష్, బొదేబోయిన సురేష్, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు పాయం జానకరావు, పెసా అధ్యక్షులు ఇండ్ల సమ్మయ్య, వాజేడు మండల ఆదివాసీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగూడూరు మండల అధికారిగా సుజాత

చిన్నగూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త:

చిన్నగూడూరు మండల అభివృద్ధి అధికారిగా సుజాత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంపిడివోలకు పోస్టింగ్‌లు ఇచ్చిన నేపథ్యంలో శిక్షణ పూర్తిచేసుకొని జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఈ మేరకు ఎంపివో, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



## రహదారి నిర్మించాలని బిఆర్ఎస్ రాస్తా రోకో

ప్రభాత వార్త వాజేడు



వాజేడు నుండి భద్రాచలం వరకు రహదారి నిర్మించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. భద్రాచలం నియోజకవర్గం లో వాజేడు,వెంకటాపురం నుండి భద్రాచలం వెళ్లాలంటే రహదారి సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే వాజేడు నుండి భద్రాచలం వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని టిఆర్ఎస్ నాయకులు మండల పరిధిలోని అరుణాచల పురం శివారులోని జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ మండల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణ రెడ్డి, యూత్ అధ్యక్షుడు ముడిగ తిరుపతి, నాయకులు బత్తుల శ్రీనివాస్, పూసం నరేష్,పాయం శంకర్ దయాళ్, కొట్టగట్టు సాంబామూర్తి,గార నాగార్జున, చెన్నం సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి

మంగపేట అక్టోబర్27, ప్రభాతవార్త.

మంగపేట మండల కేంద్రంలో కొమురం భీం వర్ధంతి ని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించిన తెలంగాణ అంబెడ్కర్ యువజన సంఘం మండల నాయకులు. మంగపేట మండల కేంద్రం లో కేంద్రంలో ఎస్సి కమ్యూనిటీ హాల్ ప్రక్కలో ఉన్నటువంటి కొమురం భీమ్ 77వ వర్ధంతి సందర్భంగా కొమురం భీమ్ విగ్రహానికి పూల మాలులు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది తెలంగాణ అంబెడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్ ఆధ్వర్యంలో ఈ రోజు పాల్గొన్న మంగపేట తెలంగాణ అంబెడ్కర్ యువజన సంఘం మండల నాయకులు గాదె శ్రీనివాస్ చారి ఇదునూరి రవీందర్ దాసరి ముత్తాయ్య నిమ్మగడ్డ ప్రవీణ్ మంచాల నాగేంద్రబాబు కుంట ఏడుకొండలు లంజపెల్లి చిన్న శ్రీను లంజపెల్లి సారయ్య బాణాల నరేందర్ అంజయ్య పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఏఐటియుసి నూతన కార్యవర్గం ఎన్నిక

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



ఏఐటీయూసీ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అట్టి శాఖ జిల్లా అధ్యక్షుడు బండి నరసయ్య తెలిపారు మొత్తం 19 సభ్యులతో కూడిన కార్యవర్గంలో అధ్యక్షులుగా కొక్కుల రాజేందర్ ప్రధాన కార్యదర్శిగా తోట సంపత్ ఉపాధ్యక్షులుగా కోలగాని నరసయ్యతో పాటు జనగాం శోభ గుర్రం మురళిలను మిగతా సభ్యులను ఎన్నుకున్నారని ఒక ప్రకటనలో తెలిపారు ఏఐటీయూసీ విధివిధానాల ద్వారా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ కార్మికుల ప్రయోజనాలకు పాటుపడాలని నరసయ్య కోరారు

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఏఈఓ సుకుమార్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని రామప్ప రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు తర్వాత సుకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా అమ్మకాలు జరపాలని రైతులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిల్కురి ఐలయ్య, చేన్నోజు శ్రీను, మామిడిశెట్టి కోటి, రెడ్డి గణపతి, ఆత్మ డైరెక్టర్లు గాలి సమ్మయ్య, కాగిత రవి, సాద యాదగిరి, కొంపెల్లి రాజిరెడ్డి, రాజయ్య, పర్వతాలు, జనార్ధన్ , రైతులు పాల్గొన్నారు

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో

గోవిందరావుపేట ప్రభాతవార్త

మండలంలో నూతన ఎంపీడీవో గా చిలువేరు వరుణ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాకను సూపర్డెంట్ లక్ష్మీ శ్రీ ప్రసన్న, సీనియర్ అసిస్టెంట్ ఏక్ బాల్, ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు స్వాగతిస్తూ ఆయనను శాలువా వేసి పూల బోకే తో ఘనంగా సన్మానించారు. టిజిపిఎస్సీ గ్రూప్ వన్ లో నూతనముగా ఎంపీడీవోగా నియామకము పొంది ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించినైనది. వీరు అధికారికంగా 13వ తారీఖున నియామక ఉత్తర్వులు పొంది రెండు వారాలపాటు శిక్షణ అనంతరము ఈనాడు విధులకు ఉపస్థితి అయినారు. కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పోలీసులకు చిక్కిన గంజాయి ముఠా

**14 కేజీల 213 గ్రాముల గంజాయి స్వాధీనం**

**పోలీసుల అదుపులో నిందితులు**

**రెండు ద్విచక్ర వాహనాలు సీజ్**

వెంకటాపురం ప్రభాత వార్త,

వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం నాడు మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలోఅక్రమంగా తరలిస్తున్న14 కేజీల 213 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాను వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతి రావు, వారు సిబ్బంది పట్టుకున్నారని ఏటూరునాగారం అడిషనల్ ఎస్.పి. శివం ఉపాధ్యాయ, ఐపీఎస్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూశనివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో వెంకటాపురం ఎస్.ఐ కి 6 గురు వ్యక్తులు మూడు మోటార్ సైకిళ్లపై ప్రభుత్వ నిషేధిత గంజాయి తీసుకొని భద్రాచలం వైపు నుండి వెంకటాపురం మీదుగా ములుగు ఏరియా వైపుకు వెళ్తున్నారని నమ్మదగిన సమాచారం రాగ, తనకు వచ్చిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలిపి వారి ఆదేశాల ప్రకారం, వెంకటాపురం మండలంలోని నూగూరు గ్రామ శివారులో తన సిబ్బంది తో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, సుమారు సాయంత్రం ఐదు గంటల సమయంలో వెంకటాపురం వైపు నుండి ఏటూరునాగారం వైపుకు 6 గురు వ్యక్తులు 3 ద్విచక్ర వాహనాలపై రావడం గమనించిన ఎస్ఐ, వారి సిబ్బంది ఒక్కసారిగా రోడ్డు పైకి వచ్చి వారిని ఆపుటకు ప్రయత్నిస్తూ ముందున్న ద్విచక్ర వాహనం పై ఉన్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొనగా, ఇది గమనించిన వెనకాల ఉన్న రెండు ద్విచక్ర వాహనల పై ఉన్న ఇద్దరు వ్యక్తులు పోలీసు వారు ముందున్న మోటార్ సైకిల్ లను ఆపడం గమనించి ద్విచక్ర వాహనాన్ని వెనుకకు తిప్పబోయి అదుపుతప్పి పడిపోవడంతో వారి వద్ద ఉన్న ఒక బ్యాగ్ ను, ద్విచక్ర వాహనంతో సహ రోడ్డు మీద వదిలేసి రోడ్డుకి ఎడమ వైపు ఉన్న పంట పొలాల ద్వారా సమీపంలో ఉన్న అడవిలోకి పారిపోయినారని, అదేవిధంగా మూడవ ద్విచక్ర వాహనం పై ఉన్న ఇద్దరు వ్యక్తులు కూడా వెనుకకు తిప్పుకొని తమ వద్ద ఉన్న బ్యాగ్ లను తీసుకొని పారిపోయినారని తెలిపారు. పట్టుబడిన ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వివరాలు అడగగా తాటి ఇర్మా సత్యం, మడకం రాయియెర్ర అలియాస్ రమేశ్, ఇద్దరిదీ పెంకరాయ గ్రామం, మన్నెంకొండ మండలం, మల్కాన్ గిరి జిల్లా, ఒడిస్సా రాష్ట్రం అని తెలిపారు. మీ వద్ద ఉన్న బ్యాగులో ఏమున్నదని, పారిపోయిన రెండు ద్విచక్ర వాహనాల వ్యక్తులు ఎవరని, వారు ఇక్కడ పడేసిన బ్యాగులలో ఏమి ఉన్నాయి అని అడగగా, వారిద్దరూ వారి వద్ద ఉన్న బ్యాగులలో, మిగతా రెండు ద్విచక్ర వాహనాల పై ఉన్నవారు పడి వేసిన బ్యాగులలో గంజాయి ఉందని అందుకే మీరు మమ్మల్ని పట్టుకోగానే వారు పారిపోయినారు అని తెలిపినారు. తదనంతరం పోలీసు వారు వారిని విచారించగా వీరు ఇద్దరు కూరం దుర్గయ్య , దుప్పులకొండ సోడి జోగ జోగయ్య, సద్బానపల్లి అనే నలుగురు కలిసి గత రెండు సంవత్సరాలుగా రహస్యంగా గంజాయి ప్రభుత్వం చేత నిషేడించబడినది తెలిసి కూడా గంజాయి వ్యాపారం చేస్తూ అక్రమ సంపాదన చేస్తుంటారని, అయితే తరచుగా తెలంగాణ ఏరియా నుండి చాలా మంది వారి వద్దకు వచ్చి తెలంగాణలో గంజాయి అస్సలు దొరకటం లేదని అక్కడ ప్రభుత్వం గంజాయి విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని చెప్పి, వారికి గంజాయి కావాలని కోరగా వీరు నలుగురు కలిసి మల్కాన్ గిరి దగ్గరలో ఉన్న డొంకరాయ, కేర్లంపల్లి, బాదారి, చిత్రకొండ, వడియాకేంపాడ్ ఏరియాలో అక్కడక్కడా తిరిగి గంజాయిని కొనుగోలు చేసి దానిని తెలంగాణ నుండి వచ్చే వారికి ఎక్కువ ధరకు అమ్మి లాభార్జన చేస్తుంటారని, అంతేకాకుండా వీరు నలుగురు తెలంగాణ నుండి గంజాయి కోసం వచ్చే వారికి గంజాయి అమ్మి వారితో పాటు గంజాయిని వరంగల్ ప్రాంతం వరకు జాగ్రత్తగా తరలించి, తరలించినందుకుగాను డబ్బులు తీసుకుంటుంటారని తెలిపారు. ఈ క్రమంలో గత వారం రోజుల (కితం తెలంగాణలోని వరంగల్ ఏరియాలోని ములుగు జిల్లాకు చెందిన ఇద్దరు మగ వ్యక్తులు వారి బైక్ మీద వీరి వద్దకు వచ్చి వారికి తెలంగాణలో గంజాయి దొరకటం లేదని వారికి పెద్ద మొత్తంలో గంజాయి కావాలని అడుగగా, వీరు నలుగురు ఆ ఇద్దరు వ్యక్తులను వారి ఇంటి వద్ద ఉంచి వారు మల్కాన్ గిరి దగ్గరలో ఉన్న డొంకరాయ కిర్లంపల్లి, బాదారి, చిత్రకొండ, వడియాకేంపాడ్ ఏరియాకు తీసుకొని వెళ్ళే అక్కడ వారం రోజుల పాటు తిరిగి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద తక్కువ ధరకు సుమారు 28 కేజీల గంజాయిని కేజీ 4వేల రూపాయల చొప్పున మొత్తం రూ: 1,12,000/ కొనుగోలు చేసి, దానిని మొత్తం 14 ప్యాకెట్ లలో ప్యాక్ చేసి, బ్రౌన్ కలర్ టేప్ చుట్టుకొని వచ్చి దానిని వారికి కేజీ 10వేల రూపాయల చొప్పున అమ్మి వాటిని నాలుగు బ్యాగ్ లలో పెట్టుకొని వారితో పాటు అమ్మిన గంజాయిని ఎవరికీ దొరకాకుండా వరంగల్ ఏరియా వరకు తోడుగా మూడు ద్విచక్ర వాహనాల మీద మొత్తం నాలుగు బ్యాగ్ లు తీసుకొని వస్తుండగా మార్గ మధ్యలో వెంకటాపురం దాటిన తర్వాత సాయంత్రం 5 గంటల సమయంలో నూగూరు గ్రామ శివారులో ముందు బైక్ పై ఉన్న ఇద్దరు వ్యక్తులను వెంకటాపురం ఎస్.ఐ పట్టుకోవడం జరిగినదని తెలిపారు. పట్టుబడిన ఇద్దరు వ్యక్తులు, పారిపోయిన వ్యక్తుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న గంజాయి 14,213 కేజీల గంజాయి దొరికింది. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 7 లక్షల రూపాయలు, పారిపోయిన నేరస్తుల వివరాలు కురం దుర్గయ్య, సోడి జోగయ్య శోభనబోయిన చందు, మరొక గుర్తు తెలియని వ్యక్తి ఉన్నారు. వీరి పైన ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి పట్టుబడిన ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పారిపోయిన నేరస్తులను పట్టుకోవడం కోసం ఒక టీం ను ఏర్పాటు చేసి పంపించడం జరుగుతుందని, సమాచారం రాగానే సత్వరంగా స్పందించి నేరస్తులను పట్టుకున్న వెంకటాపురం పోలీసులను అభినందించడం జరిగిందని అడిషనల్ ఎస్.పి శివం ఉపాధ్యాయ ఐ.పి.ఎస్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.



## ఏటూరునాగారం వార్త

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



కలెక్టరేట్ సమావేశ మందిరం లో సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 61 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 19, గృహ నిర్మాణ శాఖకు 10 పెన్షన్ 05, ఉపాధి కల్పనకు 04, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 23 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీసీటీవీ కెమెరాల ద్వారా హిట్ అండ్ రన్ కేసు చెందించిన ములుగు పోలీసులు

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

చత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన డిబి 04 లిబీ 0115 అనే నెంబర్ గల ట్రక్ పస్రా కు చెందిన వ్యక్తి ఉప్పుతల జయంత్ ములుగు నుండి పస్రాకు సెప్టెంబర్ 10వ తేదీన ద్విచక్ర వాహనం పై ఎర్రిగట్టమ్మ వద్ద రాత్రి 9:30 నిమిషాలకి వెళ్తుండగా, ద్విచక్ర వాహన దారుణ గుద్ది ఆపకుండా వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ జయంత్ అనే వ్యక్తి రెండు రోజుల తరవాత మృతి చెందడం జరిగింది. వెంటనే కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమై, పారిపోయిన ఆ వాహనం ను సీసీ కెమెరాల ద్వారా, గుర్తించి ఆ వాహనం డ్రైవర్ను అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు ఎస్ఐ వెంకటేశ్వరరావువాహధారులకు సూచన చేశారు. ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాదం చేసిన వాహనాదరుడు ఆపకుండా వెళ్లినట్లయితే ఖచ్చితంగా గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ప్రమాదం జరిగినా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు వెళ్లి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# బాలికలు ఉన్నత చదువులు చదవాలి:మంత్రి సీతక్క

**ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన**

**బాలికల కోసమే కస్తూరిబా గాంధీ విద్యాలయాల ఏర్పాటు**

**పదవ తరగతి పరీక్షలలో రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేయాలి**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



ములుగు జిల్లా కేంద్రంలోని మాధవరావు పల్లి గ్రామంలో 2 కోట్ల 30 లక్షల నిధులతో నిర్మించిన కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయము తరగతి గదులు, ప్రయోగశాలలను సోమవారం కలెక్టర్ దివాకర్ టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో బాలికలకు విద్య అవసరం లేదనే సనాత ధర్మం పాటిస్తూ వంటగదిలకే పరిమితం చేశారని, నేడు మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని వివరించారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి విద్యా బోధన చేశారని, అప్పటి నుండి ఇప్పటి వరకు మహిళలు విద్యను బోధిస్తున్నారని తెలిపారు. బాలికలకు ప్రత్యేక పాఠశాలలు ఉండాలని ఉద్దేశంతో మహాత్మా గాంధీ సతీమణి కస్తూరిబా గాంధీ పేరుతో పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు ఎంత నేర్చుకున్నామనేది ముఖ్యం కాదని నేర్చుకున్న పరిజ్ఞానాన్ని పదిమందికి తెలపడమే గొప్ప విషయమని అన్నారు. తాను సైతం ప్రభుత్వ హాస్టల్లో ఉండి విద్యను అభ్యసించానని, ప్రతి బాలిక తమ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. రానున్న పదవ తరగతి పరీక్షలలో రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేశామని, నేడు బాలికలకు నూతన భవనం నిర్మాణంతో తరగతి గదులు, ప్రయోగశాలల అన్ని సమస్యలు తీరిపోయాయని తెలిపారు. విద్యా బోధనలు చేసిన ఉపాధ్యాయురాలు తమ స్వంత పిల్లల లాగానే విద్యను అభ్యసిస్తున్న బాలికలను చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఎడ్యుకేషన్ ఇంజనీర్ అరుణ్ కుమార్, డిఈఓ సిద్ధార్థ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## డిసెంబర్ 13 14 తేదీలలో ఏ.పీ.ఆర్జేసీ లో స్వర్ణోత్సవాలు

*అక్టోబర్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:డిసెంబర్ 13 14 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ నాగార్జునసాగర్ విజయపూరి సౌత్ లో స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో తెలియజేశారు. 1975లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి, మన పూర్వ ప్రధాని పీవీ నరసింహారావు ప్రోత్సాహం ప్రోద్బలం తో ఈ కళాశాల స్థాపించబడింది అని అన్నారు. గురుకుల పాఠశాలలు, గురుకుల కళాశాలలు స్థాపించడంలో వారి పాత్ర ఎనలేనిది. బైపీసీ, ఎంపీసీ, సిఇసి కి చెందిన విద్యార్థులను మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేసి సమాజానికి ఎంతోమంది వివిధ రంగాలలో నిష్టాతులుగా తీర్చిదిద్దిన ఘనత ఏపీఆర్జేసీకి సొంతం. ఈ సందర్భంగా డిసెంబర్ 13 14 తేదీల్లో నాగార్జునసాగర్ లో



స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నామని ప్రెస్ క్లబ్లో పోస్టల్ ఆవిష్కరించారు. ఈ ప్రెస్ మీట్ లో మారెల్లి అంజిరెడ్డి కళాశాల పూర్వ ప్రిన్సిపల్, పూర్వ విద్యార్థులు డాక్టర్ రామక శ్రీనివాస్ సీనియర్ గుండె వైద్య నిపుణులు, డాక్టర్ కన్నం నారాయణ ఆర్డిఓ పరకాల, చంచల్ అగర్వాల్ చార్టెడ్ అకౌంటెంట్, శడ్మాకి స్వామి ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్, డాక్టర్ పల్లె రాజు వెటర్నటీ డాక్టర్ తదితరులు ఈ సందర్భంగా ప్రెస్ మీట్ లో ఆహ్వానమాలను విడుదల చేయడం జరిగింది.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*ఐనవోలు,ప్రభాతవార్త,*

దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు సంక్షేమం కోసం పాటుప డుతున్న ఏకైక ప్రభుత్వం కాం గ్రెస్ ప్రభుత్వమని తెలంగా రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీంద ర్ రావు అన్నారు.సోమవారంనందనం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రాంనగర్ రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసి న వరి ధాన్యం,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని టెస్కాబ్ చైర్మన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా త్రాగు నీరు, విద్యుత్ లైట్లతో పాటు ఇతర ఏర్పాట్లు చేయ్యాలని కొనుగోలు కేంద్రా లకు వచ్చిన ధాన్యం తడవ కుండా సరిపడా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యం విక్రయించుకోవాలని, దళారులను నమ్మి మోసపో వద్దు సూచించారు. మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2,389 రెండవ గ్రేడ్ ధాన్యానికి రూ.2369ల మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు వి వరించారు.ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు




సైతం రైతుల ఖాతా లలో వారం రోజుల లోపలనే జమ కానున్నాయని అన్నారు.నోడల్ ఆఫీసర్ మడూరి సునీల్ కుమార్,సొ సైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు,డైరెక్టర్లు బిర్రు పద్మ కుమారస్వామి,చింత బాబు,చిరంజీవి,బుచ్చిరెడ్డి,సొసైటీ సీఈఓ సంపత్,మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మ హేందర్ స్థానిక నాయకులు సాంబయ్య,బుర్ర రాజశేఖర్,కొత్తూరి సునీ ల్,మునిగాల సమ్మయ్య,రవి,వెంకటేశ్వరరా వు భాస్కర్,అశోక్,మాజీ స ర్పంచ్ లు బోయినపల్లి శ్రీని వాసరావు,బరిగెల ఆరోగ్యం,కార్యకర్తలు,రైతులు పాల్గొ న్నారు.

## త్రీ నగర పట్టణ ప్రయాణికులకు ఆర్టీసీ శుభవార్త

### శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు రాజధాని ఏసీ బస్సు

*అక్టోబర్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

: ది 27 10 2025 నుండి హనుమకొండ బస్టాండ్ నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కి రాజధాని ఏసీ బస్సు నడపబడుచున్నది అని డిపో మేనేజర్ అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతిరోజు హనుమకొండ బస్టాండ్ నుండి సాయంత్రం నాలుగు గంటలకు బయలుదేరి రాత్రి 7:30 కు రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ కి చేరుకుంటుంది. హనుమకొండ నుండి ఎయిర్ పోర్ట్ కి చార్జీ 700 రూపాయలు. తిరిగి ఉదయం 5 గంటలకు శంషాబాద్ త్రిప్పుల్మ్ నుండి బయలుదేరి ఉప్పల్ ద్వారా హనుమకొండ, భూపాలపల్లి వెళుతుంది అని డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున వరంగల్, హనుమకొండ, కాజీపేట మరియు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి హనుమకొండ ద్వారా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు వెళ్లే ప్రజలు, ప్రయాణికులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా వరంగల్ 1 డిపో మేనేజర్ అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆన్లైన్ రిజర్వేషన్ కోసం నందు హనుమకొండ నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు 8290 సర్వీస్ నెంబర్ మరియు డౌన్ లో శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి హనుమకొండ భూపాలపల్లికి 8291 సర్వీస్ నందు టికెట్ బుక్ చేసుకోవాల్సిందిగా డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలియజేశారు




## ేడు వరంగల్ 2 డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

*అక్టోబర్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:28 10 2025 మంగళవారం మధ్యాహ్నం 12.00 గంటల నుండి 1.00 గంట వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు వరంగల్ 2 డిపో మేనేజర్ యం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజ ేశారు. ముఖ్యంగా హనువ ఁకొండ నుండి ములుగు, పస్రా, తాడ్వాయి, ఏటూర్ నాగారం, మంగపేట మరియు హన్మకొండ నుండి హైదరాబాద్ రూట్ లో ప్రయాణించే ప్రజలు ప్రయాణికులు బస్సు సర్వీసులపై తమ యొక్క సలహాలను, సూచనలను 9959226048 నెంబర్ కు డయల్ చేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ ఎం రవిచంద్ర ఒక ప్రకటనలో తెలియజేశారు.

### ఘనంగా ప్రారంభమైన శ్రీ ముఖ్యనాథస్వామి ద్వితీయ వార్షికోత్సవం

*ధర్మసాగర్ అక్టోబర్ 27 (ప్రభాతవార్త)*

:ముప్పారం గ్రామంలోని అతి ప్రాచీనమైన మహిమాన్వితమైన శ్రీ ముఖ్యనాథ దేవాలయంలో ముఖ్యనాథస్వామి వపునఃప్రతిష్టించి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సంధర్భంగా దేవస్థానం ట్రస్ట్ వారు ద్వితీయ వార్షికోత్సవం ఉత్సవాలు వేద పండితులు గిరిజా శంకర్ శర్మ నాగిల్ల వేణు శర్మ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శరత్ మాక్స్ ఐ కేర్ మరియు మెడకవర్ హాస్పిటల్స్ ఆలయ ప్రాంగణంలో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నూతన కమిటీ ఎన్నిఅధ్యక్ష కార్యదర్శులుగా బొచ్చు ఆదాం, బోట్ల చక్రపాణి

*అక్టోబర్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:హనుమకొండ జిల్లా 2వ మహాసభలో ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది అధ్యక్ష కార్యదర్శులుగా బొచ్చు ఆదాం బోట్ల చక్రపాణి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఐకెపి హమాలీలకు బస్తాకు 70 రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వంతో సంబంధం ఉన్న హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, హమాలి కార్మికులందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా సౌకర్యం, సంక్షేమ బోర్డు, 50 సంవత్సరాలు పైబడిన వారికి 10,000 పెన్షన్ ఇవ్వాలని తదితర తీర్మానాలు చేసినట్లు బొచ్చు ఆదాం బొట్ల చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు.నూతన జిల్లా కమిటీకి అధ్యక్షులుగా బొచ్చు ఆదాం ప్రధాన కార్యదర్శిగా బొట్ల చక్రపాణి కోశాధికారిగా దాసరి రవీందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సంగాల మొగిలిఉపాధ్యక్షులుగా పుల్ల అశోక్, ల్యాదల విజేందర్, పోషణపల్లి రవి, దొగ్గల కర్ణాకర్, ఇనుముల కృష్ణకర్, టి తిరుపతి సహాయక కార్యదర్శిగా ఉచిత తిరుపతి, తిక్క కమల్, బొక్క రవి, దద్దు.రాజు, మంతపురి సదానందం, స్వామి తో పాటు 21మందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.




## కడియం చిత్రపటానికి క్షీరాభిషేకం



*ధర్మసాగర్ అక్టోబర్ 27 (ప్రభాతవార్త):*

స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఎలుకుర్తి గ్రామంలో 17 కోట్లతో మడికొండ నుండి నారాయణగిరి వరకు డబల్ బి టి రోడ్ మంజూరు అయినందున ఎలుకుర్తి గ్రామ ప్రజలు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ ఎంపీ డా కడియం కావ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్కుర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు మనందరి లక్ష్యం

### బోరబండ బూత్ స్థాయి కార్యకర్తలతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని

*అక్టోబర్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్ పరిధిలో సోమవారం బూత్ స్థాయి కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉప ఎన్నికల ఇంచార్జ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ శ్రీ మల్లు రవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పార్టీ బూత్ కమిటీ సభ్యులతో కూలంకషంగా చర్చించారు. బూత్ స్థాయిలో ప్రతి ఒక్కరు తమ ప్రాంతంలో ఓటరు జాబితాలు సక్రమంగా ఉన్నాయా లేదా అనేది పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. కొత్తగా ఓటరు నమోదు అవసరమున్న వారికి సహాయం చేయాలని, ప్రతి ఓటరిని కాంగ్రెస్ పట్ల ఆకర్షించేలా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ గెలుపు మనందరి లక్ష ్యం కావాలి. ప్రతి బూత్ స్థాయిలో సమన్వయంతో, క్రమశిక్షణతో, ప్రజల మద్దతు సాధించే విధంగా కృషి చేయాలి. ఇంటింటికీ వెళ్లి పార్టీ అభ్యర్థి విజయాన్ని ఖాయం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, నాయకులు బోడ డిన్న, సందీప్ రెడ్డి, బోడ జగ్జీవన్, సమీర్, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు రితిక

*పరకాల, అక్టోబర్ 27 (ప్రభాత వార్త)*



రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ కరాటే పోటీలకు పరకాల పట్టణానికి చెందిన పోచంపల్లి రితిక ఎంపిక అయినట్లు క్రియేటివ్ కరాటే డూ వ్యవస్థాపకులు మాడ సంపత్ పేర్కొన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపికల్లో రితిక ప్రతిభ చూపినట్లు తెలిపారు. అండర్ 19 56కిలోల విభాగంలో రితిక ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక అయిందన్నారు. డిసెంబర్ నెలలో జరగనున్న రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు పేర్కొన్నారు. కాగా రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన రితికను మాస్టర్ పాపయ్యతో పాటు పలువురు అభినందించారు.

# ఎంజీఎం పై ఎందుకంత నిర్లక్ష్యం ?

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 27 ప్రభాతవార్త :**

ప్రభుత్వానికి జిల్లా అధికార యంత్రాంగానికి ఎంజీఎం హాస్పిటల్ పై ఎందుకంత నిర్లక్ష్యమని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రశ్నించారు. ఆర్ట్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ పేద ప్రజలకి వైద్య సేవలు అందించే ఎంజీఎం హాస్పిటల్ లో సరైన వైద్య సదుపాయాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కథనాలు మాధ్యమాలలో వస్తున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు. ఎంజీఎంలో వైద్య సదుపాయాలపైన డాక్టర్ల కొరత పైన అవినీతిపైన అనేక సందర్భాలలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడం చూస్తుంటే ప్రజారోగ్యంపట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేనట్లుగా కనపడుతుంది. గతంలో డాక్టర్ చంద్రశేఖర్ ఎంజిఎం సూపరిండెంట్‌గా హాస్పటల్‌ని చెక్కదిద్దే ప్రయత్నంచేశారు. తనని రాజకీయ ఒత్తిడితో బదిలీ చేసిన తర్వాత ఎంజీఎం పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైందని విమర్శించారు. ఎంజీఎం హాస్పిటల్ లోనే సరైన వైద్య సదుపాయాలు అందించలేని ప్రభుత్వం హాస్పటల్ ని నిర్వహించలేని వారు భవిష్యత్తులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా పేదలకి వైద్య సేవలు ఎలా అందిస్తారనే అనుమానాలు కలుగుతున్నాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎంజీఎం లో పరిస్థితులు చక్కదిద్దాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధారబోయిన సతీష్, ఎర్ర బొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## అభివృద్ధి పనులకు శంకస్థాపన

**వరంగల్ సిటీ అక్టోబర్ 27 ప్రభాతవార్త**



గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులను మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. బల్దియా పరిధి 12,13,22వ డివిజన్ దేశాయి పేటలో నెహ్రూ మెమోరియల్ స్కూల్ నుండి టౌన్ షిప్ సమీపంలో కాకతీయ కెనాల్ వరకు బల్దియా జనరల్ ఫండ్ నిధులు గణేష్ నగర్ అంతర్గత సి సి రోడ్డు పనులు, ఎం హెచ్ నగర్ లో సి బిట్ తో పాటు డివిజన్ లో దెబ్బతిన్న రోడ్డు నిర్మాణ పనులు, శ్రీనివాస్ కాలనీ లో నిర్మించ తలపెట్టిన యూ జీ డి, సి సి రోడ్డు పనులు, గణేష్ నగర్ లో అంతర్గత, ఇతర లేన్ పనులు,సి సి రోడ్డు పనులు, కొత్తవాడ ప్రాంతంలో అలంకృత బ్యూటీ పార్లర్ నుండి హాయ్ బ్యూటీ పార్లర్ వరకు, తోట మైదానం కౌసర్ చికెన్ సెంటర్ నుండి మనీ కర హోమ్ ఫుడ్ వరకు నిర్మించ తలపెట్టిన సిసి రోడ్లు డ్రైన్ (ఇరువైపుల) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కార్పొరేటర్లు కావేటి కవిత, సురేష్ జోషి, బస్వరాజు కుమార స్వామి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ రిపబ్లిక్ డే క్యాంపునకు కేయూఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 27 ప్రభాతవార్త :**




ఈనెల 31నుంచి నవంబర్ 9 మధ్య, గుజరాత్ రాష్ట్రం పఠాన్‌లోని, నార్త్ గుజరాత్ యూనివర్సిటీలో జరుగు ప్రీ రిపబ్లిక్ డే క్యాంపుకు, కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎంపికైనట్లు విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం వాలంటీర్‌లను అభినందించారు.

## స్కాలర్షిప్‌లు ప్రభుత్వ బిక్ష కాదు విద్యార్థుల హక్కు..

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 27 ప్రభాతవార్త :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని ఎబివిపి విద్యార్థులతో భారీ నిరసనతో కేయూ క్రాస్‌లో మానవ హారాన్ని నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్రకార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న గత 3సంవత్సరాలుగా విద్యార్థులకు చెల్లించవలసిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8500 కోట్ల విడుదల చేయక విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని, సకాలంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవటం వలన ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు కళాశాలలను మూసుకునే దుస్థితి దాపురించిందని, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వం విద్యాసంస్థలు కూడా విద్యార్థులకు సర్టిఫికెట్స్ జారీ చేయటం లేదని ఫలితంగా విద్యార్థులు ఉన్నత విద్య కొనసాగించటంలేదని , స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వ బిక్ష కాదని విద్యార్థుల హక్కు అని వెంటనే ప్రభుత్వం పెండింగ్లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, లేనిపక్షంలో ఎబివిపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థుల పక్షాన భారీ స్థాయి ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేయూ అధ్యక్షులు ఉబ్బటి హరికృష్ణ, అంబాల కిరణ్, నిమ్మల రాజేష్, జ్ఞానేశ్వర్, పనింద్ర, శివ, అభి, మెరుగు సాయికుమార్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



## కేయూ రెజ్లింగ్ జట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 27 ప్రభాతవార్త :**

హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 28న ఉదయం 8.30 గంటలకు కాకతీయ యూనివర్సిటీ రెజ్లింగ్ టీం సెలక్షన్" నిర్వహించారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులను "ఆల్ ఇండియా ఇంటర్వ్యర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్షిప్" కు కాకతీయ యూనివర్సిటీ తరఫున పంపడం జరుగుతుంని, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై వెంకయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు జిల్లాలో మంత్రి వాకాటి పర్యటన

**భూపాలపల్లి ,అక్టోబర్ 27, ప్రభాతవార్త**

రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి నేడు భూపాలపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. మత్స్యకారులకు ఉచిత చేపల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గణపురం చేప పిల్లలను వదలనున్నారు. జిల్లా పర్యటనలో భాగంగా మొదటగా రేగొండ మండలంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నారు. అనంతరం చేప పిల్లల పంపిణీ చేసి తిరిగి హైదరాబాదుకు బయలుదేరి వెళ్లనున్నారు.

## సురక్ష హాస్పిటల్ పేరుతో నిర్మించబడిన భవనాన్ని పూర్తిస్థాయిలో సీజ్ చేయాలి

**భూపాలపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ ను తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు వరంగల్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి ఎస్పీకే సాగర్ సోమవారం కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ సమీపంలో గల సురక్ష హాస్పిటల్ పై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద హాస్పిటల్ పేరుతో నిర్మించబడిన భవనంపై రాష్ట్ర న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వుల ద్వారా జారీ చేయబడిన ఉత్తర్వులపై మున్సిపల్ కమిషనర్ భూపాలపల్లి పూర్తిస్థాయిలో సీజ్ చేయకుండా నామ మాత్రముగా సీజ్ చేసి భవన యజమానులకు సహకరిస్తున్నారనీ ఆరోపించారు. అట్టి భవనమును యజమాని అద్దెకు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు మాకు సమాచారం వచ్చినదని, అట్టి భవనం పై పూర్తి స్థాయిలో చట్టాన్ని ఉల్లంఘించి తీసుకోబడిన అనుమతులను ఉలంగించి నిర్మించబడినదనీ, న్యాయస్థానం మున్సిపాలిటీ కమిషనర్ ను హైకోర్టు సెట్ బ్యాగ్స్ జరిగిన దగ్గర సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేయబడినదని జిల్లా కలెక్టర్ గారికి తెలియజేస్తూ గౌరవ జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి గారిని అట్టి బిల్డింగు పూర్తిస్థాయిలో సెట్ బాక్స్ మరియు తీసుకోబడిన అనుమాతలను ఉల్లంఘించి నిర్మించబడినదని, అట్టి భవనమును పూర్తిస్థాయిలో సెట్ బాగ్స్ మరియు డివియేషన్ జరిగిన కారణంగా పూర్తి బిల్డింగును సీల్ చేయాలని చేయాలని గౌరవ న్యాయస్థానం ఆదేశాలను గౌరవించాలని జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా నాయకులు మామిడి శ్రీకాంత్ గంధం రాకేష్ కళ్యాణ్ చరణ్ పాల్గొన్నారు



## స్కూల్ విద్యార్థులకు సైకిల్స్ అందించిన దాతలు

**వరంగల్ సిటి అక్టోబర్27 ప్రభాతవార్త**

ప్రభుత్వ బడిలో చదువు కునే విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడమే కాకుండా విద్యార్థులు చదువులో మరింత రాణించడానికి ఇలాంటి ప్రోత్సాహకాలు తోడ్పడతాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.సోమవారం మామునూర్ క్యాంప్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో వివిధ దాతల నుంచి సేకరించిన డబ్బుతో కొనుగోలు చేసిన సైకిల్స్ లను విద్యార్థుల కు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి బిడిఎల్ రిటైర్డ్ అసిస్టెంట్ ఇంజనీర్ కళ్ళెపు సురేందర్ హాజరై అద్భుతమైన, స్ఫూర్తిదాయకమైన ప్రసంగాన్ని పిల్లలకి అందించారు.పాఠశాలలో చదువుకున్నప్పటి పరిస్థితులు,వాటిని అధిగమించి ఎదిగిన తీరును,అతను సాధించిన నెషనల్ బ్యాడ్మింటన్ విజయాలను పిల్లలకు వివరించారు.జీవితంలో ఎదగడానికి పేదరికం అడ్డు కాదని చెప్పారు.తానెంతో దుర్భర పరిస్థితుల్లో ఉండి కూడా క్రీడల్లో రాణించి, కేంద్ర ప్రభుత్వ రక్షణ శాఖ ఆధ్వర్యంలో నడిచే బీడీఎల్ వంటి ఉన్నత శ్రేణి సంస్థలో పనిచేసి రిటైర్ అయిన తీరుని వివరించారు.ఈ కార్యక్రమంలో తోపుచర్ల రవీందర్,బోగవెల్లి రాజగోపాల్,బోగవెల్లి ప్రజ్ఞ,పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, ఇతర ఉపాధ్యాయులు గోవిందరావు, సంపత్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ బెన్షలోమ్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
వివిధ సమస్యలపై ప్రజలు అందించే వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బెన్షలోమ్ తెలిపారు. ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల



నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బెన్షలోమ్ మాట్లాడుతూ గ్రీవెన్స్ దరఖాస్తులలో ఎలాంటి పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజలు 71దరఖాస్తులు సమస్యలపై అందించారన్నారు. దరఖాస్తులను ఆయా శాఖలకు చెందిన అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ట్రైనింగ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తేజస్విని, ఆర్డిఓ గోపిరామ్, డిఆర్డిఓ వసంత, కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# కార్తీక సోమవారం భక్తుల ప్రత్యేకపూజలు

*బచ్చన్నపేట, అక్టోబరు 27 ప్రభాతవార్త :*
పవిత్ర కార్తిక మాసం సోమవారం పురస్కరించుకొని బచ్చన్నపేట మండలంలోని స్వయం భు సిద్దేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, మహిళలు దీపోత్సవం వెలుగులతో శోబిల్లాయి.... ఈ మాసంలో దీపోత్సవాలతో శైవక్షేత్రాలు దేదీప్యమానంగా వెలుగొందాయి. ఆలయాల్లో ఆకాశ దీపాలు, రుద్రాభిషేకాలు, బిల్వపత్రార్చనలు, పంచామృతాభిషేకాలు, మంగళహారతులను భక్తులు సమర్పిస్తున్నారు. ఉదయం, సాయంత్రాల్లో దీపోత్సవాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జిల్లాలోని అయ్యప్ప మందిరాల్లో మాలధారణ చేపట్టిన భక్తులు దీక్షను కొనసాగిస్తున్నారు. మకర సంక్రాంతి వరకు పూజలు, మండల దీక్షల సందడి కొనసాగనుంది.

**- ఆలయాల్లో వెలుగుల శోభ..:**

బచ్చన్నపేట మండలంలోని కోడవటూర్ స్వయంభూ సిద్దేశ్వర ఆలయంతో పాటుగా పలు గ్రామాల్లోని శివాలయాల్లో భక్తుల అభిషేక పూజలు, అర్చన పూజలు, ఉపవాస దీక్షలు దీపారాధనతో కొత్త శోభ సంతరించుకున్నాయి. కార్తిక పౌర్ణమిరోజు ప్రత్యేకంగా సత్యనారాయణ వ్రతాల పూజలు భక్తిశ్రద్ధలతో జరగనున్నాయి. కార్తీ కపవిత్ర మాసంలో తలపెట్టే కార్యాలు దైవకృపతో సిద్ధిస్తాయనేది భక్తులకు అపార నమ్మకం. ఈ భావనతో కొత్త లక్ష్యాలను ప్రారంభించడం అనవాయితీగా వస్తోంది. దీంతోపాటు మంచి ముహూర్తాల కారణంగా వివాహాది శుభాకార్యాలు, గృహప్రవేశాలు, వ్యాపారాల ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు, భూమి పూజలు సందడిగా జరగనున్నాయి. నెల రోజులు భక్తిశ్రద్ధలతో జరుపుకొనే కార్తిక పూజల్లో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొంటారు. తమ కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఇష్ట దైవాలను కోరుకుంటారు. వేకువజామున, సాయంత్ర వేళల్లో ఆలయాలకు వెళ్లి దీపారాధన చేయడంతో పాటు ఇళ్లల్లోని తులసీ కోటకు పందిరివేసి పూజలు నిర్వహిస్తారు. తమ భక్తిని చాటుకుంటూ మహిళలు ఒకరికొకరు పసుపు కుంకుమలు అందజేసుకుంటారు.



# బార్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా హరిప్రసాద్

**- హరిప్రసాద్‌ను ఘనంగా సత్కరించిన అసోసియేషన్ సభ్యులు**

*జనగామ టౌన్, అక్టోబరు 27 ప్రభాతవార్త :*
జనగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు దండెబోయిన హరిప్రసాద్‌ను బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. సోమవారం జనగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జనగామ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు



దండెబోయిన హరిప్రసాద్‌యాదవ్‌ను జనగామ బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలను పరిష్కరి ంచడానికి తన శాయశక్తులా కృషిచేస్తానని, ఎలాంటి పోరాటాలకైనా ముందుంటానని, తన ఎన్నికకు సహకరించిన వివిధ బార్ అసోసియేషన్ అధ్యక్షులందరికి కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఉపాధ్యక్షులు అశోక్, న్యాయవాదులు లక్ష్మణస్వామి, సుదీరంజన్, కోటశంకర్, గాజుల రవీందర్, మంచాల రవీందర్, ఉడుత ఉపేందర్‌యాదవ్, వజ్జులు, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన లావణ్య

*తరిగొప్పుల, అక్టోబరు 27 ప్రభాతవార్త :*
తరిగొప్పుల మండల నూతన ఎంపీడీవోగా బోజనపల్లి లావణ్య స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో ఇప్పటివరకు ఉన్న ఇంచార్జ్ ఎంపిడిఓ



దేవేందర్‌రెడ్డి నుండి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని, ప్రజాసమస్యలను త్వరిత గతిన పరిష్కరించే విధంగా పనిచేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సత్వరమే అందేలా కృషిచేస్తామన్నారు. కార్యాలయ సిబ్బంది ఈ సందర్భంగా నూతన ఎంపిడిఓ కి శుభాకాంక్షలు తెలిపారు.

# బదిలీలు సర్వసాధారణం..

*నర్మెట, అక్టోబరు 27 ప్రభాతవార్త :*
ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు పదవీ విరమణలు సర్వసాధారణమని బదిలీపై వెళుతున్న ఎంపీడీవో బోడపాటి అరవింద్ చౌదరి అన్నారు. బదిలీల ప్రక్రియలో భాగంగా హైదరాబాద్ వెళుతున్న ఆయనకు కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీఓగా వచ్చిన తనకు పదోన్నతి పొంది ఇక్కడే ఎంపీడీవోగా విధులు నిర్వహించడం సిబ్బంది సహకరించడం మర్చిపోలేని అనుభూతి అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన ఎంపీడీవో కావ్య శ్రీనివాస్, అరవింద్ చౌదరి పరస్పర అభినందనలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ మడిపల్లి ఐలయ్య, పిఆర్ఏఈ ప్రదీప్, ఏపీఓ రమాదేవి, సీనియర్ అసిస్టెంట్ రఘు, జూనియర్ అసిస్టెంట్ రవీందర్, సిబ్బంది టైపిస్ట్ రత్నాకర్ రెడ్డి, రమేష్, అనిల్, కార్యదర్శులు శ్రీధర్, వంశీ, సాంబయ్య, భవాని, సుజాత, కళ్యాణ, గణేష్, అనిల్ రెడ్డి, శ్రీకాంత్, పవన్, చలపతి, టిఏలు ఎఫ్ఏలు ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



# రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రంవద్దే పత్తి విక్రయించాలి

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్**

*జనగామ టౌన్, అక్టోబరు 27 ప్రభాతవార్త :*



పత్తి రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రం వద్దే పత్తి విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ సూచించారు. సోమవారం మార్కెట్ చైర్మన్ శివరాజ్‌యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకవచ్చిన కాపస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్‌బుక్ చేసుకొని దగ్గరలో ఉన్న సీసీఐ కొనుగోలు కేంద్రం వద్దనే తమ పత్తిని విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర రూ.8110 పొందాలని తెలిపారు. సీసీఐ నిబంధనలకు అనుకూలంగా తేమశాతంతో నాణ్యమైన పత్తిని తీసుకెళ్లి విక్రయించాలని, ముఖ్యంగా దళారులను నమ్మి తక్కువ ధరకు పత్తి అమ్మవద్దని రైతులకు తెలిపారు. సీసీఐ నిబంధనలకు అనుగుణంగా ఉన్న పత్తిని సీసీఐ కేంద్రంలో ఎవరైనా అవకతవకలు చేసినా, ఎవరైనా కావాలని రైతులను మోసం చేసినా సదరు కేంద్రంపై చట్టరిత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పత్తిరైతులకు ఎక్కడ ఇబ్బంది కలుగకుండా సీసీఐ కేంద్రాలలో మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందని, రైతులకు ఎక్కడైనా ఇబ్బంది జరిగితే నేరుగా మమ్మల్ని సంప్రదించాలన్నారు. అలాగే జనగామలో చిల్లరకాంటాలు అన్నికూడా మూసివేశామని, ఎవరైనా ఇంకా నిర్వహిస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ హెచ్చరించారు.

# నూతన ఎంపీడీవోగా కావ్య శ్రీనివాసన్

*నర్మెట, అక్టోబరు 27 ప్రభాతవార్త :*



నూతన ఎంపీడీవోగా కావ్య శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన బోడాపాటి అరవింద్ చౌదరి తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ హైదరాబాదుకు బదిలీ కావడంతో కావ్య శ్రీనివాసన్ నూతన ఎంపీడీవోగా నర్మెటకు వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

# ఎమ్మెల్యే కడియం చిత్రపటానికి పాలాభిషేకం

*రఘునాథపల్లి, అక్టోబరు 27 ప్రభాతవార్త :*
ఏళ్లతరబడి ప్రజలు ఎదురు చూస్తున్న రఘునాథపల్లి నుండి కంచనపల్లి మీదుగా రామన్నగూడెం వరకు డబుల్ రోడ్ కొరకు రూ.16.64కోట్ల నిధుల మంజూరుకు కృషి చేసిన స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా సోమవారం కంచనపల్లి గ్రామంలో వైఎస్ఆర్ విగ్రహంవద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులంతా కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రాపోలు రామ్మూర్తి ,మండల యువజన విభాగం నాయకుడు పృధ్వి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు లోనే రవీందర్, రంగోజు ఈశ్వరయ్య, మార్కెట్ డైరెక్టర్ పర్శ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పెండెం కట్టయ్య వర్ధంతి వేడుకలు

**-పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన నేత పెండెం కట్టయ్య**

**-పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి**

నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం చివరి శ్వాస వరకు అహర్నిశలు పోరాడిన నేత పెండెం కట్టయ్య అని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. స్వతంత్ర్య సమరయోధుడు కీర్తిశేషులు పెండెం కట్టయ్య 28వ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో కట్టయ్య విగ్రహం వద్ద పెండెం కట్టయ్య మనుమడు టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్‌తో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక



సందర్భాలల్లో కమ్యూనిస్టులతో ఎన్నో పోరాటాలు చేసి నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని చాటిన గొప్ప వ్యక్తి కట్టయ్య అని పార్టీ బలోపేతానికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఎన్నో సేవలను అందించారని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల సాంబయ్య, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాసి రవి, పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాంపెల్లి విజేందర్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కాట ప్రభాకర్, ముత్తినేని వెంకన్న, మాజీ సర్పంచ్ చిలువేరు రజినీభారతి, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, గద్ద జ్యోతి, బాణాల ప్రసన్న, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫీక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్సు సాంబయ్య, కాట రఘు, నాడెం నాగేశ్వర్లు, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, అప్పాల శ్రీకాంత్, కొప్పు అశోక్, శంకరబత్తుల శివ, మేరుగు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ,లంబాడీల మధ్య చిచ్చుపెడితే సహించేది లేదు

ఖానాపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ఆదివాసీ, లంబాడీల మధ్య చిచ్చుపెడితే సహించేది లేదని మండల లంబాడి జేఏసీ ముఖ్య సలహాదారులు జాటోత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖానాపురం లంబాడి, బంజారాలను ఎస్టీ నుంచి తొలగించాలంటూ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావ్, సోయం బాపూరావు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ లబ్ధి కోసం కుట్రలు చేస్తూ ఎస్టీ రిజర్వేషన్ తమకు చెందకుండా చేస్తున్నారని ఆయన విమర్శించారు. అన్నదమ్ముల్లల కలిసి ఉంటున్న



లంబాడీ, ఆదివాసుల మధ్య చిచ్చు పెడితే తెలంగాణ నుంచి తరిమికొడతామని హెచ్చరించారు.

# కుల సంఘాలకు సామాజిక లక్ష్యం ఉంది

**-పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్**

నెక్కొండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

కుల సంఘాల ఏర్పాటు కావడం వెనుక విస్తృతమైన సామాజిక లక్ష్యం ఉందని, అది అన్ని కుల సంఘాల నాయకులు గ్రహించాలని పెరిక (పురగిరి క్షత్రియ) కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గటిక విజయ్ కుమార్ అన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వారిలో సహజంగానే తక్కువ వారమనే ఆత్మన్యూనతా భావన ఉంటుందని, తమ రాత ఇంతే అనే నిర్లిప్త ధోరణి ఉంటుందని, అలాంటి వారిలో ఆత్మస్థయిర్యం నింపి ముందుకు నడిపించాల్సిన బాధ్యత కుల సంఘాలపై ఉందన్నారు. ఏ కులం కూడా మరో కులం కన్నా తక్కువా కాదు, ఎక్కువా కాదు, అంతా సమానమే అనే సమభావన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పెరిక కుల సంఘానికి కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన విజయ్ కుమార్‌ను అప్పలరావు పేట పెరిక కుల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విజయ్ కుమార్ మాట్లాడారు. ప్రతీ కులంలోని పేదలు, నిస్సహాయులను ఆ కులంలో ఎదిగిన వారు ఆదుకోగలిగితే, సమాజంలోని బలహీన వర్గాలన్నీ తప్పక వృద్ధిలోకి వస్తాయని స్పష్టం చేశారు. ఒక కులం మరో కులానికి పోటీ అనే భావనతో కాకుండా, ఒక కులం మరో కులానికి అండగా మారే వాతావరణం కల్పించాల్సిన బాధ్యత కూడా కుల సంఘాల నాయకులపై



ఉంటుందని చెప్పారు. ప్రతీ కులంలో సామాజిక స్పృహ కలిగిన వారు, తమ కులంలోని ఇతరులకు చేయూత అందివ్వాలని, అప్పుడు అన్ని కులాల్లోని అందరు నిస్సహాయులకు అవసరమైన సాయం అందుతుందని, తద్వారా సమసమాజ నిర్మాణం సాధ్యమని చెప్పారు. రాష్ట్ర పెరిక సంఘం తమ కులంలోని పేదలు, నిస్సహాయుల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని చెప్పారు. హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో 50 సంవత్సరాల నుంచి పెరిక హాస్టల్ నిర్వహిస్తున్నామని, ప్రతీ ఏటా వంద మంది పేద పిల్లలకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తూ వారి ఉన్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు. వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్ వచ్చి చదువుకోవడానికి బాలికలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వేలాది రూపాయల ప్రైవేటు హాస్టల్ ఖర్చులు భరించలేకపోతున్నారన్నారు. అందుకే త్వరలోనే ఎల్.బి. నగర్ లో పెరిక లేడీస్ హాస్టల్ కూడా ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. పెరిక కులస్తులు నడిపే హాస్టళ్లలో 5 శాతం సీట్లను ఇతర వెనుకబడిన తరగతుల పిల్లలకు కేటాయిస్తున్నామని వెల్లడించారు. పెళ్లిళ్ల, విదేశాలకు వెళ్లేందుకు తగిన ఆర్థిక సాయం అందిస్తున్నామని, ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయే వారిని సంక్షేమ సమితి ద్వారా ఆదుకుంటున్నామని వివరించారు. కులస్తుల్లో అవసరమైన వారికి సాయం అందిస్తూనే, ఇతర కులస్తులతో కలిసి సామాజిక పరివర్తన కోసం పని చేస్తున్నామని చెప్పారు. పూర్తిగా కులస్తుల చందాలతోనే కోకాపేటలో పెరిక ఆత్మగౌరవ భవనం నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. నెక్కొండ మండలం అప్పలరావు పేట గ్రామానికి చెందిన పెరిక సంఘం కూడా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నదని అభినందించారు. 30 లక్షల రూపాయల మూల నిధితో అవసరమైన వారికి ఆర్థిక చేయూత అందిస్తున్నారని, ఎవరైనా మరణిస్తే కుల సంఘం తరుపునే అంత్యక్రియలు చేస్తున్నారని, త్వరలోనే గ్రామంలో పెరిక భవన్ నిర్మించుకుని కార్యక్రమాలను విస్తరించుకోబోతున్నారని చెప్పారు. పెరిక కులస్తులు గ్రామంలోని మిగతా కులాలన్నింటినీ కలుపుకుని పోతూ, ప్రజాప్రతినిధులుగా ఎన్నిక అవుతున్నారని, గ్రామాభివృద్ధికి పాటు పడుతున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డె సురేష్, సంఘం నిర్వాహకులు వడ్డే వెంకటేశ్వర్లు, బరుపాటి రాజు, వడ్డే మనోహర్, ముత్తినేని వెంకన్న, బందు జనార్ధన్, ముత్తినేని రాజు, వడ్డే రమేశ్, తిప్పని రమేశ్, తిప్పని సుభాష్, దోడ సతీష్, మురహరిశెట్టి కరుణాకర్, ముత్తినేని వెంకన్న, నలిమెల రవి, ముత్తినేని రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## 28వ రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిని రాజశేఖర్

**-అభినందించిన డిసిపి, ఎసిపి**

నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం నర్సంపేట డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని సిటిజన్‌ఫంక్షన్ హాల్ లోరక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన డీసీపీ అంకిత్ కుమార్ 28 వ సారి రక్తదానం చేసిఏ.యస్.అర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ ను అభినందించారు. అనంతరం డిసిపి అంకిత్ కుమార్ మాట్లాడుతూ,మనం చేసే రక్తదానం వల్ల ప్రాణాపాయ స్థితి లో ఉన్న మరొకరికి ప్రాణదానం చేసినవారం అవుతామని అన్నారు. ఎలాంటి అపోహలు లేకుండా రక్తదానంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు నిండినవారు రక్తదానం చేయవచ్చున్నారు. అలాగే 5 వ సారి రక్తదానం చేసిన మెడికల్ షాప్ జాయింట్ సెక్రటరీ రవికాంత్‌ను డీసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి రవీందర్ రెడ్డి,టౌన్ సీఐ రఘుపతిరెడ్డి, యస్.ఐ అరుణ్ కుమార్ , మండలలా యస్. ఐ లు సి.ఐ లు పోలీసు లు మరియు రక్తదాతలు పాల్గొన్నారు.

## హలో విద్యార్థి చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త



హలో విద్యార్థి చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నర్సంపేట నియోజకవర్గం బిఆర్‌ఎస్వి డివిజన్ కన్వీనర్ సదిరం వినయ్, నర్సంపేట పట్టణ విద్యార్థి విభాగం దేవోజు హేమంత్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం ఈ నెల 29న నిర్వహించే చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నర్సంపేట నియోజకవర్గం లోని విద్యార్థులతో కలిసి విజయవంతం చేస్తామని పిలుపునిచ్చారు. పెండింగ్ లో ఉన్న ఫీజురీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో నెలకొన్నాయన్నారు. విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్ కాకపోవడం వల్ల పై చదువులకు వెళ్ళడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ పనులు చేసిన తమ మంత్రులకు బిల్లులు క్లియర్ చెసింది కానీ విద్యాసంస్థ యాజమాన్యం లకు మాత్రం ఫీజురీయింబర్స్మెంట్ బిల్లులు క్లియర్ చేయలేకపోయారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేసె వరకు బిఆర్ఎస్వీ తరుపున మా పోరాటం ఆగదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బానోతు ప్రవీణ్, బానోతు జీవన్,భూక్య ప్రశాంత్, మంకిడి సూర్యప్రకాష్,మంకిడి వికాస్, మంకిడి వెంకటేష్, హరీష్, సోలం శ్రీకాంత్, శివశంకర, మనోహర్ పాల్గొన్నారు.

## నెక్కొండ ఎంపడివోగా యాసం లావణ్య

నెక్కొండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త



నెక్కొండ ఎంపిడీవో యాసం లావణ్య సోమవారం పదవీబాధ్యతలు చేపట్టారు. ఇంచార్జి ఎంపిడీవోగా విధులు నిర్వహించిన సూపరిండెంట్ ప్రవీణ్‌కుమార్ బదిలీపై నర్సంపేటకు వెళ్లడంతో ఎంపిడివోగా లావణ్య బదిలీపై వచ్చినట్లు ఈ సందర్భంగా ఆమెను సిబ్బంది, పలువురు పుష్పగుచ్చాలతో అభినందించి స్వాగతం పలికారు.

జయశంకర్ వార్త

# సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోకి ప్రైవేట్ వ్యాపారస్తులను అనుమతించొద్దు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ఆంజనేయ అగ్రో ఇండస్ట్రీస్ కాటన్ మిల్లులో కొనుగోలు కేంద్రం ప్రారంభం**

చిట్యాల, అక్టోబర్ 27 ప్రభాతవార్త :

సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోకి ప్రైవేట్ వ్యాపారస్తులను అనుమతించొద్దని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో ని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ శివారులో ని శ్రీ ఆంజనేయ అగ్రో ఇండస్ట్రీస్ కాటన్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ సిసిఐ కొనుగోలు కేంద్రాలలో ప్రైవేటు వ్యాపారస్తులు చొరబడి రైతులను దోపిడీ చేస్తున్నట్లు ఆరోపించారు. రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని



సూచించారు. రైతులు ఉత్పత్తి చేసిన పత్తి పంటలను నేరుగా సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు పొందాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనల మేరకు తేమశాతం తక్కువగా ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పత్తి విక్రయించే రైతులు ముందుగా కపాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవడానికి క్యూఆర్ కోడ్ వాడి విక్రయించే తేదీల ను తెలుసుకోవాలని అన్నారు. మొబైల్ నెంబర్, ఆధార్ అనుసంధానంతో కూడిన బ్యాంక్ అకౌంట్ ను ఇవ్వాలని సూచించారు. రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, భూపాలపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ మస్మధుల్లా షరీఫ్, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, నాయకులు చిలుకల రాజ కొమురయ్య, ఇండస్ట్రీ ఓనర్స్ ఆకుల రాజయ్య, బాలు చందర్, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, నాయకులు పర్లపల్లి కుమార్, చింతల సుమన్, మాజీ ఎంపీటీసీ దెబ్బేట అనిల్, సిసిఐ అధికారులు , రైతులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ

టేకుమట్ల అక్టోబర్ 27 ప్రభాతవార్త:



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు ఇంద్ర పార్క్ వద్ద ఏర్పాటుచేసిన ధర్నాను విజయవంతం చేయాలని. జయశంకర్ భూపాలపల్లి జిల్లా బహుజన సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నవంబర్ 1 న ఇంద్ర పార్క్ వద్ద బీసీలకు 42శాతం రిజర్వేషన్ చట్టసభలో కల్పించాలని వాల్పోస్టర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బీసీల సమస్యల తీర్పుటకై ఢిల్లీ బోర్డ్ క్లబ్ లో 49 రోజులు ధర్నా చేసి దేశంలోని బీసీలను ఏకం చేసి 27శాతం రిజర్వేషు సాధించుటలో కాన్షిరాం పాత్ర ఎంతో ఉందన్నారు. బీసీల కొరకు పుట్టిన ఏకైక వ్యక్తి కాన్షిరాం అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంటులో 36 మంది ఎంపీలతో మద్దతు తెలిపిన పార్టీ బహుజన సమాజ పార్టీని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఈసీ మెంబర్ సంగీ రవి, జిల్లా ఇన్చార్జి బచ్చల రామస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి ఉయ్యాల భారత్, సంఘీ రవి వర్మ, జీడి రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన దొంతుల శ్రీనివాస్

టేకుమట్ల అక్టోబర్ 27 ప్రభాతవార్త:



ఇటీవల కుందన పెల్లి గ్రామంలో చిట్ల లచ్చమ్మ, గుండ సావిత్రమ్మ కుటుంబాలను సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాతృ శ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి ఎల్లవేళలా మాతృశ్రీ ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, అంకూషాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లం ఓదెలు,మాజీ ఎంపీటీసీ పోలుదాసరి రాజేశం, నాయకులు పురుషోత్తం శంకర్, అరికొండ రాజయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు అరికొండ క్రాంతి, మాడుగుల ప్రకాష్, అబ్బో అశోక్, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు పార్నంది రాజు, మాడుగుల దిలీప్, చింతల చందు, అరికొండ రమేష్, రేణిగుంట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి ఎంపీడీవో గా తరుణి ప్రసాద్ పదవి బాధ్యతలు

భూపాలపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



భూపాల్ పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా తరుణి ప్రసాద్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. భూపాలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం తరుణి ప్రసాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టగా కార్యాలయ సిబ్బంది ఉద్యోగులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## వైద్య సేవలు మెరుగుపరచాలి

**పారిశుద్ధ్య పనులపై అసంతృప్తి**

**సేవలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే**

భూపాలపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



పేద ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన వంద పడకల హాస్పిటల్ లో సేవలు అందడం లేదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వంద పడకల హాస్పిటల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా టాయిలెట్ స్ పారిశుద్ధ పనులు సరిగా లేవని గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వంద పడకల హాస్పిటల్ లో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదని ఆరోపించారు. సిటీ స్కాన్ ఏర్పాటు చేసినప్పటికీ పనిచేయడం లేదని కనీసం రోగులకు అవసరమైన టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉన్నాయని అన్నారు. హాస్పిటల్ ఆవరణలో పారిశుధ్య పనులు లోపించడం మూలంగా వచ్చే రోగులకు మరిన్ని రోగాలు తెచ్చే విధంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, మంత్రి శ్రీధర్ బాబు చొరవ తీసుకొని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, సెగ్గం సిద్ధు, బిటి చారి ప్రజలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ప్రసాద్**

చిట్యాల, అక్టోబర్ 27 ప్రభాతవార్త:



మాదక ద్రవ్యాల నిర్మూల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మిషన్ పరివర్తన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి ఆదేశాల మేరకు మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో మిషన్ పరివర్తన్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మార్కద్రవ్యాల వినియోగం, వాటి ప్రభావం, యువతపై మారక ద్రవ్యాల ప్రభావం లాంటి అంశాలను వివరించారు. మారకద్రవ్యాలకు సంబంధించిన టోల్ ఫ్రీ నంబర్లకు 100,14446,1908 సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే బాలల హక్కులు, సమస్యలు, చట్టాలపై చైల్డ్ హెల్ప్ లైన్ , జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఇన్చార్జి కోఆర్డినేటర్ లు మమత ,అనూష లు వివరించారు. బేటి బచావో, బేటి పడావో, బాలల హక్కులు, రక్షణ చట్టాలు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలపై మిషన్ వాత్సల్య స్కీం తదితర అంశాల గురించి సూపర్వైజర్ లు జయప్రద, సరోజ న లు వివరించారు. అనంతరం అంగన్ వాడి టీచర్లు, విద్యార్థులు, మహిళల చేత ప్రతిజ్ఞ చేయించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, అంగ న్ వాడి టీచర్లు రమణమ్మ, అనిత, త్రివేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

భూపాలపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త

భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే నిర్వహించారు. ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారుల నుండి మొత్తం 10 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి



దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలి. చట్టబద్ధ పరిష్కారం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుంది. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత దగ్గరగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. అలాగే ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

# పారదర్శకంగా సాగిన మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మద్యం దుకాణాల టెండర్‌ల ప్రక్రియ స్థానిక ఏ.బి ఫంక్షన్ హాల్లో సోమవారం పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 61దుకాణాలు ఉన్నాయని సెప్టెంబర్ 26న టెండర్ నోటిఫికేషన్, ధరఖాస్తుల స్వీకరణ మొదలుపెట్టి ఈ నెల 23వరకు ధరఖాస్తులు స్వీకరించామన్నారు. మొత్తం 1800ధరఖాస్తులు వచ్చాయని డిసెంబర్ 1నుండి నూతన లైసెన్స్‌లతో మద్యం దుకాణాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలని షాపులకు సంబందించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధనపు రెవెన్యూ కలెక్టర్ కె.అనిల్‌కుమార్, జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్‌కుమార్, ఎక్సైజ్ సీఐలు చిరంజీవి, నాగేశ్వర్‌రావు, బిక్షపతి, అశోక్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి పిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జెడ్పి సీఈవో పురుషోత్తం, ఆర్డివో కృష్ణవేణిలు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజాల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కేసముద్రం గ్రామానికి చెందిన పొదిల వెంకట్‌రెడ్డి వృద్దాప్యంలో ఉన్న తనను తన కుమారులు పట్టించుకోకుండా తన భూమిని సాగుచేసుకుంటూ కాజేయాలని చూస్తున్నారని వారి నుండి తనకు రక్షణ కల్పించి ఆదుకోవాలని కోరారు. మరిపెడ మండలం ఎడ్జెర్ల పరిధిలోని గుర్రప్పతండాకు చెందిన తిరుపతి తాను వికలాంగుడని తనకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించాలని కోరారు. గార్ల మండలం పెద్దకిష్టాపురంకు చెందిన కొత్త రమేష్ తాను పుట్టుకతోనే అందుడినని, వైద్యశాఖ వారు 2010లో ఇచ్చిన సదరం సర్టిఫికెట్‌లో వైకల్యశాతం 75శాతంగా ఉందని ప్రస్తుతం నా కంటిచూపు పూర్తిగా దెబ్బతిన్నదని నా వైకల్యశాతాన్ని పెంచి సదరం సర్టిఫికెట్ ఇప్పించాలని కోరారు. మొత్తంగా 104 ధరఖాస్తులు రాగా పరిష్కారానికై ఆయా శాఖల అధికారులకు అందజేసినట్లు తెలిపారు.

## ప్లాస్టిక్‌ను నిషేదించాలి

**-మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్**

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్27,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేదించాలని మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుందని, రాబోయే భవిష్యత్ తరాల వారు ప్లాస్టిక్ భూతానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేదించిన 120మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను నిషేదించి జూట్ బ్యాగులను వినియోగించాలన్నారు. నిబందనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే జరిమానాలు విదించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి, వ్యాపారులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా సుజన్‌బాబు

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్27,ప్రభాతవార్త:



మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి గ్రేడ్-1 గా వి.సుజన్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సుజన్ బాబు మంచిర్యాల జిల్లా లక్షయిపేటలో విధులు నిర్వహిస్తూ బదిలీపై మహబూబాబాద్‌కు వచ్చారు.

## టీబి రహిత జిల్లాకు కృషి చేయాలి

**-డియంహెచ్‌వో రవిరాథోడ్**

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్27,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాను టీబి రహిత జిల్లాగా తీర్చిదిద్దుటకై అందరు కలసి పనిచేయాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ తెలిపారు. సోమవారం ముందస్తు టీబి నిర్ధారణ పరీక్షల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ టీబి మందులు వాడుతున్న కుటుంబ సభ్యులకు ఇగ్రా పరీక్ష చేయడం ద్వారా ముందస్తు టీబిని గుర్తించి ఇన్‌ఫెక్షన్ ఉన్న వారికి మందులు అందించాలని తద్వారా టీబిని తొందరగా అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి ప్రొగ్రాం అధికారి డాక్టర్ విజయ్‌కుమార్, ల్యాబ్ టెక్నీషియన్‌లు, నర్సింగ్ ఆఫీసర్‌లు, టీబీ వ్యాది ముఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కుట్టుమిషన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ అందజేత

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్27,ప్రభాతవార్త:

ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ, బ్యూటిషన్‌పై శిక్షణ పొందిన మహిళలకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రథమ్ కమ్యూనిటి హెడ్ సంతోష్‌కుమార్ పకల్వార్ చేతుల మీదుగా సోమవారం సర్టిఫికెట్లు అందజేసినట్లు జిల్లా కోఆర్డినేటర్ స్రవంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల్లో నేర్చుకోవాలనే ఆకాంక్ష ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడే వారికి ప్రథమ్ సంస్థ ద్వారా నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ తరహా శిక్షణ శిభిరాలు నిర్వహిస్తూనే ఉంటామని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె ఆకాంక్షించారు. ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులతో పాటు శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## మాజీ దళనేత అశోక్‌కు మాతృవియోగం

**-పరామర్శించిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సుమన్‌రెడ్డి**

బయ్యారం,అక్టోబర్27,ప్రభాతవార్త:



మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి పార్టీ మాజీ దళనేత, రాష్ట్ర కార్యదర్శి కుర్సం అశోక్ మాతృమూర్తి సోమక్క(89) సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. మరణవార్త తెలుసుకున్న బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్‌రెడ్డి ఇతర సభ్యులు సోమక్క పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. మృతురాలికి ముగ్గురు కుమారులు, కూతుర్లు సీతారాములు, ఎర్రయ్య, ఎర్రమ్మలు ఉన్నారు. మండంలోని పలువురు రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో ప్రెస్‌క్లబ్ సభ్యులు సంపత్ యాదవ్, నాయిని ఇంద్రారెడ్డి, వెంకట్రాం, స్వామి ఇతర సభ్యులు ఉన్నారు.

## బయ్యారంలో హనుమాన్ మాలధారణ స్వీకరించిన భక్తులు

బయ్యారం,అక్టోబర్27,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని కోదండరామాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనా చార్యులు ఆధ్వర్యంలో మండలంలోని హనుమాన్ భక్తులు స్వామివారి మాలాధారణ సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకులు సుదర్చనా చార్యులు మాట్లాడుతూ హనుమాన్ దీక్ష చేపట్టడంతో పల్లెల్లో ఆద్మాత్మికత వెల్లివిరుస్తుందన్నారు. ఆంజనేయస్వామిపై భక్తితో భక్తులు పెద్ద సంఖ్యలో దీక్ష స్వీకరించారు. వీలును బట్టి భక్తులు మండలకాలం 42రోజులు, అర్ధ మండలకాలం 21రోజులు, పావు మండలకాలం 11రోజులు ఇలా మాల ధరిస్తారు.

**-ఆరోగ్యానికి ఎంతో మేలు:ధరావత్ నాగు**

హనుమాన్ దీక్ష ఆద్యాత్మిక భావాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ధరవాత్ నాగు తెలిపారు. చన్నీటి స్నానంతో రోగాలు దరిచేరవని, చెప్పులు లేకుండా నడువడంతో రక్తప్రసరణ మెరుగవుతుందని, ఏకభుక్తంతో శరీర ఆకృతి మారిపోయి సాత్విక ఆహారంతో రోగాలకు దూరంగా ఉండవచ్చన్నారు. నేలపై నిద్రించడంతో వెన్నునొప్పు రాదనాన్రు. నుదుటిపై చందనం ధరించడం ద్వారా నుదిటి మద్యభాగంలో అతి సున్నితమైన నరాలకు చల్లదనాన్ని ఇస్తుందని గురుస్వామి బానోత్ నరేష్ అన్నారు.

## బయ్యారం ఎంపిడివోగా దీపిక

బయ్యారం,అక్టోబర్27,ప్రభాతవార్త:



మండలంలో గతంలో ఎంపిడివోగా పనిచేసిన విజయలక్ష్మి ఖమ్మం జిల్లాకు బదిలీపై వెళ్లడంతో ఆ స్థానంలో ఎర్రబోలు దీపిక బయ్యారం మండల ఎంపిడివోగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్రంలో 682ర్యాంకు సాదించి ఎంపిడివోగా ఉద్యోగ నియామకం పొందారు. ఇటీవల శిక్షణ పూర్తిచేసుకొని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఉత్తర్వుల మేరకు బయ్యారం ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కాటారం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మన పల్లె మన కుటుంబం అనే నినాదంతో ఎర్రగుంటపల్లిలో నివాసం



ఉంటున్న మేకల సమ్మయ్య కుమారుడు మేకల అశక్షక్ అనారోగ్య కారణంతో మృతి చెందాడు. అతని కుటుంబానికి ఎర్రగుంటపల్లిలోని ప్రజలు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గౌరోజు రోషయ్య, పెద్ద రామన్న, చిన్నా రామన్న, గౌరోజు శ్రీనివాస్, రామిళ్ళ కిరణ్, ఊరగొండ దేవయ్య, లింగయ్య, గోనె రవి, వెంకటస్వామి, కొట్టె లక్ష్మణ్, గాడిపెల్లి రవి, మానెం రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయంలో కార్తీక సందడి...

**-కార్తీక మొదటి సోమవారం కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం**

**-స్వామివారి దర్శనానికి క్యూ కట్టిన భక్తులు....**

**-ఉసిరి చెట్టు వద్ద సామూహిక దీపాలు వెలిగించిన మహిళ భక్తులు**

మహదేవపూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సోమవారం ఆలయంలో కార్తీక సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు త్రివేణి సంగమ తీరంలో పుణ్య స్నానాలు ఆచరించారు. గోదావరి మాతకు కార్తీక దీపాలని వదిలారు.



సైకత లింగాలని తయారుచేసి పూజలు చేశారు. కార్తీక మొదటి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి ఆవు పాలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు శుభానందదేవి సరస్వతి



అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఉసిరి చెట్టు వద్ద ప్రదక్షిణలు చేసి సామూహిక దీపాలు వెలిగించారు. దైవ దర్శనానికి వచ్చిన భక్తులకు హైదరాబాద్ కు చెందిన భక్తుడు పాలు వితరణ చేశారు. త్రివేణీతీరం ఆలయ పరిసరాల్లో భక్తుల సందడితో కోలాహలంగా కనిపించింది. సాయంత్రం ఆలయంలో సహస్ర దీపాలంకరణ నిర్వహి ంచారు. దీపాలంకరణలో పాల్గొన్న మహిళ భక్తులకు కార్యనిర్వహణ అధి కారి పసుపు, కుంకుమ, అమ్మవారి గాజులు వితరణ చేశారు. భక్తులకు ఎలా ంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో ఎస్.మహేష్ మంచి నీటి తది తర సదుపాయాలు ఏర్పాటు చేశారు. అభిషేకం, ప్రసాదాల ద్వారా ఆలయానికి రూ.3,22,000/-లు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## రాయితీపై వ్యవసాయ పనిముట్లకు ధరఖాస్తులు

చిన్నగూడూరు,అక్టోబర్27,ప్రభాతవార్త:

చిన్నగూడూరు మండలంలోని రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో బ్యాటరీ పంపులు 61, పవర్ స్ప్రియర్ 3, సీడ్ డ్రిల్ 1, కల్టివేటర్లు 5, బ్రెష్ కట్టర్ 2, పవర్‌టిల్లర్ 1, స్ట్రా బెల్లర్ 1 ఇట్టి వ్యవసాయ పనిముట్లను ఎస్సి,ఎస్టిలకు 50శాతం, ఇతరులకు 40శాతం రాయితీపై ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు ఈ నెల 31లోగా ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**కళ్యాణలక్ష్మి,షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ**

నెల్లికుదురు,అక్టోబర్ 27, ప్రభాతవార్త

తెలంగాణలో సబ్బండ వర్గాల పేదప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే డా.మురళీనాయక్ అన్నారు.సోమవారం మండల



కేంద్రంలోని రైతు వేదికలో బిసి లబ్దిదారులు 18,ఎస్టీ లబ్దిదారులు 11,ఎస్సీ లబ్దిదారులు 4,షాదీ ముభార లబ్దిదారులు 1కి ఎమ్మెల్యే చేతుల మీదుగా సోమవారం కళ్యాణలక్ష్మి,షాదీ ముభారక్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ నరేష్,ఎంపిడిఓ పద్మ,వివిధ గ్రామాల కళ్యాణలక్ష్మి,షాదీ ముభారక్ లబ్దిదారులు,జల్లా,మండల,స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు..

మల్హర్‌రావు, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మల్హర్‌రావు మండలంలోని కుంభంపల్లి, గట్టుపల్లి, వల్లెంకుంట గ్రామాల్లోని పంట పొలాలను సోమవారం మండల వ్యవసాయ శాఖ అధి కారిణీ బి.శ్రీజ పరిశీలించారు. ఈ



సందర్భంగా రైతులతో మాట్లాడారు. కూర గాయలు సేంద్రీయంగా పండించాలని అప్పుడే నేల సారవంతంతో పాటు ఆరోగ్యం బాగుంటుందని తెలియజేశారు. వరి పొలాల్లో సస్యరక్షణ చర్యలను రైతలకు వివరించారు. పత్తి రైతులకు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుంటేనే పత్తి అమ్ముకోవడానికి వీలుంటుందని తెలియజేశారు. రైతులకి ఎలాంటి సందేహాలు ఉన్న వారి వారి క్లస్టర్ ఏఈఓలను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ అనూష, రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బంది విధులలో పారదర్శకంగా పనిచేయాలి..

**-నూతన ఎంపీడీఓ క్రాంతి కుమార్**

**-ఎంపిడిఓ క్రాంతి కుమార్‌కు ఘన సన్మానం**

మల్హర్‌రావు, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మల్హర్‌రావు మండల నూతన ఎంపీడీఓగా క్రాంతి కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ క్రాంతి కుమార్ ను సూపరింటెండెంట్ శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడారు. పంచాయతీ సిబ్బంది విధులలో పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దామని సూచించారు.ఈ కార్యక్రమంలో తాడిచర్ల పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, భాస్కర్, సూపరింటెండెంట్ శ్రీరామ్మూర్తి, ఎంపీఓ విక్రమ్, ఆయా గ్రామాల కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఎంపీడీవో గా అంజలి బాధ్యతలు స్వీకరణ

నర్సింహులపేట అక్టోబర్27 ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం నూతన ఎంపీడీవో గా ఏలూరి అంజలి సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. గ్రూప్ వన్ లో ఎంపికై వారం రోజులపాటు ట్రైనింగ్ పూర్తి చేసిన అనంతరం ప్రభుత్వం పోస్టింగ్ ను నర్సింహులపేట కు ఆమెను నియమించింది.కార్యాలయంలోని అధికారులు,సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ప్రజల సంక్షేమం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి చేపడతానని ఆమె తెలిపారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా తోటి మిత్రులు

ఇనుగుర్తి అక్టోబర్ 27 ప్రభాతవార్త

తోటి స్నేహితుడు గడ్డి మందు సేవించి మృతి చెందగా వారి కుటుంబానికి అండగా నిలిచిన సందర్భం మండలంలో చోటుచేసుకుంది మండల కేంద్రానికి చెందిన ఆలకుంట్ల రాజు ఇటీవల గడ్డి మందు తాగి ఆత్మహత్య



చేసుకోగా అతనితో చదువుకున్న పదవ తరగతి 2014 బ్యాచ్ మిత్రులు సోమవారం అతని దశదిన కర్మ కు హాజరై రాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని 11 వేల రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబానికి అందజేశారు కార్యక్రమంలో షేక్ యాకుబ్ పాషా,జాటోత్ సంతోష్, ఆవుల రవిచంద్ర,గుండ్రపల్లి సాయికుమార్,గుండ్లపల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను కలసిన ఎంపీటీసీ ఆశావాహురాలు

నెల్లికుదురు,ఇక్టోబర్ 27,ప్రభాతవా

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపిటిసి ఆశావహురాలు హెచ్ అలివేలు సోమవారం నెల్లికుదురుకు విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా అలివేలు మాట్లాడుతూ..మానుకోట ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే మురళి నాయక్ నాయకత్వంలో పనిచేసేందుకు ముందుకు వస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే,ప్రజలు, నాయకులు అవకాశం కల్పిస్తే జీవితాంతం ప్రజా సేవలోనే పునరాంకి తమవుతానని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# శివాలయంలో కార్తీక సోమవార పూజలు

*గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

స్థానిక సనాతన శివాలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. పవిత్ర కార్తీకమాసంలో వచ్చిన తొలి సోమవారం సందర్భంగా భక్తులు ఆరోజు తెల్లవారుజాము నుండే ఆలయానికి పోటెత్తారు. సాధారణంగా ఎప్పుడైనా శివునికి ప్రీతిపాత్రమైన సోమవారం శివాలయాల్లో భక్తుల రద్దీ



ఎక్కువగా ఉంటుంది. ఇక హరిహరాదులకు ప్రియమైన కార్తీకమాసంలో వచ్చే సోమవారాలకు భక్తులు మరింత ప్రాధాన్యతనిస్తారు. ఇందులో భాగంగానే తొలిసోమవారం భక్తులు ఆరోజు తెల్లవారుజాము నుండే శివాలయానికి చేరుకొని పూజలు జరిపారు. ఆలయ అర్చకులు శివలింగానికి అభిషేకాలు, పంచనాద హారతులు ఇచ్చారు. ఆరోజు ఉదయం నుండి రాత్రి వరకు శివపార్వతులను దర్శించుకున్న భక్తులు పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి సమయంలో యదావిధిగా ధ్వజస్థంభంపై ఆకాశదీపాన్ని భక్తులు ఆవిష్కరించారు. గూడూరుకు చెందిన దారం శ్రీనివాస్, శ్రీలత దంపతులు శివాలయానికి రూ.10వేల విలువగల వెండి పళ్లెం, హారితి కుందులు, కుంకుమ భరిణ అందజేసారు. వీరికి ఆలయ కమిటీ ప్రతినిధి గాదె సాగర్, దుర్గాల సోమశేఖర్ ధన్యవాదాలు తెలిపారు.

# ఐటిడిఎ ముట్టడికి తరలిరావాలి

*గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

నవంబర్ 3న ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జరపతలపెట్టిన ఏటూరునాగారం ఐటిడిఎ ముట్టడి కార్యక్రమానికి ఆదివాసీలు పెద్దెత్తున తరలిరావాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సోలం



సాగర్, అధ్యక్షుడు తాటి సుధాకర్ కోరారు. మండలంలోని తీగలవేణి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలన్న డిమాండ్ చేపడుతున్న ఐటిడిఎ ముట్టడికి ప్రతి ఆదివాసీ బిడ్డ తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా కొమురంభీం ఎఎస్పి జెండా ఎగురవేసి కొమురంభీంకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎఎస్పి ప్రతినిధులు పూనెం జనార్ధన్, సోలం రవి, పొనుక సురేందర్, సోలం సారయ్య, సాంబయ్య, సతీష్, సుభద్ర, పొనక మధు, వెంకటలక్ష్మి పాల్గొన్నారు

# బొల్లెపెల్లిలో అంగడి ప్రారంభం

*గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో ఇక నుండి కూరగాయల అంగడి కొనసాగనుంది. ఈ గ్రామంలో ప్రతి సోమవారం అక్కడి బస్టాండ్ సెంటర్‌లో కూరగాయల అంగడి నిర్వహించేందుకు గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్ణయించినట్లు గ్రామానికి చెందిన కృష్ణనాయక్ తెలిపారు. ప్రతి సోమవారం పలు ప్రాంతాల నుండి వచ్చే వ్యాపారులు వివిధ రకాల కూరగాయలను విక్రయిస్తారని, అంగడిని అభివృద్ధి చేసుకోవడానికి గ్రామ ప్రజలు సహకరించాలని కృష్ణానాయక్ కోరారు.



# హనుమాన్ టెంపుల్‌కు ఫ్యాన్ బహుకరణ

*గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*



గూడూరులోని హనుమాన్ దేవాలయానికి స్థానిక ఎలక్ట్రికల్ వ్యాపారి పేరాల రాము ఒక సీలింగ్ ఫ్యాన్‌ను బహుకరించారు. ఈమేరకు సోమవారం ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహించిన రాము కొత్త సీలింగ్ ఫ్యాన్‌ను పూజారి ఆషిష్‌పాండేకు అందజేసారు.

# హార్వెస్టర్ల వినియోగంలో నిబంధనలు పాటించాలి

*గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

వానాకాలం వరిపంటలు కోతకు సిద్ధమవుతున్న తరుణంలో హార్వెస్టర్ల వినియోగం విషయంలో నిర్వాహకులు తగిన జాగ్రత్తలు, పలు నియమాలు



విధిగా పాటించాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు సూచించారు. గూడూరు రైతువేదికలో సోమవారం హార్వెస్టర్ల నిర్వాహకులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వరి పూర్తిగా కోతకు వచ్చిన తర్వాత మాత్రమే హార్వెస్టర్లు ఉపయోగించాలన్నారు. నిర్దేశిత ఆర్‌పిఎం ఉన్నప్పుడు మాత్రమే కోతకు సిద్ధం కావాలన్నారు. ఆ సమయంలో తాలు లేకుండా చూడాలన్నారు. ఇక ధాన్యం కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాల్లో ఏర్పాటు చేయవద్దని, కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. వర్షాలు కురిసినా ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కొనుగోలు సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పట్టా పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతు నుండి ధాన్యం ఖరీదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ నాగభవాని, ఎఓ అబ్దుల్ మాలిక్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలు దక్కించుకున్నది వీరే

*గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గూడూరు, కేసముద్రం, ఇనుగుర్తి, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన 12 మద్యం దుకాణాలను లక్కీ డ్రాలో దక్కించుకున్న ధరఖాస్తుదారుల వివరాలను ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ఈ 12 మద్యం దుకాణాలకు నూతన ఎక్సైజ్ సంవత్సరంలో లైసెన్సులు పొందేందుకు గాను 364 మంది ధరఖాస్తులు సమర్పించారు. కాగా జిల్లా వ్యాప్తంగా మద్యం దుకాణాల కేటాయింపుకు కొరకు సోమవారం నిర్వహించిన డ్రాలో గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని దుకాణాలు దక్కించుకున్న వారి వివరాలను సిఐ వెల్లడించారు. గూడూరులోని ఒకటవ దుకాణం సరసనపల్లికి చెందిన ఈక రాజేశ్వర్, రెండవ దుకాణం దొరవారివేంపల్లికి చెందిన కుంజ రాకేష్, మూడవ దుకాణం గంగారంకు చెందిన జెజ్జరి కిరణ్‌లు దక్కించుకోగా మండలంలోని గుండెంగ దుకాణం తొర్రూరుకు చెందిన కాగు శ్రీలతకు దక్కింది. కేసముద్రంలోని 1,2 వ షాపులు అదే పట్టణానికి చెందిన కర్నం కుమార్, గుతువ రమేష్‌లు దక్కించుకోగా 3వ షాపు అప్పలరావుపేటకు చెందిన మద్ది రవీందర్, నాల్గవ షాపు నెల్లికుదురుకు చెందిన బండు రమేష్‌కు దక్కింది. ఇనుగుర్తి దుకాణాన్ని కేసముద్రంకు చెందిన మేరుగు ఉపేందర్ దక్కించుకున్నారు. ఇక కొత్తగూడలోని 1, 2 మద్యం దుకాణాలను అదే మండలంలోని వేలుబెల్లి గ్రామానికి చెందిన చాట్ల నాగార్జున, సాదిరెడ్డిపెల్లి గ్రామానికి చెందిన ఈక వీరస్వామి దక్కించుకున్నారు. గంగారంకు చెందిన మద్యం దుకాణాన్ని అదే మండలంలోని తిరుమలగండికి చెందిన ఈసం సారయ్యకు కేటాయింపు జరిగిందని సిఐ తెలిపారు.

# నిబంధనలు అతిక్రమించి ఆసుపత్రి నిర్మించొద్దు

*కొత్తగూడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

నిబంధనలను అతిక్రమించి 30 పడకల ఆసుపత్రిని నిర్మించొద్దని తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు ఈక విజయ్ కుమార్ అన్నారు. సోమవారం కొత్తగూడలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగూడ కు మంజూరు చేసిన 30పడకల ఆసుపత్రిని హెచ్ డబ్ల్యు ఓ నిబంధన ల ప్రకారం జనావాసాల్లో, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్ పరిసర ప్రాంతాల్లో నిర్మాణం చేయకుండా ప్రత్యేక ప్రాంతం లో నిర్మాణం చేయాలని అన్నారు. నిబంధనలు పట్టించుకోకుండా మండల



అధికారులు ప్రజల ఆరోగ్యంతో చలగాటం ఆడే విధంగా చర్యలు చేపట్టారని, ఆసుపత్రికీ వచ్చే రోగుల బారినుండి ఆయా ప్రాంతాలలో సంచరించే జనాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అధికారులే ఆ ఆలోచన చేయకుండా ఆసుపత్రిని హెచ్ డబ్ల్యు ఓ నిబంధనలకు విరుద్ధంగా అంగడి గ్రౌండ్ లో నిర్మాణం చేయడం కోసం శంకుస్థాపన చేశారని అన్నారు. మంత్రి సీతక్క కు తప్పుడు సమాచారం ఇచ్చి మండల అధికారులు ఇష్టా రాజ్యాంగా వ్యవహరించారని, ఇక్కడ ఆసుపత్రి నిర్మాణం చేస్తే ఇక్కడ నివాసం ఉంటున్న విద్యార్థి నీ, విద్యార్థులు,అధికారులు ఆసుపత్రి కి వచ్చే రోగులతో తీవ్రమైన ఇబ్బందులను ఎదురుకుంటారని, ఆసుపత్రిని వేరే చోటకు మార్పు చేసి నిర్మాణం చేపట్టాలని అన్నారు. రమేష్, కుంజ సతీష్, వజ్జ జయందర్, ప్రదీప్ , సంతోష్ లు పాల్గొన్నారు.

# ఉన్నతపాఠశాలను సందర్శించిన ఎమ్మీఓ

*గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త*

గూడూరు బాలుర ఉన్నత పాఠశాలను ఎమ్మీఓ రవికుమార్ సోమవారం సందర్శించారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న పాతబావిబొంద నుండి వస్తున్న నీటి వరద కారణంగా ప్రాంగణం బురదమయంగా మారి మూడు మాసాలుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల నేపథ్యంలో సోమవారం 'వార్త' దినపత్రికలో 'ఈ దుస్థితిని పట్టించుకునే వారే లేరా!?' అన్న శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన ఎమ్మీఓ అదేరోజు పాఠశాలను సందర్శించి అక్కడ నెలకొని ఉన్న పరిస్థితి పరిశీలించారు. బురదమయంగా మారిన ప్రాంగణం వల్ల తాము, విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల గురించి ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఎమ్మీఓకు వివరించారు. అనంతరం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రాంగణంలో ఉన్న పాతబావి బొందను పూడిస్తే తప్ప ఈ సమస్య పరిష్కారమయ్యే పరిస్థితి లేదని, అవసరమైన చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈలోగా తాత్కాలిక చర్యల నిమిత్తం పంచాయతి ప్రత్యేకాధికారిని సంప్రదించాలని పాఠశాల హెచ్ఎంకు సూచించినట్లు ఎమ్మీఓ తెలిపారు. పాఠశాల ప్రాంగణంలోనే గతంలో పురాతన తరగతి గదులను కూల్చివేసిన క్రమంలో అక్కడ ఉన్న మట్టి కుప్పలను పాతబావి బొందలోకి పోయిస్తే సరిపోతుందని అన్నారు.



# ఫాంహౌస్‌లే ఫంక్షన్‌హాళ్లు..!

- దావత్‌లు ఫుల్... పన్నులు నిల్..!!
- పేరుకు వ్యవసాయ క్షేత్రాలు.. జరిగేవి ఫంక్షన్లు
- అతిథులను బట్టి అద్దెల వసూలు..
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- రేయింబవళ్లు పార్టీలు
- పట్టించుకోని అధికారులు



**బచ్చన్నపేట, అక్టోబరు 27 ప్రభాతవార్త :**

ఫాంహౌసలు ఫంక్షన్ హాళ్లగా మారాయి..... పేరుకు మాత్రం ఫాంహౌస్‌లుగా చెలామణి చేస్తూ వాటిని ప్రైవేట్ ఫంక్షన్లకు అద్దెకిస్తున్నారు... ఐతే అతిథుల సంఖ్యను బట్టి ఈవెంట్లకు ఫాంహౌస్ ఓనర్లు అద్దె వసూలు చేస్తున్నారు.,, దావత్‌లు చేసుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నా..... ఇష్టానుసారం మందు పార్టీలు చేసుకుంటున్నా..... అనుమతులు లేకున్నా డీజే మోతలతో రచ్చ చేస్తున్నా...... కూడా పంచాయతీ, రెవెన్యూ శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరిస్తుండడం పట్ల ఆలోచించాల్సిందే.... బచ్చన్నపేట మండలం దినదినాభివృద్ధి చెందుతోంది. బచ్చన్నపేట పలు గ్రామాల్లో గల వ్యవసాయ క్షేత్రాల్లో విపరీతంగా ఫాంహౌసలు వెలిశాయి. నగరంలోని సంపన్నులు కుటుంబసమేతంగా వీకెండ్‌లో సేదతీరేందుకు ఫాంహౌసలకు చేరుకుంటున్నారు. మరి కొందరు వ్యవసాయ క్షేత్రాల్లో ఫాం హౌస్‌లు నిర్మించి శుభకార్యాలకు అద్దెకిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ఈ మేరకు యజమానులు అక్కడ స్టార్ హోటళ్లలో ఉండేలా గదులు, స్విమ్మింగ్ పూళ్లు ఏర్పాటు చేస్తున్నారు. శుభాకార్యాలు నిర్వహించేందుకు గార్డెన్లను తీర్చిదిద్దుతున్నారు. మద్యంపార్టీలు చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు, డీజేలు పెట్టి డ్యాన్సులు చేసేందుకు ప్రత్యేకంగా వేదికలు ఏర్పాటు చేసి లక్షల్లో సంపాదిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు గానీ, ఆబ్కారీశాఖ అధికారులు గానీ ఫాంహౌసల వైపు కన్నెత్తి చూడడం లేదు. అక్రమ కార్యకలాపాలు కొన సాగుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కనీసం అక్కడ జరిగే కార్యకలాపాలపై ఆరా తీయడమూ లేదు. దీంతో అసాంఘిక కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయి. అధికారులు ఎందుకు మోనం వహిస్తున్నారు? ఫాం హౌస్‌లలో ఇంత జరుగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఈ తతంగం అంతా వారికి తెలిసే జరుగుతుందా....? అనే అనూమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి.

**- పేరుకే ఫాంహౌస్‌లు..:**

ఫాంహౌస్‌లు నిర్వాహకుల దందా మామూలుగా లేదు... పేరుకేమో ఫాంహౌసలు.. చేసేది మొత్తం వ్యాపారమే. బర్త్‌డే పార్టీలకు, పెళ్లిళ్లకు, డిన్నర్లకు, వస్త్రాలంకరణ కార్యక్రమాలు, డోలారోహణం.. ఇలా ఫంక్షన్ హాళ్లలో జరిగే కార్యక్రమాలన్నీ అనుమతులు లేని ఫాంహౌసలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అక్కడ నిర్వహించే పార్టీలకు వచ్చే వారి సంఖ్యను బట్టి రేటు ఫిక్స్ చేస్తున్నారు.

**- ప్రభుత్వ ఆదాయానికి గండి..:**

ఫాంహౌసలలో జరుగుతున్న శుభాకార్యాలవల్ల ప్రభుత్వానికి భారీగా ఆదాయం గండిపడుతోంది. ఇక్కడ నిర్వహించే ఈవెంట్లు, శుభకార్యాలకు.. 50 మంది లోపు ఉంటే రూ.20నుంచి రూ.30వేలు, 50 నుంచి 100మంది ఉంటే రూ.లక్ష వరకు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే 100కుపైన ఉంటే దాదాపు రూ.2లక్షల వరకు వసూలు చేస్తున్నారని, ఈ మేరకు రెండు, మూడు బెడ్ రూంలు, డైనింగ్ హాల్, స్విమ్మింగ్ పూల్స్‌తో పాటు శుభాకార్యాలు చేసుకునేందుకు ప్రత్యేక స్టేజీ ఏర్పాటు చేస్తున్నారు. పొలాల్లో కట్టడాలు కట్టి రూ.లక్షల్లో సొమ్ము చేసుకుంటున్న ఫాంహౌసల నిర్వాహకులు మాత్రం ప్రభుత్వానికి నయాపైసా కూడా పన్ను చెల్లించడం లేదు. ఎందుకంటే పంచాయతీ అధికారులను, ఆబ్కారీ, అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ పన్నులకు గండి కొడుతున్నారు. అలాగే షాంహౌసలలో నిర్మించిన నిర్మాణాలకు అనుమతులేవీ లేవు. అన్నీ అక్రమ నిర్మాణాలే.. నిర్మించిన భవనాలకు అనుమతులు తీసుకొని ఉంటే చలాన్ల రూపంలో ప్రభుత్వానికి రూ.కోట్లలో ఆదాయం వచ్చేది. నిర్మించిన భవనాలకు అసెసమెంట్ చేసి ఉంటే ప్రతీ సంవత్సరం పన్నురూపంలో పంచాయతీకి ఆదాయం వచ్చేది. ఇవేమీ పట్టించుకోకుండా ఫాంహౌసల నిర్వాహకులు నెలనెలా ఇచ్చే ముడుపులకు ఆశపడి పంచాయతీ అధికారులు అటువైపు కన్నెతి చూడటం లేదు. స్థానిక గ్రామ పంచాయతీ అధికారులే అవినీతికి పాల్పడ్డారని అనుకుంటే పొరపాటే! మండల, జిల్లా స్థాయి అధికారులు కూడా ఇలాంటి ఫాంహౌసలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇలానే కొనసాగితే పుట్ట గొడుగుల్లా ఫాంహౌసలు వెలిసి ప్రభుత్వానికి రూ.కోట్లలో నష్టం వాటిల్లే అవకాశం లేకపోలేదు.

**- విచ్చలవిడిగా మందు పార్టీలు..!**

ఫాంహౌసలలో మద్యం ఏరులై పారుతోంది. నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఫాంహౌస్ నిర్వాహకులు దావత్‌లలో అతిథులు మద్యం సేవించేందుకు అనుమతి ఇస్తున్నారు. నిబంధనల ప్రకారం అన్ని అనుమతులు ఉండి, పంచాయతీ కానీ, మున్సిపల్ కానీ సంబంధిత ప్రభుత్వ కార్యాలయం అనుమతి పొందిన ఫంక్షన్ హాళ్లలో మాత్రమే సాయంత్రం 5గంటల నుంచి రాత్రి పదిన్నర లేదా పదకొండు గంటల వరకు మాత్రమే అబ్కారీశాఖ అధికారులు మద్యం పార్టీలకు అనుమతిస్తారు. దీనికి ఆన్‌లైన్ ద్వారా పొందాల్సి ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారం బహిరంగ ప్రదేశాల్లో, ఎక్కడ పడితే అక్కడ మద్యం తాగడం చట్టరీత్యా నేరం. ఇదంతా కళ్ల ముందే జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. మామూళ్లకు అలవాటు పడ్డారనే అనూమానాలు వ్యక్తమవుతున్నాయి.

**- డీజేల మోత.. డ్యాన్సులతో ఉగ్రూతలు..:**

ఫాంహౌసలలో డీజేల సౌండ్లు మోగిస్తూ డ్యాన్సులతో ఉగ్రూతలూగడం సాధారణమైంది. హై మాస్ట్ లైట్లు, పవర్ క్రేన్లతో, స్మోక్ దావత్‌లు సర్వసాధారణమైంది. సాయంత్రం మొదలుకొని తెల్లవారుజాము వరకు పార్టీలు, ఫంక్షన్లు చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఫాంహౌసలలో అసాంఘిక కాక్యకలాపాలు కూడా జరుగుతున్నాయనే ఆరోపణలున్నాయి. ఉన్నత అధికారులు ఓ కన్నేసి దాడులు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పార్టీలు జరుగుతున్నె ఫాంహౌసలపై, నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మహిళా సాధికారతకు ముందడుగు మహిళా శక్తిపథకం

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**జనగామ టౌన్, అక్టోబరు 27 ప్రభాతవార్త :**



రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ లను జిల్లాలో స్వయం సహాయక సభ్యులు విజయవంతంగా నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు.జనగామ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్‌ను, కలెక్టరేట్ బయటపెట్టిన మిల్క్ పార్లర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లక్ష్యంగా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం చేయూత అందిస్తోందన్నారు.ఇది ఒక సువర్ణ అవకాశామని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఇప్పటి వరకు జిల్లాలో ఏర్పాటు చేసిన వనిత టీస్టాల్ లను ఎస్‌హెచ్‌జీ సభ్యులు విజయవంతంగా నిర్వహిస్తున్నారని, బయట షాప్‌లతో పోలిస్తే వనిత టీ స్టాల్ పైన ప్రజలకు నమ్మకం పెరుగుతుందన్నారు.దీన్ని ఇలాగే నిలబెట్టుకోవాలని రోజు రోజుకి వ్యాపారం బాగా అభివృద్ధి అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మున్ముందు విభిన్న మైన వ్యాపారాలను చేపట్టే విధంగా స్వయం సహాయక సభ్యులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వసంత అడిషనల్ డిఆర్డిఓ, డిపిఎంలు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు ప్రభుత్వం అండ

**ఏనుమాముల మార్కెట్ లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ**

**వరంగల్ బ్యూరో అక్టోబర్ 27 ప్రభాతవార్త**



కాంగ్రెస్ ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకుంటుందని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ తెలిపారు. వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డ్ లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సి.సి.ఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మంత్రి కొండా సురేఖ ప్రారంబించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియాలో రెండవ అతిపెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకోవడం సంతోషం అన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని దృఢంగా నమ్మి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, గిట్టుబాటు ధర, సబ్సిడీ మీద విత్తనాల పంపిణీ, ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకొచ్చి గరిష్ఠ ధరను పొందాలని కోరారు. మార్కెట్ కు వచ్చిన ప్రతీ పత్తి బస్తాను కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. తేమను దృష్టిలో ఉంచుకొని ధర నిర్ణయించడం జరుగుతుందని, తేమ వల్ల రైతులు నష్టపోకుండా పరిశీలించేందుకు కమిటీని వేయడం జరిగిందన్నారు.ప్రత్తి విక్రయించిన మూడు నుండి ఐదు రోజుల్లోనే సంబంధిత రైతు బ్యాంక్ అకౌంట్కు నేరుగా డబ్బులు జమవుతాయన్నారు. సీసీఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందన్నారు. తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టాలని చూస్తే ప్రభు త్వం ఉపేక్షి ంచదన్నారు. వ్యవసాయ అధికారుల వద్ద తేమ యంత్రాలు ఉన్నాయని, రైతుల పొలాల వద్దనే తేమ శాతం పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం ఆన్లైన్లోనే రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏఈఓ ల ద్వారా చేపట్టి రైతులకు జిన్నింగ్ మిల్లుల వద్ద వేచి ఉండే ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రైతులకు ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1800 5995779, వాట్సప్ నెంబర్ 889728 1111 కు సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి త్రి, సిసిఐ జనరల్ మేనేజర్ మోహిత్ శర్మ, మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ,డిసిఓ నీరజ, కాటన్ కొనుగోలు అధికారి కృష్ణారెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 27:



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, బి .రేణుక అధ్యక్షత న సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ను సోమవారం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెనరా బ్యాంక్ మేనేజర్ హరిప్రసాద్ , ఎస్బిఐ అసిస్టెంట్ మేనేజర్ పి. అచ్యుత్ , ఎస్సై నరేష్ , సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ భాస్కర్, మరియు అనిల్ కుమార్ గారు హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల, మోసాల పట్ల ఎలా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. కేవలం ఆర్థిక లావాదేవీలకే పరిమితం కాకుండా వ్యక్తుల గోప్యత, జాతీయ భద్రత, సంస్థల కార్యకలాపాలు వంటి అనేక రంగాలను సైబర్ నేరాలు ప్రభావితం చేస్తున్నాయి ఈ సైబర్ నేరాల పట్ల పడకుండా కొన్ని ప్రాథమిక జాగ్రత్తలు వివరించారు. ఒకవేళ మీరు సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్:1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యాపక , అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం మంత్రుల ఫోటోలకు పాలాభిషేకం

**ములుగు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి సీతక్క**

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండలం అభివృద్ధి కావాలంటే, మంత్రి సీతక్కతోనే అని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ సోమవారం అన్నారు.మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద, మండలంలోని అంతర్గత రోడ్ల కొరకు 11 కోట్ల నిధులు మంజూరు చేసిన శుభ సందర్భముగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భముగా పాలడుగు వెంకటకృష్ణ మాట్లాడుతూ, ములుగు నియోజకవర్గంలోని అన్ని మండలాల అభివృద్ధి కొరకు మొత్తం 468 కోట్ల 52 లక్షల రూపాయల నిధులు విడుదల చేసిన,శుభసందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సీతక్క అంటేనే అభివృద్ధికి మారుపేరు అని, గోవిందరావుపేట మండల కేంద్రానికి అంతర్గత సీసీ రోడ్ల కొరకు 11 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన సందర్భముగా హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. ములుగు జిల్లా అభివృద్ధి ప్రదాత సీతక్క మాత్రమే అని, ఇదివరకు గత ప్రభుత్వంలో ములుగు జిల్లా నుండి మంత్రులుగా చేసిన ఇంతటి అభివృద్ధి ఎవరు చేయలేదని, ములుగు జిల్లాలో సీతక్క లాంటి నాయకురాలు ఉండడం అదృష్టం అని, అలాంటి నాయకురాలితో మనమందరం పని చేయడం గొప్ప వరం అని అన్నారు. ఇప్పటికీ అయిన ప్రతిపక్షాలు జరుగుతున్న అభివృద్ధికి అడ్డుపడకుండా, కావాలని సీతక్క పై అసత్య ప్రచారాలు చేయకుండా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్ మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.



## ఐటిడిఏ ను తరలించొద్దు.

**ప్రస్తుతం ఉన్నచోటే ఐటిడిఏ భవనం నిర్మించాలి**

**ఆదివాసి సంఘాల జేఏసీ చైర్మన్ పూనెం శ్రీనివాస్**

ప్రభాతవార్త ఏటూర్ నాగారంఅక్టోబర్ 27;



మండల కేంద్రంలోఆదివాసి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలోఏటూరు నాగారం ఐటిడిఏ ప్రాంగణంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిసమావేశానికి ముఖ్యఅతిథిగా జేఏసీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ హాజరైమాట్లాడుతూ,ఏటూరు నాగారం ఐటిడిఏ భవనం పాత బడి పోయింది అనే కారణం తో జంబోరి గ్రౌండ్ స్థలం లోకి మార్చే ప్రయత్నాన్ని విరమించుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.క్రాస్ రోడ్డు లో ఉన్న ఐటిడిఏ తో ఆదివాసీ లకి ఒక చారిత్రక గుర్తింపు ఉందని, ఆ గుర్తింపు ని కనుమరుగు చెసే ఆలోచన ను మానుకోవాలని హితవు పలికారు.నూతన ఐటిడిఏ ప్రాంగణం నిర్మించడానికి ప్రస్తుతం ఉన్న ఐటిడిఏ స్థలం తో పాటు, ప్రక్కనే ఉన్న స్థలాన్ని కూడా ఉపయోగించు కోవచ్చు అని సూచించారునూతన ఐటిడిఏ ప్రాంగణం తో పాటు గిరిజన మ్యూజియం కూడా ఏర్పాటు చేయాలని,ఆదివాసి ప్రజల అభిప్రాయం మేరకు ప్రస్తుతం ఉన్న చోటే నూతన ఐటిడిఏ నిర్మాణం కూడా చేయాలని ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్, జేఏసీ వైస్ చైర్మన్ ఊకె రవి, తుడుం దెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు చందా మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాపుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేత

గార్ల, అక్టోబర్27,ప్రభాతవార్త:



గార్ల మండలప్రజలకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రామారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పనిముట్లలో ఎస్సీ, ఎస్టిలకు 50శాతం, ఇతరులకు 40శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం-2025లో భాగంగా బ్యాటరీ స్ప్రేయర్స్ కి ఒక్కో దానికి రూ.వెయ్యి సబ్సిడి, రోటోవేటర్స్ కు రూ.యాభైవేల సబ్సిడి, సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్‌కు మూప్పైవేల సబ్సిడి, కేజ్ వీల్స్ రోటోపుడ్డలర్స్ కి ఇరవైవేల సబ్సిడి, పవర్ వీడర్‌కు ముప్పైఐదువేల సబ్సిడి, పవర్ టిల్లర్‌కు లక్ష సబ్సిడి, స్ట్రా బెల్లర్‌కు రెండు లక్షల సబ్సిడి కేటాయించడం జరిగిందన్నారు. ఆసక్తిగల రైతులు ధరఖాస్తుతో పాటు ఆధార్, పట్టాపాస్‌బుక్, ట్రాక్టర్ ఆర్.సి జీరాక్స్ ప్రతులను సంబందిత వ్యవసాయ విస్తరణ అధికారికి ఈ నెల 30లోగా అందజేయాలని సూచించారు.

## సబ్‌ప్లాన్ నిధులతో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజి పనులను పూర్తిచేయాలి

**-ప్రజావాణిలో సిపిఎం ఆధ్వర్యంలో పిర్యాదు**

గార్ల, అక్టోబర్27,ప్రభాతవార్త:



మండలంలోని పినిరెడ్డి గూడెంలోని సుందరయ్య నగర్ కాలనీలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిదులతో నిర్మించిన సైడ్‌డ్రైనేజి నిర్మాణ పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వంగూరి వెంకటేశ్వర్లు కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌లో జరిగిన గ్రీవెన్స్‌లో సీఈవో పురుషోత్తంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెదావాఖానలో సూపర్‌వైజర్ పోస్టు ఉన్నప్పటికీ విధులకు హాజరుకాకుండా జీతాలు పొందుతున్నారని ఆరోపించారు. ఈ అంశంపై విచారణ చేపట్టాలని, ఏఎన్ఎం, రెగ్యులర్ ఆశా వర్కర్‌ను నియమించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వంగూరి కొండయ్య, బాల, సీతారాం, వీరభద్రం, నరేష్ తదితరులు ఉన్నారు.

## పని చేతకాకుంటే కుంటే వెళ్ళిపోండి

**నిభందనలు పాటించని ఇసుక**

**ర్యాంప్ నిర్వాహకుల పై ఉక్కుపాదం మోపాలి**

**అధికారులకు సూర్య హెచ్చరిక**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సూర్య**

మంగపేట అక్టోబర్27, ప్రభాతవార్త.



ఇసుక ర్యాంపు ల నిర్వాహకుల నిరక్ష ్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని అధికారులకు మంత్రి చెప్పినా అప్పటి వరకే ఆరోజు వరకే నామ మాత్రంగా నిబంధనలు పాటిస్తున్నారని ఎన్నిసార్లు హెచ్చరిస్తున్నా అధికారుల తీరులో మార్పు రావడం లేదు, ఇక ఉపేక్షి ంచం, అడ్డుకుంటాం అని హెచ్చరించారు. సంబంధిత అధికారులు ఎం చేస్తున్నారు నిద్ర పోతున్నారా? లేదా లంచాలతో ఒప్పందాలు చేసుకుంటున్నారా? ప్రజలకు తెలపాలన్నారు.ములుగు జిల్లాలో మా ప్రజలు అసౌకర్యాలకు గురైతే ఉపేక్షి ంచేది లేదన్నారు నిబంధనలు పాటించని ఇసుక ర్యాంప్ లని అవసరమైతే అడ్డుకుంటాం నిలిపివేస్తామన్నారు.ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తే యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎక్కడికక్కడ ర్యాంప్ల నిర్భంధం చేస్తామన్నారు.జిల్లా అదికారులారా ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారు చూస్తూ ఉపేక్షి ంచమన్నారు.ఇక్కడ ఉద్యోగం చెయలెకపోతే వెల్లిపొండి ప్రజల కొసము పనిచెసే అధికారులు వస్తారన్నారు.నిభందనలు పాటించని ఇసుక ర్యాంపుల పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రాష్ట్ర కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు కుంజా సూర్య ప్రశ్నించారు. ఇటీవలకాలంలో ములుగు జిల్లాలోని మంగపేట మండలంలో కొన్ని ఇసుక ర్యాంపుల్లో నిర్వాహకులు నిభందనలు ఉల్లంగించి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఎక్కడపడితే అక్క రోడ్లపై లారీలను నిలుపుతూ ప్రజలకు ఇబ్బందికర పరిస్తితులు కలిగిస్తున్నారని, దీనివలన తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎంతో మంది గాయపడి, ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. మీ లాభార్జన కోసం మా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారు అనుమతికి మించి ఎక్కువ లారీలను తెచ్చి అక్రమాలకు తెరలేపుతున్నారని వార్తలు కూడా వస్తున్నాయని ఇన్ని జరుగుతుంటే జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారు. నిద్ర పోతున్నారా లేదా ఒప్పందాలు చేసుకున్నారా?? అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నేను ఎన్ని సార్లు హెచ్చరించినా అధికారుల్లో, కాంట్రాక్టర్లలో మార్పు రావడం లేదని అన్నారు. మా జిల్లా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ఎంతటి వారైనా సరే ఇక ఉపేక్షి ంచేది లేదని అన్నారు. రోజుకు ఎన్ని లారీల పర్మిషన్ ఉంది, మీరు ఎన్ని లారీలకు ఇస్తున్నారు, ఇవ్వాల్సిన వాటికంటే ఎక్కువ లోడింగ్ జరుగుతుందా, ఎందుకు ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది, ఇంత జరిగి ప్రభుత్వానికి ప్రజల్లో చెడ్డపేరు వస్తుంటే మీరు ఏం చేస్తున్నారు అంటూ సంబంధిత అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేసారు. మీకు ఇక్కడ ఉద్యోగం ఇబ్బంది అనిపిస్తే వేరొక చోటుకు వెళ్లండి, మా ప్రజలు ఇబ్బంది పడుతుంటే మీరు ఎం చేయలేకపోతున్నారు అంటూ ఒకింత అసహనం వ్యక్తం చేసారు. ఇక్కడ ప్రజలు ఇబ్బందులు పడితే మేము చూస్తూ ఉరుకోము అన్నారు. మా ప్రజలు పడే బాధ మీకు కనబడటం లేదు, మీరు పర్మిషన్లు ఇచ్చి కూర్చుంటున్నారు రోడ్లపై ఇబ్బందులు పడేది మా జిల్లా ప్రజలే కదా నిబంధనలు అతీక్రమించి వేల లారీలు రోడ్డుపై బైటాఇస్తుంటే ఏం చేస్తున్నారు? సమస్యకు పరిస్కారం చూపాల్సిన మీరు ఏసీ రూముల్లో కుర్చుంటుంటే సమస్య పరిస్కారం కాదు. క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలకు పరిస్కారం చూపండి లేదంటే నిబంధనలు పాటించని ర్యాంపులను మూసెయ్యండి అంటూ అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లకు ఎవ్వరు బయపడ్డాల్సిన అవసరం లేదని వారు ఇక్కడ వ్యాపారం చేసుకుంటే కాదనం కాని ఇక్కడ ప్రజలకు సమస్యలు తెస్తా మంటే ఊరుకోము అని సూర్య అన్నారు. ఇది ఇలానే కొనసాగితే నిబంధనలు పాటించని ర్యాంపుల్లో మా యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ర్యాంప్ లని ధిగ్బంధం చేసి ధర్నాలు చేస్తామని, రోడ్డు పై పార్కింగ్ చేస్తూ ఒక్క లారీ కనిపించినా సహించేది లేదని, మీకు నిర్దిష్టమైన పార్కింగ్ లాండ్ ఉంటేనే ర్యాంప్ నిర్వహించండి లేదా ఆపేయండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇకపై ఇసుక ర్యాంప్ ల వల్ల మా జిల్లా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా సహించము అవసరమైతే జిల్లాలో ఇసుక ర్యాంప్ లు లేకుండా అడ్డుకుంటామని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి వేడుకలు

**టేకుమట్ల అక్టోబర్ 27 ప్రభాతవార్త:**



ఆదివాసి ఆరాధ్య దైవం జల్ జమీన్ జంగల్ అనే నినాదంతో ఉద్యమించిన నేత కొమురం భీమ్ వర్ధంతి వేడుకలు టేకుమట్ల మండల కేంద్రంలో బహుజన జేఏసీ మండల కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం జల్ జమీన్ జంగల్ అనే నినాదంతో వారిని చైతన్యం చేసి వారి ఉన్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు కొమురం భీమ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్(టీఎస్)జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ, బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్, పద్మ శాలి సంఘం మండల నాయకులు బండి రాజేంద్ర ప్రసాద్, సంగీ.రవి,బచ్చల రామస్వామి, అబ్బెంగుల రాజయ్య, అంబాల రమేశ్ పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**భూపాలపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశానుసారం భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బి.మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో, భూపాలపల్లి జనరల్ మేనేజర్ ఆఫీస్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించబడినది. భూపాలపల్లి పైలట్ కాలనీ లో ఉన్నటువంటి కమ్యూనిటీ హాల్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రభుత్వ ఆఫీసులకు గాని, ప్రైవేటు సంస్థలకు గాని అప్పచెప్పరాదని, సింగరేణి కోల్ మైండ్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ.... గత ప్రభుత్వం వచ్చిన తర్వాత భూపాలపల్లి లో ఉన్నటువంటి సింగరేణి కమిటీ హాల్ను పోలీస్ హెడ్ కోటర్ గా 12 సంవత్సరాలు ఇవ్వడం జరిగినది. సి ఈ ఆర్ క్లబ్బును ఎన్నికల కొరకు వాడుకోవడం జరిగినది. ఎం వి టి సి ని ఎస్పీ ఆఫీసుగా వాడుకోవడం జరిగినది. ప్రస్తుతం రామప్ప కాలనీలో ఉన్నటువంటి మూడు బ్లాకులను మెడికల్ కాలేజీ హాస్టల్ కొరకు వాడుకోవడం జరుగుచున్నది. సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు జోగబుచ్చయ్య, రఘు పతి రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వేణుగోపాల్, ఏరియా స్ట్రక్చర్ కమిటీ మెంబర్లు షేక్ హుస్సేన్, చిప్పకుర్తి రమేష్, బ్రాంచ్ సెక్రటరీ కుడుదుల శంకర్, ఏరియా మైనింగ్ ఇంచార్జ్ చక్రపాణి, సెంట్రల్ కమిటీ నాయకులు సంపత్, ఠాకూర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు కుడుదుల రాయమల్లు, శ్రీనివాస్, శంకర్ రెడ్డి, సీనియర్ ఐ ఎన్ టి యు సి నాయకులు నర్సింగరావు, మరియు పిట్ సెక్రటరీలు సోత్కు సమ్మయ్య, చిరుత లక్ష్మీ ్మనారాయణ, గట్టు రాజు, సంఘ శ్రీనివాస్, సంపత్ కుమార్, పోనగంటి కృష్ణ, చిన్న మల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకోకుండా ప్రతి ని కొనుగోలు చేయాలి

**చిట్యాల, అక్టోబర్ 27 ప్రభాతవార్త:**

జిల్లావ్యాప్తంగా కృషిన అతి భారీ వర్షాలతో పత్తి పంటలు పూర్తిగా నష్టపోయాయని, తేమ శాతం పరిగణలోకి తీసుకోకుండా పత్తి పంటలను కొనుగోలు చేయాలని తెలంగాణ సత్తి రైతుల రాష్ట్ర కోకన్వీనర్ చింతల రజనీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వినతి పత్రాన్ని ఇచ్చారు. పత్తికి మద్దతు ధర రూ 10.075 అమలు చేయాలని, ప్రతి కింటాకు రూ 475 బోనస్ ఇవ్వాలని, పత్తి దిగుమతి పై ఉన్న 11 శాతం సుఖాన్ని తొలగించాలని, వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన

**భూపాలపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కేంద్రంలోని పాత పోలీస్ హెడ్ క్వాటర్స్ సింగరేణి కమ్యూనిటీ హాల్ స్థలం నందు తాత్కాలిక జిల్లా స్థాయి కోర్ట్ భవన సముదాయం ఏర్పాటు గురించి ఈనెల పదిన అడిషనల్ కలెక్టర్ మరియు, సింగరేణి సంయుక్తంగా కిరాయి 64,988/ముందుకు రావడం అభినందనియం అట్టి విషయం గురించి నిన్న ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. దానికి భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ కక్ష పూరితంగా వ్యవహరిస్తూ సింగరేణి కమ్యూనిటీ హాల్ కార్మికుల ఫంక్షన్లకు మరియు డిపార్ట్మెంటల్ మీటింగులకు ఈ నెల 5 నుండి అందుబాటులో ఉంటుందనిప్రకటన ఇవ్వడం పెద్ద కుట్ర అని ప్రజల పట్ల, కోర్ట్ పట్ల ఎలాంటి గౌరవం లేని సింగరేణి జీఎం ద్వంద వైఖరిని నిరశిస్తూ సోమవారం నిరవధిక కోర్ట్ బహిష్కరణ చేయాలి అని బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. అలాగే జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి దశల వారిగా కార్యచరణ చేపడదామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలబోజు శ్రీనివాస చారి, జనరల్ సెక్రటరీ వి.శ్రవణ్ రావు, జాయింట్ సెక్రటరీ సంగేమ్ రవీందర్, కోశాధికారి మంగళపల్లి రాజ్ కుమార్,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ ఇందారపు శివ కుమార్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, కనపర్తి కవిత, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వేశాల రవీందర్, నీలం ప్రశాంత్, కందుల సుధారాణి, సీనియర్ న్యాయవాదులు కూనురు సురేష్ కుమార్, మెరుగు రవీందర్, పగడాల ఆనంద రావు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ లో చేరిన అడ్వకేట్ మంత్రి రాకేష్

**భూపాలపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



భారత రాష్ట్ర సమితి జిల్లా కార్యాలయం లో భూపాలపల్లి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ గండ్ర వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో ఆమ్ఆద్మీ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, అడ్వకేట్ మంత్రి రాకేష్ కు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానిచ్చారు. ఈ సందర్భంగా గండ్ర వెంకటరమణ రెడ్డి మాట్లాడుతు.. ఆమ్ ఆద్మీ పార్టీ లో క్రీయశిలకంగా పని చేసిన యువ అడ్వకేట్ మంత్రి రాకేష్ మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్టం లో చేసినటువంటి అభివృద్ధిని చూసి ఇలాంటి యువ లాయర్ భారత రాష్ట్ర సమితి పార్టీ చేరడం శుభ సూచకం. రాబోవు రోజుల్లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సెగ్గం సిద్ధు, మున్సిపల్ వైస్ చేర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎడ్ల మోనిక శ్రీను, బానోతు రజిత జుమ్ములాల్, అర్బన్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిపి చారి, బి.ఆర్.యస్.వి జిల్లా సీనియర్ నాయకులు అమృత అశోక్, అర్బన్ యూత్ ప్రధాన కార్యదర్శి పోలవేణి మహేందర్, మహిళల నాయకురాల్లు భాగ్యలక్ష్మి ్మ, స్వప్న, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళకు... కార్తీక శోభ...!!

### తొలి సోమవారం పోటెత్తిన భక్తులు

**భూపాలపల్లి (గణపురం), అక్టోబర్ 27, ప్రభాతవార్త**



కార్తీక మాసం తొలి సోమవారం కోటగుళ్ళకు కొత్త శోభ సంతరించుకుంది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నందీశ్వరుని కి గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పూలమాలలో పట్టు వస్త్రాలతో స్వామివారిని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. కార్తీక మాసం తొలి సోమవార పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజాలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు తులసి ఉసిరి కోటల వద్ద కార్తీకదీపాలను వెలిగించి అనంతరం దీప దానాలు చేశారు. ఈ సందర్భంగా కోటగుళ్ల దేవాలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు మహిళలకు అమ్మవారి గాజులను అందజేశారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలి

**భూపాలపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

ప్రజావాణిలో వచ్చినా సమస్యలు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదుల దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి మొత్తం 36 దరఖాస్తులు స్వీకరించామని, వాటిని సంబంధిత శాఖాధికారులకు తక్షణ పరిష్కారానికి ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలనే ఉద్దేశంతో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అధికారులు ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకోవాలని, తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, ఆర్డీఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు స్వశక్తి తో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**భూపాలపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

భూపాలపల్లి మంజూరు నగర్ లో సోమవారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో లో ఉషా ఇంటర్నేషనల్ సహకారం తో పేద నాక్సల్స్ ప్రభావిత కుటుంబాల మహిళలకు ఉషా సిలై 9 రోజుల ఉచిత కుట్టు మిషిన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమనికి రాజకుమార్, ఉషా ఇంటర్నేషనల్, డిప్యూటీ మేనేజర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఉషా ఇంటర్నేషనల్ గత 15 సంవత్సరాలనుండి కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా గ్రామీణ ప్రాంతాలలోని పేద మహిళలకు టైలరింగ్ వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా మహిళలను పరిశ్రమికవేత్తలుగా ఎదగటానికి





కృషి చేస్తునట్లు తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 13 లక్షల మహిళలకు శిక్షణ తో పాటు ఉచిత కుట్టు మెషిన్స్ అందించినట్లు తెలిపారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలనుండి సర్వోదయ సంస్థ మహిళ సాధికారత కోసం సుమారు 20 వేయిల మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణలు, జీవనోపాదులు, రైతు ఆత్మహత్యాల కుటుంబాల మహిళలకు వడ్డీ లేని ఋణలను అందించినట్లు తెలిపారు, గృహ హింస మరియు వివిధ రకాల సమస్యలు ఎదురుకుంటున్న 30 వేయిల బాధిత మహిళల సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ఉషా సిలై కార్యక్రమం లో భూపాలపల్లి జిల్లా లోని వివిధ గ్రామాలనుంచి 15 నక్సల్స్ ప్రభావితం కుటుంబాల మహిళలకు 9 రోజుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా ఉచిత కుట్టు మిషిన్, శిక్షణ సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు సంస్థ వ్యాపార వేత్తలుగా ఎదగాటానుకి సహకారాన్ని అందిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్వోదయ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవి రాజ్, సమన్వయ కర్త రాజకుమార్, గీతాంజలి, ట్రైనర్ శ్రీలత, 15 గ్రామాల నుంచి మహిళలు పాల్గొన్నారు.

## సింగరేణిలో విజిలెన్స్ వారోత్సవాలు

భూపాలపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం "విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు - 2025" ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ ముఖ్యఅతిధిగా ఏనుగు రాజేశ్వర్ రెడ్డి , విశిష్టఅతిధిగా జనరల్ మేనేజర్ (ప్రాజెక్ట్!!ప్లానింగ్ )సాయిబాబు గార్లు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జియం కార్యాలయంలోని అధికారులు, ఉద్యోగులు , సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రారంభంలో "విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు - 2025" కరపత్రాన్ని చదివి ఉద్యోగులకు అవగాహన కల్పించారు. తదుపరి అధికారులు, ఉద్యోగులు అందరూ కలిసి అవినీతి రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జియం మాట్లాడుతూ... అవినీతి అనేది సంస్థ ఎదుగుదలకు ప్రధాన అడ్డంకి అని, ప్రతి ఉద్యోగి తన బాధ్యతలను నిజాయితీతో నిర్వర్తించడం ద్వారా మంచి పరిపాలన సాధ్యమవుతుందని అన్నారు. పారదర్శకత, సమర్థత, ధర్మబద్ధత వంటి విలువలను వృత్తి జీవితంలో పాటించడమే విజిలెన్స్ లక్ష్యమని తెలిపారు. అదే విదంగా ప్రతిఉద్యోగి తనకు కేటాయించిన 8 గంటల పనిని భాద్యత తో నిర్వర్తించక పోవడం కూడా (విజిలెన్స్) భాద్యతరాహిత్య చర్యలో భాగమే అని తెలియజేశారు. జియం (ప్రాజెక్ట్!!ప్లానింగ్) సాయిబాబు మాట్లాడుతూ, "విజిలెన్స్ వారోత్సవాలు కేవలం ఒక వారపు కార్యక్రమం కాకుండా, మన రోజువారీ విధుల్లో ప్రవర్తనా ప్రమాణాలు పాటించడానికి ఒక గుర్తు" అని పేర్కొన్నారు. ప్రతి స్థాయి ఉద్యోగి తన పని విధానంలో న్యాయబద్ధతకు ప్రాధాన్యం ఇస్తే అవినీతి దానంతట అదే తగ్గుతుందని ఆయన వివరించారు. ఈ సంస్థ ను మన భావితరాలకు అంధిచాలంటే , ఉద్యోగులు అందరూ కష్ట పడి పనిచేయాలని తెలియజేశారు. అదేవిధంగా, భూపాలపల్లి ఏరియా లోని అన్నీ గనులు డిపార్ట్మెంట్లలో. "విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు - 2025" భాగంగా ఉద్యోగులు అందరూ కలిసి అవినీతి రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, ఏరియా ఇంజనీర్ ఎర్రన్న, అడిషనల్ జనరల్ మేనేజర్ ఎస్ జోతి, కేటికే వన్ గ్రూప్ ఏజెంట్ మాటూరి. రవీందర్ డీజీఎం పి.రాజేశ్వర్ , ఏరియా సర్వే అధికారి శైలెంద్ర కుమార్, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ పోషమల్లు ,గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేశ్ , ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ బ్రాంచ్ కార్యదర్శి హుస్సేన్, అధికారులు, ఉద్యోగులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపులకు లాటరీ పద్ధతిలో కేటాయింపు !!

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, అక్టోబర్ 27, ప్రభాత వార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆధ్వర్యంలో 2025-27 సంవత్సరాలకు గాను మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియను జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ లో సోమవారం లాటరీ పద్ధతిలో నిర్వహించారు. ములుగు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు మొత్తం 59 మద్యం దుకాణాల ఎంపికకు లాటరీ ప్రక్రియ చేపట్టగా, అందులో 57 దుకాణాలకు ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా వీడియో గ్రఫీ మధ్య విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గెజిట్ నంబర్ 49 చల్వాయి గ్రామం మరియు గెజిట్ నంబర్ 50 గోవిందరావుపేట, ములుగు జిల్లా మథ్యం దుకాణాలకు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ కమీషనర్ హైదరాబాద్ ఉత్తర్వులు మేరకు లక్కీ డ్రా తీయడం నిలిపి వేశామని, తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు వాయిదా వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా షాపు నెంబర్ 40కు అత్యధికంగా 77 దరఖాస్తులు రాగా, డ్రా ద్వారా 46 నెంబర్ దుకాణం ఎంపికైనట్లు తెలిపారు. డ్రా కార్యక్రమం పటిష్ట బందోబస్తు మధ్య నిర్వహించబడగా, ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు మరియు దరఖాస్తు దారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఈ ఎస్ ఎస్ శ్రీనివాస్, డీఎస్పీ సంపత్ రావు, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఆదివాసీ ఉద్యమాన్ని ఆపలేరు

కొత్తగూడ అక్టోబర్ 27 ప్రభాతవార్త



అక్రమ అరెస్టులతో ఆదివాసి ఉద్యమాన్ని ఆపలేరని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు పూనెం సందీప్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నవంబర్ 3 న ఐ టి డి ఏ ముట్టడి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగ ఎస్టీ జాబితా లో కలసిన సుగాలి లంబాడి బంజారాల వలన మూల వసూలైన ఆదివాసీ లకు అన్యాయం జరుగుతుందన్నారు. లంబాడాలను ఎస్టి జాబితా నుండి తొలిగించాలన్న డిమాండ్ తో నవంబర్ 3న ఎటునాగారం వై జంక్షన్ నుండి ర్యాలి నిర్వహించి ఐ టి డి ఏ ముందు మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఆదివాసులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఇటీవల సుప్రీం కోర్ట్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలకు 4 వారల గడువు ఇచ్చి నివేదికలు పంపాలని సూచించినా ప్రభుత్వాలు ఇంక కాలయాపన చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమనికి మండల కేంద్రం లో ఉన్న ఆదివాసీ ప్రజలు, ఆదివాసీ అన్ని శాఖల ఉద్యోగులు, ఆదివాసీ ప్రజా సంఘల నాయకులు, ఆదివాసీ మహిళలు, ఆదివాసీ యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈనెల 26 న జిల్లా కేంద్రంలో జరిగిన ఆదివాసీ నిరుద్యోగ మార్చ్ పాస్ట్ కార్యక్రమనికి డా. మైపతి అరుణ్ కుమార్ రాకుండా అక్రమంగా హౌస్ అరెస్టు చేయడాన్ని యావత్ ఆదివాసీ సమాజం తీవ్రంగా కండిస్తున్నదన్నారు. ఆదివాసీలు పూర్వం నుండి తమ హక్కుల కోసం పోరాడి దక్కించుకున్న చరిత్ర ఉందని అక్రమ కేసులు అరెస్టు లతో ఆదివాసీల ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. కార్యక్రమం లో తుడుం దెబ్బ మండల నాయకులు మల్లెల సారయ్య కోటేం నాగేశ్వర్ రావు ఈసం వెంకన్న తుర్స అనిల్ తుర్స క్రిష్ణ ఈసం రంగా రావు దనసరి శ్రీను పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు పై అవగాహన సదస్సు

కేసముద్రం, అక్టోబర్ 27, ప్రభాతవార్త



క్తేసముద్రం రైతు వేదికలో సోమవారం ధాన్యం కొనుగోలు పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో క్రాంతి కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం వరి పంటకు గ్రేడ్ ఏ రకానికి 2389, సాధారణ రకానికి 2369లు క్వింటల్ కు ప్రకటించిందని సన్నధాన్యానికి మద్దతు ధరతో పాటు కింటాకు 500 బోనస్ ఇస్తున్నారన్నారు. రైతులు తేమశాతం నాణ్యతను చూసుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు. ధాన్యం కొనుగోలు సెంటర్లో గన్ని బ్యాగులు, టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. హార్వెస్టర్ యజమానులు పంట పచ్చిగా ఉన్నప్పుడు వరి కోతలు చేపట్ట రాదని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు తరలించే ధాన్యంపై ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను రైతులు పాటించే విధంగా సెంటర్ ఇన్చార్జిలు, జి పి ఓ లు, ఈ వోలు రైతులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి, తహసిల్దార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

కొత్తగూడ అక్టోబర్ 27 ప్రభాత వార్త

మండల రైతులు వ్యవసాయ పనిముట్లు కోసం మీ క్లస్టర్ రైతు వేదిక లో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జక్కుల ఉదయ్ కోరారు. బ్యాటిరి స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్, ట్రాక్టర్ పని ముట్లు, స్ట్రా బేలర్ కావలిసిన రైతులు క్లస్టర్ ఎఈఓలను సంప్రదించాలాన్నారు. ఎస్సీ ఎస్టీ జనరల్ మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతరులకు 40 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. తేది ఈ నెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు రైతు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ ఇతర అవసరమైన పత్రాలు తీసుకుని రావాలన్నారు.

## నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ కు ఫిర్యాదు

పరకాల అక్టోబర్ 27 (ప్రభాత వార్త)




శాయంపేట చేనేత సహకార సంఘానికి వివిధ రకాల స్కీముల ద్వారా వచ్చిన నిధులను పాలకవర్గం దుర్వినియోగం చేసిందని ఆరోపిస్తూ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని చేనేత సంఘ కార్మికులు సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కు, జోలి శాఖ ఏడికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘానికి వివిధ స్కీముల ద్వారా నిధులు వచ్చాయని వాటిని పాలకవర్గం దుర్వినియోగం చేసిందని అలాగే డిసిసిబి బ్యాంక్ హనుమకొండ ద్వారా కార్మికులకు 20 లక్షల రూపాయల రుణమాఫీ వచ్చిందని వాటిని కూడా పాలకవర్గం దుర్వినియోగం చేశారని, డిసిసిబి బ్యాంకు నుండి 30 లక్షల రూపాయలు అప్పుగా తెచ్చారని అట్టి రూపాయలను సంఘ అభివృద్ధి కోసం వాడాలని పాలకవర్గం వాటిని కూడా దుర్వినియోగం చేసిందని, డయింగ్ మిషన్ కు వినియోగించాల్సిన రెండు లక్షల 50 వేల రూపాయలను కూడా దుర్వినియోగం చేశారని సంఘానికి సంబంధించిన ఐరన్. సామానులు అమ్మగా 60 వేల రూపాయలు వచ్చాయని కార్మికులకు ట్రైనింగ్ ఇచ్చే విషయంలో ట్రైనింగ్ అధికారులు 48 వేల రూపాయలను మగ్గం పరికరాల కోసం ఇవ్వగా వాటిని కూడా పాలకవర్గం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. సంఘానికి సంబంధించిన నాలుగు ఎకరాల రాగడి భూమి కౌలుకి ఇవ్వగా దాదాపుగా రెండు లక్షల 50వేల రూపాయలు వచ్చాయని, నాలుగు లక్షల 50 వేల రూపాయలు పావుల బిత్తి ద్వారా వచ్చాయని శాయంపేట ఎస్బిఐ బ్యాంక్ నుండి 30 లక్షల రూపాయలకు గాను 1,50,000 రూపాయలు మిర్చి ద్వారా రాగా అట్టి డబ్బులు కూడా దుర్వినియోగం చేశారని అంతేకాక ప్రస్తుత పాలకవర్గ కమిటీ వచ్చినప్పటినుండి నూనె సబ్సిడీ, ప్రభుత్వం ద్వారా నేటి వరకు వచ్చిన గ్రాంట్ల దుర్వినియోగంపై కూడా విచారణ జరపాలని, సంఘంలో మిగులు నూలు దాదాపు 15 లక్షల రూపాయల వరకు ఉంటుందని వీటి అన్నిటిపై అధికారులు సమగ్ర విచారణ జరిపి నిధుల దుర్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్లు కోరారు. నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి విచారణ చేపడతామని తెలిపారని కార్మిక నాయకులు అన్నారు.

## నరహంతకుడికి యావజీవ శిక్ష

హసన్ పర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త.

మానవత్వమే సిగ్గుపడే విధంగా, మనిషి అనే వాడు ఇంత క్రూరంగా ఉంటాడా అనే విధంగా , ఏ ఇంటర్నేషనల్ హంతకుడు కూడా చేయని విధంగా, గడ్డం దామోదర్ , అతని భార్య గడ్డం పద్మ లను ఒక సైకో కిల్లర్ కామారపు ప్రశాంత్ అనే అంతకుడు 2018 సంవత్సరంలో హత్య చేసిన విషయం తెలిసిందే. అతడు చేసిన భార్యాభర్తల హత్య అప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన సంగతి తెలిసిందే . వారి ఇంటిలో ఉంటూ , ప్రతిరోజు వారితోనే గడుపుతూ సాధారణ కత్తితో ఇద్దరు వ్యక్తులను చంపి , భార్యను బాయిలో పడవేసి, భర్తను మరో రూములో హత్య చేసి, ప్రశాంతంగా ఇంటికి వెళ్లిన హంతకుడు ఎలాంటి భయము, వణుకు, బెనుకు లేకుండా తెల్లవారు మళ్లీ శవాల వద్దకు వచ్చి ఏమీ తెలియనట్టు జనంతో కలిసి చూసిన వైనం ను తలుచుకుంటే అతడు ఎంత సైకోయిజంతో ప్రశాంతతతో ఉన్నాడో అర్థమవుతుంది. అలాంటి మానవ మృగానికి న్యాయస్థానం సరైన గుణపాఠం చెబుతూ, ఇలాంటి వ్యక్తి సమాజంలో ఉండకూడదని, మనుషుల మధ్య సాధారణ జీవితం గడపడానికి ఇతడు అర్హుడు కాదని భావించి అతనికి జీవిత ఖైదు తో పాటు 3500 ఫైన్నో విధిస్తూ సోమవారం సంచలన తీర్పు ఇచ్చింది. మృతుడి కుమారుడైన గడ్డం పున్నం చందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న హసన్ పర్తి పోలీసులు కావలసిన సాక్షాలన్నీ సమకూర్చి నరరూప రాక్షసుడికి శిక్ష పడే విధంగా వ్యవహరించడం పట్ల గ్రామంలో హర్షం వ్యక్తం అవుతుంది. అంతకుడు కామారపు ప్రశాంత్ ఈ జంట హత్యల కంటే ముందు మరో స్నేహితుడిని హత్య చేసి రైలు పట్టాలపై వేసిన ఘనమైన చరిత్ర ఉన్నట్లు గ్రామంలో చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులు సమాజంలో ఉండకూడదని న్యాయస్థానం భావించి జీవిత ఖైదు విధించడం పట్ల గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులు కానీ, నేరం చేయాలని భావన వచ్చిన వ్యక్తులు కానీ తమ జీవితాల పట్ల ఆలోచించుకొని నిర్ణయాలు తీసుకోవాలని, తప్పు చేసిన వారు న్యాయస్థానం నుంచి ఎప్పుడు తప్పించుకోలేరని కామారపు ప్రశాంత్ కు పడిన శిక్ష ద్వారానైనా తెలుసుకోవాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యంతోనే అభివృద్ధి కుంటుపడింది

పరకాల అక్టోబర్ 27 (ప్రభాత వార్త)

గత పాలకుల నిర్లక్ష్యంతోనే పరకాల మునిసిపాలిటీ అభివృద్ధి కుంటుపడిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని 1,2,12,13,14 వార్డులలో అధికారులు మరియు స్థానికులతో కలిసి సైడ్ డ్రైనేజ్, పారిశుద్ధ్య, రోడ్ల నిర్మాణ పనులను రేవూరి ప్రకాష్ రెడ్డిపరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మునిసిపాలిటీలను అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న గత పాలకులు కనీసం భవనాలు కూడా పూర్తి చేయలేదన్నారు. పరకాల మునిసిపాలిటీలో ఎన్నో సమస్యలు పేరుకుపోయాయని, వాటన్నింటినీ త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు. పరకాల పట్టణం ముంపుకు గురి కాకుండా ప్రణాళికాబద్ధంగా అంచలవారిగా నగరాన్ని తలపించేలా సుందరీ కరణ చేసి అభివృద్ధి చేస్తానని అందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి నిర్మాణ పనులను త్వరితగతన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. గతంలో వచ్చిన నిధులు సక్రమంగా ఉపయోగించకోకపోవడం వల్ల నిరుపయోగం అయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వ పాలకులు వర్షపు నీరు పారుదల డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయకుండా నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత ఒక ప్రత్యేకమైన డి పి ఆర్



వ్యవస్థతో డ్రైనేజీ రోడ్లు తాగునీటి వ్యవస్థను వచ్చే 40 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పూర్తిస్థాయిలో ఉపయోగిస్తున్నామన్నారు. పరకాల పట్టణాన్ని ఆరు జోన్లుగా విభజించి జనన ఆధారంగా వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో ఉపయోగిస్తున్నామన్నారు. 3,4,6 జోన్లో మొదటి ఫేజ్ లో, 1,2,5 జోన్లు 2 ఫేస్ లో అభివృద్ధి చేస్తామన్నారు. పరకాలను విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, ఇందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, టాస్క్, ఇండోర్ స్టేడియం అభివృద్ధి, స్విమ్మింగ్ పూల్, ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుష్మ, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 30న విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండ

పరకాల అక్టోబర్ 27 (ప్రభాత వార్త)



ఈనెల 30వ తేదీన జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పరకాల పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యజమానులతో సమావేశం అయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్, బెస్ట్ అవేలేబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలని ఈ నెల 30 వ తేదీన బీటెక్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలు బంద్ లో భాగంగా జిల్లా వ్యాప్త బంద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్కాలర్షిప్ లో ఫీజు రియంబర్స్మెంట్లను రాష్ట్ర ప్రభుత్వం దీపావళి లోపు 600 కోట్లను విడుదల చేస్తామన్న హామీని నెరవేర్చకపోవడం సిగ్గుచేటని అన్నారు. అదేవిధంగా కళాశాల యాజమాన్యాలు ఫీజులు కడితేనే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పి ఇబ్బందులు పెడుతున్న పరిస్థితి ఉందని. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ కి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల పట్టణ అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, బొచ్చు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాల భూమిని కాపాడాలని హనుమకొండ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా

ప్రభాతవార్త సుబేదారి: హసన్ పర్తి

మండలం మునిగిపల్లె గ్రామ గ్రామైక్య ద్వారా సభ్యులకు భూములను రక్షించాలని ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాయక్ మునిపల్లె గ్రామ అధ్యక్షులు నదునూరి కిషన్ మాట్లాడుతూ.. 2004వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వము చింతగట్టు రెవెన్యూ గ్రామ శివారు సర్వేనెంబర్ 120 మరియు 120డీ/1 లలో 12 ఎకరాల 30 గుంటల భూమిని కేటాయించడం జరిగింది అప్పటి ఎంఆర్ఓ సర్వే చేసి హద్దులు వేయడం జరిగింది అదేవిధంగా డి ఆర్ డి ఏ ద్వారా మోటారు కరెంటు పోల్స్ వేసి ఆ భూమిలో ఉన్న చెట్లను కొట్టివేసి చదును చేసుకుని పంటలు పండిస్తూ గత 20 సంవత్సరాల నుండి కాస్తుల్లో ఉంటున్నాము గత పది రోజుల క్రితం చింతగట్టుకు చెందిన నద్దునూరి నాగరాజు మా భూమిలో ఉన్నటువంటి మోటారు కరెంటు స్తంభం ధ్వంసం చేయడం జరిగింది భూమి చుట్టూ ఫంక్షనింగ్ చేసి అందులో ఉన్నటువంటి మట్టిని అమ్ముకుంటున్నారు మహిళా సంఘాలకు కేటాయించిన భూమిని కబ్జాకు పాల్పడుతున్న నాగరాజు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని మహిళా సంఘాల సభ్యులకు పట్టా పాస్ బుక్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు నదునూరి సరోజన స్వప్న సులోచన ఐలమ్మ స్వరూప సంధ్య యమునా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# తొలి సోమవారం ప్రత్యేక పూజలుశివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

పరకాల అక్టోబర్ 27 (ప్రభాత వార్త)

కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా పరకాల పట్టణంలోని ఆలయాల్లో సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వందలది మంది భక్తులు తరలివచ్చి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసానికి ఒక విశిష్టత ఉంది. సోమవారం నాడు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఉండి శైవ క్షేత్రాలను దర్శించుకుంటే శుభమని అందరూ భావిస్తారు. తొలి సోమవారం కావడంతో ఉదయం నుంచి పరకాల లోని శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయం, గుడిమెట్ట రాజారాజేశ్వర స్వామి ఆలయం, చెన్నకేశ్వర స్వామి ఆలయం, శివాలయాలు భక్తులతో నిండిపోయాయి. శివాలయాల్లో ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయమే స్నానమాచరించి అత్యంత భక్తిశ్రద్ధలతో శివుడిని దర్శించుకున్నారు. భక్తులు ఇబ్బంది పడకుండా శివాలయాల్లో అన్ని చర్యలు తీసుకుంటున్నారు. కార్తీక మాసంలోని సోమవారం నాడు శివాలయాల్లో ఎక్కువ మంది ఉపవాస దీక్షలు ఉండటం సంప్రదాయంగా వస్తుంది. అందుకే ఈ మాసం ఉపవాస మాసం అని కూడా పిలుచుకుంటారు. మాసం, మద్యం వంటి వాటికి దూరంగా ఉండి అత్యంత భక్తి శ్రద్ధలతో తమ కుటుంబ సభ్యుల సుఖ సంతోషాల కోసం ప్రజలు శివుడిని ప్రార్థించడం ఆనవాయితీగా వస్తుంది. సోమవారం శైవ క్షేత్రాలన్నీ భక్తులతో నిండిపోయాయి.

# దొంగతనం కేసులో నలుగురు అరెస్ట్

హసన్ పర్తి, అక్టోబర్ 27, ప్రభాత వార్త.

అనేక సంవత్సరాలుగా దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను హసన్ పర్తి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హనుమకొండ ఏసిపి ప్రశాంత్ రెడ్డి నిందితుల వివరాలను వెల్లడించాడు. హసన్ పర్తి ఎస్సై గోవర్ధన్, దేవేందర్ లు తమ సిబ్బందితో మండలంలోని సీతంపేట క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా పాత రైస్ మిల్ వద్ద ఉన్న ముగ్గురు కలుగుల సాయిచంద్(24), రెడ్లం రాకేష్(28), గంపల సాయి తేజ(21) అనే వ్యక్తులు అనుమానాస్పదంగా వ్యవహరించడంతో వారిని విచారించగా వివిధ ప్రదేశాల్లో కాజీపేట, మడికొండ, ధర్మసాగర్, తీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ దొంగతనాలు, గంజాయి అమ్మకాలు చేసే ప్రవృత్తి కలిగిన వ్యక్తులుగా తేలడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. అదేవిధంగా అదే ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్సై దేవేందర్ సిబ్బందికి మరో వ్యక్తి ఆలకుంట ఆలియాస్ ముద్దంగుల అనిల్(23) అనే వ్యక్తి అనుమానస్పదంగా కనబడడంతో అతనిని విచారించగా 2018 సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఇప్పటివరకు కాజీపేట, ఉప్పల్, హయత్ నగర్, మర్రిగూడ, భువనగిరి, సుబేదారి, హనుమకొండ, మడికొండ, ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 మోటార్ సైకిల్ దొంగతనాల కేసులు నమోదయి ఉన్నట్లు ఏసిపి ప్రశాంత్ రెడ్డి తెలిపాడు. ఈ మధ్యకాలంలో అనిల్ హసన్ పర్తి బస్టాండ్ లోని ఓ బేకరీ ముందు ఉంచిన మోటార్ సైకిల్ సైతం దొంగిలించిన కేసులో నిందితుడు. ఈ కేసుల్లో అనేకమార్లు జైలుకు సైతం వెళ్లి వచ్చినట్లు ఎసిపి తెలిపాడు. నిందితుల నుంచి స్వాధీన పరచుకున్న మోటార్ సైకిల్, మూడు గ్రాములు గంజాయి, హసన్ పర్తి , హనుమకొండ , జనగామ పరిధిలో దొంగతనం చేసిన మోటార్ సైకిల్ లను స్వాధీనపరచుకున్నట్లు ఏసిపి తెలిపాడు. ఈ సందర్భంగా హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు, ఎస్సై దేవేందర్, గోవర్ధన్ లతోపాటు క్రైమ్ సిబ్బంది క్రాంతి తదితరులను అభినందించి క్రైమ్ సిబ్బందికి పారితోషకాన్ని అందించాడు.

## ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన డిఆర్డిఏ పిడి రాంరెడ్డి

రాయపర్తి ప్రభాతవార్త అక్టోబర్ 27

రాయపర్తి మండల కేంద్రంలోని సుమారు 40 ఐకెపి కేంద్రాలకు గాను మొదటిరోజు కొలనుపల్లి ఐకెపి సెంటర్, కొండూరు ఐకెపి సెంటర్, రాయపర్తి రైతు వేదిక దగ్గర పిఎసిఎస్ కొనుగోలు సెంటర్, అలాగే మైలారం జతురం తండా, సన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు, ఇల్లందు మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, ప్రభుత్వ అధికారులు, డిఆర్డిఏ పిడి రామ్ రెడ్డి, మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వ కొనుగోల సెంటర్ వద్దనే వారి యొక్క ధాన్యాన్ని అమ్మాలని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే 500 బోనస్ పొందాలని, రైతులు ముఖ్యంగా హార్వెస్టర్ ద్వారా కటింగ్ చేసినప్పుడు ఆర్పియం 18 నుంచి 20 ఉండేటట్లు చూడాలని, రైతుకు అప్పుడు సరైన ధాన్యం కటింగ్ జరిగి ఎలాంటి చెత్తాచెదారం లేకుండా మాశ్చరైజింగ్ కొరకు పండించిన ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ లో వేసి ఎలాంటి డస్ట్ చెత్త లేకుండా వేరు చేస్తుంది అప్పుడు రైతులు కళ్ళంలో ఆరపోసి మాస్చర్ 15 ను, వచ్చే విధంగా చూసుకొని, అప్పుడు కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న ఐకెపి సెంటర్ నిర్వాహకులు గన్ని సంచులు తీసుకొని మీ యొక్క ధాన్యాన్ని 41 యొక్క కేజీ మించకుండా కాంటావేసి ధాన్యాన్ని మిల్లర్లకు పంపించాలి అప్పుడు ఎలాంటి కటింగు ఉండకుండా ఉంటుంది. అని తెలియజేశారు, సివిల్ సప్లై అధికారులు డి సి ఎస్ ఓ డి. కిష్టయ్య, సివిల్ సప్లై డిఎం బి. సంధ్యారాణి, డీసీఎం దాను ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ , ఏపీఎం, రవీందర్, బి

# ధర్మసాగర్ వేలేరు మండలాల్లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

ధర్మసాగర్/వేలేరు అక్టోబర్ 27 (ప్రభాతవార్త):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం వేలేరు మండలం పీచర గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ తూకం విషయంలో తేమ విషయంలో రైతులను మిల్లర్లు ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు తేమ 17శాతం లోపు ఉండేలా చూసుకోవాలని ఐకేపీ నిర్వాహకులు బస్తా 41 కిలోలు మాత్రమే తూకం వేయాలని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా క్లినింగ్ మిషన్ మాయిస్చర్ మిషన్ త్రాగు నీరు విద్యుత్ లైట్లతో పాటు ఇతర ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. కల్లానికి వచ్చిన ధాన్యంలో ఒక్క గింజ కూడా తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. వాతావరణం అనుకూలత లేని కారణంగా రైతులు అప్రమతంగా ఉండాలని సూచించారు. మహిళలకు ఉపాధి కల్పించాలి మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతోనే మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోతే మిల్లర్లు కనీసం 2వేలు



కూడా పెట్టరని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని తెలిపారు. సన్న రకం ధాన్యానికి 2389రూపాయలు సాధారణ రకం ధాన్యానికి 2369 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల లోపలనే జమ కానున్నాయని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయానికి రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఓ మేన శ్రీనివాస్ సివిల్ సప్లై డిఎం మహేందర్ డిపిఎం రాజేంద్రప్రసాద్ అగ్రికల్చర్ ఎడి తహసీల్దార్లు సదానందం కోమి ఎంపిడివోలు అనిల్ కుమార్ లక్ష్మీప్రసన్న ఏఈవోలు రాజేష్ నాయక్ కవిత ఎపిఎంలు దేవానంద్ అనిత సీసీలు సంపత్ సతీష్ నాగమణి కుడికాల రమాదేవి మహిళా సంఘాల సభ్యులు సిద్దెంకి స్వరూప ఆళ్ల రేణుక వివో ఏలు విజయ మాధవి ప్రజా ప్రతినిధులు నాయకులు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.